PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 184 | విజయవాడ, ఆదివారం 5 ఫిబ్రవరి 2023 | 12 + 8 పేజీలు + స్నేహ పేజీలు వెల : 7. 00

Vol No | Vijayawada, Sunday 5 February 2023 | Rs

అదాని వ్యవహారం సెబీకి ఎరుకే !

- రెగ్యులేటరీ సంస్థలు చూసుకుంటాయ్
- ఎఫ్‌పిఒ ఉపసంహరణతో దేశ ప్రతిష్ట పోదు
- మంత్రి సీతారామన్ వెల్లడి

లోపలి పేజీలో..

9న బ్లాక్ డే

- కేంద్ర బడ్జెట్‌లో కోతలపై కిసాన్ సభ, వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు

లోపలి పేజీలో..

జస్టిస్ మనోజ్ మిశ్రా జస్టిస్ సంజయ్ కరోల్ జస్టిస్ పంకజ్ మిథాల్ జస్టిస్ సంజయ్ జస్టిస్ అసనుద్దీన్ అమానుల్లా

సుప్రీంకోర్టుకు కొత్తగా ఐదుగురు న్యాయమూర్తులు

ఎట్టకేలకు దిగొచ్చిన కేంద్రం

న్యూఢిల్లీ : సుప్రీం కోర్టు సీరియస్‌గా వార్నింగ్ ఇచ్చిన ఒక రోజు తరువాత అత్యున్నత న్యాయస్థానంలో ఐదుగురు కొత్త న్యాయమూర్తులను కేంద్రం నియమించింది. గతేడాది డిసెంబరు 13న కొలిజియం వీరి పేర్లను సిఫార్సు చేసింది. రాజస్థాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పంకజ్ మిథాల్, పాట్నా హైకోర్టు చీఫ్ జస్టిస్ జస్టిస్ సంజయ్ కరోల్, మణిపూర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పి.వి.సంజయ్ కుమార్, పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అసనుద్దీన్ అమానుల్లా, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మనోజ్ మిశ్రా సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమితులైనట్లు న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు ట్వీట్ చేశారు. వచ్చే వారం వీరు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 32కి పెరగనుంది. ప్రస్తుతం ప్రధాన న్యాయమూర్తితో సహా 27మంది న్యాయమూర్తులు సుప్రీం కోర్టులో విధులు నిర్వర్తిస్తున్నారు. సుప్రీంకోర్టుకు మంజూరైన న్యాయమూర్తుల సంఖ్య 34. సుప్రీం కోర్టు కొలిజియం సిఫార్సుల ప్రాతిపదికన న్యాయమూర్తుల నియామకం, బదిలీల విషయంలో ప్రభుత్వం తరపు నుంచి జాప్యం జరుగుతుండడాన్ని ప్రశ్నిస్తూ దాఖలైన పిల్ విచారణ సమయంలో సుప్రీం బెంచ్ తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది. ఈ నేపథ్యంలో ఆదివారానికల్లా నియామకాలు జరుగుతాయని కేంద్రం తెలియజేసింది. బెంచ్ వ్యాఖ్యలతో ఈ ఐదుగురు నియామకాలకు ఎలాంటి సంబంధం లేదని, కేంద్రం అన్నీ పరిశీలించి నిర్ణయం తీసుకున్న తర్వాతనే వీరి నియామకం జరిగిందని ప్రభుత్వ సీనియర్ అధికారి తెలిపారు. సకాలంలోనే నియామకాలు జరిగాయని చెప్పారు. కొలిజియం సిఫార్సులకు ఆమోదముద్ర వేయడంలో జాప్యం పట్ల జస్టిస్ ఎస్.కె.కౌల్, జస్టిస్ ఎ.ఎస్.ఒఖా ఇటీవల విచారణలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇది చాలా తీవ్రమైన విషయమని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో ఏమాత్రం జాప్యం జరిగినా అటు పాలనాపరమైన ఇటు న్యాయపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని, ఆ కఠిన నిర్ణయాలు ఇబ్బందికరంగా వుండవచ్చని హెచ్చరించారు. కొలిజియం వ్యవస్థపై పదేపదే విమర్శలు, వ్యాఖ్యలు చేస్తూ న్యాయవ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీసేందుకు, సమస్యాత్మక అంశంగా మార్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోన్న సంగతి తెలిసిందే.

జనవరిలో లక్ష ఉద్యోగాల కోత

- ప్రపంచ వ్యాప్తంగా ఉద్వాసన

న్యూఢిల్లీ : ప్రపంచ వ్యాప్తంగా టెక్నలాజీ కంపెనీలు ఈ ఏడాది జనవరి నెలలోనే ఏకంగా లక్ష మంది ఉద్యోగులను తొలగించాయి. ఐటి రంగంలో ఎప్పుడూ లేనంత దారుణంగా కోతలు చోటు చేసుకున్నాయని లేఆఫ్స్.ఎఫ్‌వైఐ విడుదల చేసిన ఒక నివేదికలో పేర్కొంది. అమెజాన్, మైక్రోసాఫ్ట్, గూగుల్, సేల్స్‌ఫోర్స్ తదితర సంస్థలు భారీ స్థాయిలో ఉద్యోగులను ఇళ్లకు పంపాయి. వ్యయాలను తగ్గించుకునే సాకుతో జనవరి నెలలో రోజుకు సగటున 3300 మంది ఉద్యోగులను ఐటి సంస్థలు సాగనంపాయి. ప్రపంచంలోని 288 పైగా కంపెనీలు సిబ్బందిని భారీగా కుదించుకున్నాయి. అయితే దిగ్గజ టెక్ కంపెనీల్లో ఒక్క ఆపిల్ మాత్రమే ఎలాంటి తొలగింపులు చేయలేదని లేఆఫ్స్.ఎఫ్‌వైఐ తన నివేదికలో పేర్కొంది. అమెజాన్ 18,000 మందికి, గూగుల్ 12,000 మందిని, మైక్రోసాఫ్ట్ 10 వేల మందిని, సేల్స్‌ఫోర్స్ 7,000 మంది, ఐబిఎం 3,900 మంది, ఎస్‌ఎపి 3,000 మంది చొప్పున ఉద్యోగులను తొలగించినట్లు తెలిపింది.

2022లో 1,000 కంపెనీలు 1,54,336 సిబ్బందిని ఇంటికి పంపించాయి. గతేడాదితో కలుపుకుని ఇప్పటి వరకు 2.5 లక్షల ఉద్యోగాలు పోయినట్లయ్యింది. ఆర్థిక సంక్షోభం భయాల నేపథ్యంలో అనేక టెక్ కంపెనీలు పొదుపు చర్యలకు పాల్పడుతున్న విషయం తెలిసిందే. ఇటీవల ఒఎల్‌ఎక్స్ కూడా తమ ఉద్యోగుల్లో 15 శాతం మందికి ఉద్వాసన పలుకుతున్నట్లు ప్రకటించింది. బైజూస్ కూడా మరో రౌండ్‌లో 15 శాతానికి సమానమైన 1,000 మంది సిబ్బందిని తొలగిస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ పరిణామాలతో ఐటి రంగ అభ్యర్థులు, ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.

శ్రీకాకుళంలో జరిగిన బహిరంగ సభకు హాజరైన విద్యార్థులు, యువత

మోడీని గద్దె దింపాలి

- ప్రత్యేక హోదా ఇవ్వకుండా ద్రోహం : వి శ్రీనివాసరావు
- బిజెపి ప్రభుత్వానిది నయవంచన : చలసాని
- శ్రీకాకుళంలో సమరయాత్రకు పోలీసుల ఆటంకం
- ఇచ్ఛాపురంలో ముగిసిన బస్సు యాత్ర

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తానని వాగ్దానం చేసి వెన్నుపోటు పొడిచిన ప్రధాని నరేంద్ర మోడీని గద్దె దించితేనే రాష్ట్రానికి విముక్తి కలుగుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీల సాధనకు ప్రత్యేక హోదా సాధన సమితి, యువజన, విద్యార్థి సంఘాల ఆధ్వర్యాన హిందూపురం నుంచి చేపట్టిన సమరయాత్ర (బస్సు యాత్ర) శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో శనివారం ముగిసింది. ఈ సందర్భంగా శ్రీకాకుళం నగరం, కాశీబుగ్గ, ఇచ్ఛాపురంలో నిర్వహించిన బహిరంగ సభల్లో ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి ప్రత్యే హోదా ఇస్తానని తిరుపతి సభలో చెప్పి మాట తప్పారని, అబద్ధాలు ఆడడంలో మోడీకి ఆస్కార్ అవార్డు ఇవ్వవచ్చని దుయ్యబట్టారు. హోదా ఇవ్వకుండా మాట తప్పిన మోడీకి ప్రధాని సీటులో కూర్చొనే అర్హత లేదన్నారు. వైసిపి ఎంపిలు పార్లమెంట్‌లో ప్రయివేట్ బిల్లును పెట్టి సీరియస్‌గా తీసుకోవాలని, అలాకాకుండా వాకౌట్ చేస్తే ఇదంతా డ్రామా అని ప్రజలు అనుకుంటారని అన్నారు. మన రాష్ట్ర ఎంపిలు అన్ని పార్టీలనూ సంప్రదించి ఓటింగ్‌లో నెగ్గేలా చేయాలని కోరారు. బిజెపి దాన్ని వ్యతిరేకిస్తే ఊళ్లల్లో అడుగు పెట్టకుండా ఆ పార్టీ నాయకులను తరిమికొట్టాలన్నారు. ప్రత్యేక హోదాపై పార్లమెంట్ సమావేశాలను స్తంభింపజేసి కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ఎంపిలు నిలదీయాలని కోరారు. ప్రత్యేక హోదా సాధిస్తామని వాగ్దానం చేసిన వైసిపి... అందరినీ సమీకరించి పోరాటాన్ని ముందుండి నడిపించాలని, లేకుంటే ప్రజలే ఉద్యమిస్తారని అన్నారు. ఉత్తరాంధ్రకు బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ ఇస్తానని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం, బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం చేసిందని తెలిపారు. వెనుకబడిన జిల్లాలకు రూ.పది వేల కోట్లు చొప్పున కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్‌లో కర్ణాటకకు అదనపు నిధులు కేటాయించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని విమర్శించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలకమైన విశాఖ ఉక్కును ప్రయివేట్‌పరం చేస్తాం లేదా మూసేస్తాం అని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం దుర్మార్గమన్నారు. అంతర్జాతీయ కుంభకోణంలో ఇరుక్కుని దేశ ప్రతిష్టను మంటగలిపిన అదానీకి విశాఖ ఉక్కును అప్పగిస్తామని బిజెపి ప్రభుత్వం చెప్పడం సహించరాని విషయమని తెలిపారు.

ప్రత్యేక హోదా సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక

మిగతా 2లో

జిఓ 1 రద్దుకు 19న రాష్ట్ర సదస్సు

- ఐక్యవేదిక తీర్మానం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రజాస్వామ్య హక్కులను, నిరసనలను కాలరాసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ నెంబరు 1ని రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 19న విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించాలని జిఓ నెంబరు 1 రద్దు పోరాట ఐక్య వేదిక తీర్మానించింది. జిఓ 1 రద్దు విషయంలో ప్రభుత్వం తన మొండి వైఖరిని కొనసాగిస్తే మార్చిలో జరిగే అసెంబ్లీ సమావేశాల సందర్భంలో చలో అసెంబ్లీ కార్యక్రమం కూడా నిర్వహించే అంశంపై 19న జరిగే సదస్సులో నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించింది. ఎంబివికెలో శనివారం జరిగిన సమావేశానికి పోరాట వేదిక కన్వీనరు ముప్పాళ్ల సుబ్బారావు అధ్యక్షత వహించారు. 19న జరిగే రాష్ట్ర స్థాయి సదస్సుకు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, పౌరహక్కులు, న్యాయవాదులు, కార్మిక, కర్షక, విద్యార్థి, జర్నలిస్టు, మహిళా సంఘాలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు పెద్దఎత్తున హాజరుకావడంతో పాటు సంఘీభావం తెలపాలని ఐక్యవేదిక పిలుపునిచ్చింది.

సమావేశంలో మాట్లాడుతున్న సుంకర రాజేంద్రప్రసాద్

టిడిపి మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలను గుప్పెట పెట్టుకుని మళ్లీ అధికారంలోకి రావాలని వైసిపి ప్రయత్నిస్తోందన్నారు. జిఓ 1 రద్దు ఉద్యమాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు (వైవి) మాట్లాడుతూ.. జిఓ1తో రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తోందన్నారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాలు ప్రజాస్వామికవాదుల గొంతు నొక్కుతున్నాయన్నారు. గన్నవరం ధర్మస్థలిలో నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులను అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వం జిఓ 1 ద్వారా ప్రజలను గందరగోళానికి గురిచేస్తోందని, ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ఈ జిఓను తెచ్చారని, దానిని రద్దు చేసే వరకూ పోరాటం ఆగదన్నారు. పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ మాట్లాడుతూ.. రాజకీయ పార్టీలు, మహిళా సంఘాలు, యువజన, విద్యార్థి సంఘాలు కలిసి ఉద్యమాన్ని బలోపేతం చేయాలన్నారు. ఐక్యవేదిక కన్వీనరు సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. ప్రైవేటు ఆస్తుల్లో మీటింగ్‌లు పెట్టుకునేందుకు పర్మిషన్లు అవసరం లేదని, ఛార్జిషీటు వేయని కేసుల్లో కోర్టు వాయిదాలకు హాజరు కానవసరం లేదన్నారు. సమావేశంలో ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి, సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు అక్కినేని వనజ, ఆర్‌పిఐ నాయకులు పెట్ల వరప్రసాద్, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ నాయకులు డి హరినాథ్, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు, అమరావతి జెఎసి దళిత నాయకులు పోతుల బాలకోటయ్య, శ్రామిక మహిళా నాయకులు రమాదేవి, ప్రజా నాట్యమండలి నాయకులు పిచ్చయ్య, ఎఐవైఎఫ్, ఎఐఎస్‌ఎఫ్, నవక్రాంతి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వారిని బలిపశువులను చేశారు

- జామియా వర్సిటీ హింసాకాండ కేసులో ఢిల్లీ కోర్టు
- విద్యార్థి నేతలతో సహా 11మంది విడుదల
- అసలు నేరస్తులను పట్టుకోవాలని ఆదేశం

లోపలి పేజీలో..

అదానీ ప్రాజెక్టును అడ్డుకుంటాం

- మాజీ ఎంపి మధు
- పెదకోట పంచాయతీలో బహిరంగ సభ, ర్యాలీ

ప్రఖ్యాత గాయని

వాణీ జయరాం హఠాన్మరణం

చెన్నై : ప్రముఖ నేపథ్య గాయని వాణీ జయరాం (77) శనివారం ఉదయం చెన్నైలో కన్నుమూశారు. 2018లో ఆమె భర్త జయరాం మరణించిన తర్వాత చెన్నైలోని హద్దోస్ రోడ్‌లో గల తన నివాసంలో ఆమె ఒంటరిగానే జీవిస్తున్నారు. వారికి పిల్లలు లేరు. తమిళనాడులోని వెల్లూరులో 1945 నవంబర్ 30న ఆమె జన్మించారు. ఎనిమిదో ఏటనే సంగీత కచేరి నిర్వహించి ప్రశంసలందుకున్నారు. ఐదు దశాబ్దాల పాటు సుదీర్ఘంగా సాగిన కెరీర్‌లో ఆమె 14 భాషల్లో ఎనిమిది వేలకుపైగా పాటలు పాడారు. ఎలాంటి క్లిష్టమైన రాగాన్నైనా అలవోకగా పట్టుకుని ఆలపించే వాణీ జయరాం గొంతు నుండి జాలువారిన పాటలు ప్రజల మనసులను రంజింపచేశాయి. సంగీత రంగంలో ఆమె చేసిన విశిష్ట సేవలకు గానూ ఈ ఏడాది పద్మ భూషణ్ అవార్డును ఆమెకు ప్రకటించారు కానీ అది అందుకోకుండానే అమె కన్నుమూశారు. వాణి జయరామ్ మృతి పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, తెలంగాణ సిఎం కె.చంద్రశేఖరరావు, తమిళ, తెలుగు సినీ రంగ ప్రముఖులతో సహా పలువురు ఆమె మృతికి తీవ్ర సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. శాస్త్రీయ సంగీత రంగంలో ఆమె చేసిన విశేష సేవలను కొనియాడారు. ఆమె మృతి సంగీత ప్రపంచానికి తీరని లోటని పేర్కొన్నారు.

మృతిపై అనుమానాలు?

ఆమె మృతి చెందిన తీరు అనుమానాస్పదంగా వుండడంతో చెన్నై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. శనివారం ఉదయం 11గంటలకు వచ్చిన పనిమనిషి ఐదారుసార్లు కాలింగ్‌బెల్ నొక్కినా ఎలాంటి స్పందన లేకపోవడం, పైగా లోపల నుండి ఇంటికి తాళం వేసి వుండడం గమనించి ఆమె పొరుగున వున్నవారికి విషయం తెలియజేయగా, వారు వాణి జయరాం సోదరి ఉమకు ఫోన్ చేశారు. పోలీసులకు కూడా విషయం తెలియజేశారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు వచ్చి

మిగతా 11లో

ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

- దిగ్భ్రాంతికి గురై గుండెపోటుతో హాస్టల్ వార్డెన్ మృతి

ప్రజాశక్తి - గూడూరు (తిరుపతి జిల్లా)

తిరుపతి జిల్లా గూడూరులోని నారాయణ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం చోటు చేసుకుంది. విషయం తెలిసిన వార్డెన్ అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు. పోలీసుల వివరాల మేరకు.. కడప జిల్లా పులివెందులకు చెందిన ధరణేశ్వర్‌రెడ్డి (20) నారాయణ ఇంజినీరింగ్ కాలేజీలో రెండో సంవత్సరం చదువుతున్నారు. శనివారం క్లాస్‌కు వెళ్లకుండా హాస్టల్‌లోనే ఉండిపోయారు. తోటి మిత్రులు తిరిగి హాస్టల్‌కు రాగా అప్పటికే ధరణేశ్వర్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషయాన్ని హాస్టల్ వార్డెన్‌కు తెలిపారు. దీంతో ఆయన షాక్‌కు గురై గుండెపోటుతో మరణించారు. రెండు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. విద్యార్థి మృతికి కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విశాఖలో రిజర్వుబ్యాంకు ప్రాంతీయ కార్యాలయం

- స్థలం కోసం ప్రభుత్వానికి ఆర్‌బిఐ దరఖాస్తు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి



భారతీయ రిజర్వు బ్యాంకు తన ప్రాంతీయ కార్యాలయాన్ని విశాఖపట్నంలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేసుకుంటోంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా ఆశ్రయించింది. ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటుకు విశాఖలో అనువైన స్థలాన్ని లీజు పద్ధతిన కేటాయించాలని ఇప్పటికే విజ్ఞప్తి చేసింది. పదేళ్ల పాటు తమకు స్థలం ఇవ్వాలని పేర్కొంది. ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలకు కలిపి హైదరాబాద్‌లోనే రిజర్వుబ్యాంకు ప్రాంతీయ కార్యాలయం ఉన్న సంగతి విదితమే. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన లావాదేవీలన్నీ ప్రస్తుతం అక్కడి నుంచే జరుగుతున్నాయి. రాష్ట్ర విభజన జరిగిన నేపథ్యంలో కొత్త ప్రాంతీయ కార్యాలయాన్ని విశాఖలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. కనీసం 30 వేల చదరపు అడుగుల విస్తీర్ణం గల స్థలం కావాలని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించిన ప్రతిపాదనల్లో ఆర్‌బిఐ కోరినట్లు తెలిసింది. ప్రస్తుతం అన్ని ఆర్థిక లావాదేవీలకు సంబంధించి హైదరాబాద్‌లోనే సమావేశాలు, సమీక్షలు జరుగుతున్నాయి. విజయవాడ నుంచి అధికారులు అక్కడికే వెళ్లాల్సి వస్తోంది. అంతే కాకుండా రాష్ట్ర ఆర్థికశాఖ నిర్వహించే సమావేశాలకు రిజర్వు బ్యాంకు అధికారులు కూడా హైదరాబాద్ నుంచే విజయవాడకు రావాల్సి ఉంటోంది. ఒక రాష్ట్రం నుంచి ఇంకో రాష్ట్రానికి ప్రయాణించాల్సి రావడంతో నేరుగా ఆంధ్రప్రదేశ్‌లోనే ఒక ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, అది కూడా విశాఖలో అయితే బావుంటుందని ఆర్‌బిఐ నిర్ణయించింది. త్వరలోనే రాజధానిని విశాఖకు తరలిస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలో పునరుద్ఘాటించిన నేపథ్యంలో ఆర్‌బిఐ తన ప్రాంతీయ కార్యాలయాన్ని కూడా విశాఖలోనే ఏర్పాటు చేసేందుకు కసరత్తు ముమ్మరం చేయడం గమనార్హం.

ఎపిలో నిజమైన మహిళా సాధికారత

- సగం పదవులు వారికే
- సంక్షేమ పథకాల ద్వారా నేరుగా ఆర్థిక లబ్ధి
- మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల వర్క్‌షాప్‌లో మంత్రి రజని

ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

ఎపిలో నిజమైన మహిళా సాధికారత అమలు జరుగుతోందని, సగం పదవులను మహిళలకే కేటాయించడంతోపాటు సంక్షేమ పథకాల ఫలాలను నేరుగా వారికే అందిస్తున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడదల రజని అన్నారు. జాతీయ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరగనున్న మహిళా ఎమ్మెల్యేలు, మహిళా ఎమ్మెల్సీల వర్క్‌షాప్ విశాఖలోని ఓ హోటల్‌లో శనివారం ప్రారంభమైంది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ జాతీయ మహిళా కమిషన్, ముస్సోరిలోని లాల్ బహుదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 'జెండర్ రెస్పాన్సివ్ గవర్నెన్స్' పేరుతో విశాఖపట్నంలో ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో గర్వకారణమన్నారు. మహిళా సాధికారత విషయంలో ఎపి దేశంలోనే ముందంజలో ఉందని తెలిపారు. రాష్ట్రంలో మహిళ పుట్టిననాటి నుంచి మరణించే వరకూ ప్రతి దశలో ప్రభుత్వం నుంచి ఏదో ఒక సంక్షేమం అందేలా సిఎం జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకున్నారన్నారు. అమ్మ ఒడి, వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ ఆసరా, సామాజిక పింఛన్లు, రైతు భరోసా కేంద్రం, పేదలందరికీ ఇళ్లు... ఇలా ఎన్నో కార్యక్రమాల ద్వారా మహిళలను ఆర్థికంగా ఆదుకుంటూ వారికి ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని తెలిపారు. అధికార, రాజ్యాంగ, స్థానిక సంస్థల పదవుల్లో సగం మహిళలకే ఇచ్చారన్నారు. ఈ వర్క్‌షాపునకు ఏడు రాష్ట్రాల నుంచి మహిళా ఎమ్మెల్యేలు, మహిళా ఎమ్మెల్సీలు మొత్తం 32 మంది హాజరయ్యారు.

మహిళా ప్రజా ప్రతినిధుల సదస్సుకు వివిధ రాష్ట్రాల నుంచి హాజరైన మహిళా నేతలు

కేంద్ర బడ్జెట్ కోతలతో రైతులు దివాళా

- సదస్సులో వ్యకాస, కౌలు రైతు సంఘం

ప్రజాశక్తి - నెల్లూరు

రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులను దివాళా తీయించేలా కేంద్ర బడ్జెట్ ఉందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు, కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగం, ఉపాధి చట్టానికి నిధులు కోత విధించడాన్ని నిరసిస్తూ నెల్లూరులోనిజెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఎపి రైతు సంఘం, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం, ఎపి కౌలు రైతు సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో శనివారం సదస్సు నిర్వహించారు. వెంకటేశ్వర్లు, హరిబాబు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరాశాజనకంగా ఉందన్నారు. 2022-23 సంవత్సరంలో సవరించిన బడ్జెట్‌లో ఉపాధి హామీ చట్టానికి రూ.89,400 కోట్లు కేటాయిస్తే, ప్రస్తుత బడ్జెట్‌లో 33 శాతం మేర కోత విధించి రూ.60 వేల కోట్లు కేటాయించడం దారుణమన్నారు. ఒకే దేశం.. ఒకే కార్డు కింద నగదు బదిలీ పథకం అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్రం ఒత్తిడి తీసుకొస్తుందని తెలిపారు. దీని వల్ల ప్రజా పంపిణీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు.ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంగయ్య, వ్యకాస జిల్లా అధ్యక్షులు, వెంకమ్మరాజు, కార్యదర్శి పుల్లయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి గోపాల్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్, రైతు సంఘం నాయకులు రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

ఫోన్ ట్యాపింగ్ అసాధ్యం : ఉమ్మారెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ జరగడం అసాధ్యమని శాసన మండలి చీఫ్‌విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అన్నారు. గుంటూరు జిల్లా పరిషత్ ఆవరణలో శనివారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కేంద్రం పరిధిలో ఉంటుందని తెలిపారు. కేంద్రం ప్రమేయం లేకుండా రాష్ట్రంలో ట్యాపింగ్ చేయగడం సాధ్యం కాదన్నారు. ఎవరైనా ఒకరి ఫోన్‌ను మరొకరు ట్యాపింగ్ చేస్తే అది నేరమని, క్రిమినల్ కేసు నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ చేశారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడడం సరికాదన్నారు. పార్టీ నుంచి వెళ్లిపోవాలనుకున్న వారు ఏదో ఒక ఆరోపణలు చేస్తుంటారని, కోటంరెడ్డి ట్యాపింగ్ అంశాన్ని ఎంచుకుని ఉండవచ్చని అన్నారు. వైసిపి ఎమ్మెల్యేల్లో అసంతృప్తి పెరుగుతుందని, మరికొంత మంది బయటకు వెళ్తున్నారని, ఈ దశలో 175 స్థానాలు వైసిపి సాధించడం సాధ్యమా? అని విలేకరులు ప్రశ్నించగా వ్యక్తులు ముఖ్యం కాదు.. పార్టీ ముఖ్యమని అన్నారు. గత ఎన్నికల్లో 151 స్థానాల్లో గెలిచామని, రాబోయే ఎన్నికల్లో 175 స్థానాల గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా, పొన్నూరు ఎమ్మెల్యే కిలారు రోశయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యేల కొనుగోలుకు చంద్రబాబు యత్నం : అనిల్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ప్రయత్నిస్తున్నారని రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరుగడ్డ అనిల్ ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు 23 మంది వైసిపి ఎమ్మెల్యేలను కొనుగోలు చేశారని, వచ్చే ఎన్నికల్లో గెలుపునకు మళ్లీ కొనుగోలు పర్వానికి తెరదీశారని విమర్శించారు. గుంటూరులో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై అవాకులు చవాకులు పేలితే సహించేది లేదన్నారు. పార్టీ మారాలనుకుంటే వెళ్లిపోవచ్చని, లేనిపోని ఆరోపణలు చేస్తే కుక్కను బండికి కట్టుకొచ్చినట్టు కోటంరెడ్డిని వాహనానికి కట్టుకొచ్చి కొడతానని అన్నారు. రెండుసార్లు వైసిపి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన కోటంరెడ్డి టిడిపి నాయకుల డైరక్షన్‌లో పనిచేస్తూ సిఎం జగన్మోహన్‌రెడ్డిపై, ప్రభుత్వ సలహాదారుడు సజ్జలపై ఆరోపణలు చేయడం తగదన్నారు. పార్టీ నుంచి ఎవరు వెళ్లినా ప్రజల కోసం సిఎం జగన్ నిజాయితీగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు ఏ ప్రభుత్వం అమలు చేయలేదన్నారు.

అదానీ ప్రాజెక్టును అడ్డుకుంటాం

- మాజీ ఎంపి మధు
- పెదకోట పంచాయతీలో బహిరంగ సభ, ర్యాలీ

ప్రజాశక్తి - అనంతగిరి, పాడేరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్ట విరుద్ధంగా, ఏకపక్ష నిర్ణయంతో కట్టబెట్టిన హైడ్రో పవర్ ప్రాజెక్టును అడ్డుకుని తీరుతామని సిపిఎం మాజీ రాజ్యసభ సభ్యులు, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.మధు అన్నారు. అల్లూరి సీతారాజరాజు జిల్లాలోని అనంతగిరి మండలం పెదకోట పంచాయతీ పరిధి రేగులపాలెం గ్రామంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత భారీ ర్యాలీ చేపట్టారు. వందలాదిగా హాజరైన గిరిజనులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు గిరిజనులను నట్టేట ముంచేలా ఉన్నాయన్నారు. చట్టవిరుద్ధంగా రేగులపాలెం గ్రామంలో నిర్మించే హయ్యర్, లోయర్ హైడ్రో పవర్ ప్రాజెక్టు రద్దు కోసం రాష్ట్ర గవర్నర్, సిఎంను కలిసి లిఖితపూర్వకంగా విన్నవిస్తామని తెలిపారు. ప్రాజెక్టును రద్దు చేసేంత వరకూ ఉధృతంగా పోరాటం సాగుతుందన్నారు. కార్పొరేట్లతో మోడీ ప్రభుత్వం జతకట్టి రాష్ట్రంలోని ఖనిజ సంపదను, అటవీ భూములను వారికే కట్టబెడుతోందని తెలిపారు. అంబానీ, అదానీలకు ప్రజా సంపదను దోచిపెడితే ఊరుకునేది లేదన్నారు. ఇప్పటికే అల్లూరి జిల్లాలోని ఎర్రవరం, చిట్టెంపాడు, రేగులపాలెం, గుజ్జలి ప్రాంతాల్లో చట్టాలను తుంగలో తొక్కి పవర్ ప్రాజెక్టులకు అనుమతులిచ్చారన్నారు. ఏజెన్సీలోకి ఎవరైనా అడుగుపెడితే గిరిజనులతో కలిసి సంప్రదాయ ఆయుధాలతో తరిమికొడతామని హెచ్చరించారు.

రేగులపాలెంలో ఆదివాసీలతో కలిసి విల్లంబులు ఎక్కుపెట్టిన మధు

గిరిజనుల మనుగడను దెబ్బతీసే విధానాలను ప్రభుత్వాలు విరమించుకోవాలన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, రానున్న కాలంలో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. సభలో ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ్ మంచ్ జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స, సిపిఎం జెడ్‌పిటిసి సభ్యులు డి.గంగరాజు, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు డి.వెంకన్న, పలువురు సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు. తొలుత మధుకు గిరిజన మహిళలు ఘన స్వాగతం పలికారు.

బిజెపితో కలిసి రాష్ట్రానికి జగన్ ద్రోహం

రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం అనుసరిస్తోన్న విధానాల వల్ల గిరిజనులకు రక్షణ కరువైందని మధు అన్నారు. పాడేరులోని అటవీ శాఖ అతిథి గృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యారంగంలో వైసిపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల గిరిజన విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతోందన్నారు. అనారోగ్యాలకు గురై మరణిస్తున్నారని తెలిపారు. జిఒ నెంబర్ 3 రద్దు వల్ల గిరిజనులకు ఉద్యోగావకాశాలు దూరమయ్యాయన్నారు. గిరిజన చట్టాలు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించాలని చూడడం దారుణమన్నారు. తాజాగా బయటపడ్డ అదానీ అవకతవకలపై జగన్ నోరుమెదపడం లేదపక పోవడం శోచనీయమన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపికి ఆయన మద్దతునిస్తున్నారని, కేంద్రం ద్రోహంలో జగన్‌కూ వాటా ఉందని విమర్శించారు.. మోడీ ప్రభుత్వాన్ని వదిలి ఢిల్లీ వేదికగా అఖిలపక్షాలతో కలిసి ఆందోళనలకు కలిసి రావాలని కోరారు. వైసిపి తీరు మారకుంటే కొద్ది రోజుల్లోనే ప్రతిపక్షాలతో మాట్లాడి రాష్ట్ర వ్యాప్తంగా బంద్ నిర్వహించి, బిజెపితో కలిసి రాష్ట్రానికి జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న ద్రోహాన్ని బట్టబయలు చేస్తామని హెచ్చరించారు.

వైసిపి నుంచి పోతున్నది కలుపు మొక్కలే

- వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఇప్పటి వరకు పార్టీలో పదవులు అనుభవించి... ఇక టికెట్టు ఇవ్వరని భావించిన కలుపు మొక్కలే బయటకు పోతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. అనంతపురంలో ఎఎఫ్ ఎకాలజీ ఆధ్వర్యాన ఆర్‌డిటి విభిన్న ప్రతిభావంతుల క్యాంపస్‌లో ఎఫ్‌పిఒ (రైతు ఉత్పాదక సంఘాలు)ల సదస్సు శనివారం జరిగింది. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నీతి, నిజాయతీ లేని వ్యక్తి అని విమర్శించారు. ఆయన చెప్పే మాటల్లో ఏ మాత్రమూ వాస్తవంలేదని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ జరిగినట్టు ఆధారాలుంటే సంబంధిత శాఖలకు, సంస్థలకు ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు. ఫిర్యాదు చేయకుండా ఒట్టి మాటలతో ప్రయోజనం లేదన్నారు. బయటకు వెళ్లేవారు వెళ్లవచ్చని, ఫోన్ ట్యాపింగ్ అంటూ ఆరోపణలు చేయడం తగదన్నారు. అనవసరంగా ఆరోపణలు చేస్తే నెల్లూరు జిల్లా ప్రజలెవరూ నమ్మరని తెలిపారు. రైతు భరోసా కేంద్రాలకు ఎఫ్‌పిఒలను అనుసంధానం చేస్తామని చెప్పారు. వృథాగా ఉన్న మార్కెట్ యార్డుల్లోనూ ఎఫ్‌పిఒలను వినియోగించుకునే వెసులుబాటు కల్పిస్తామని తెలిపారు.

రైతు సంఘాల సదస్సులో మాట్లాడుతున్న కాకాణి

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిరుధాన్యాలు

స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉష శ్రీచరణ్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో చిరుధాన్యాలు పిల్లలకు అందించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి చిరంజీవి చౌదరి పాల్గొన్నారు.

బెదిరేది లేదు : కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైసిపిలో కొనసాగడం ఇష్టం లేక మౌనంగా నిష్క్రమించానని, నా వ్యక్తిత్వాన్ని శంకించేలా మాట్లాడుతూ.. నన్ను గెలుకుతున్నారని, మీరు బెదిరిస్తే బెదిరిపోనని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..తన అనుచరులతో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి బెదిరింపు కాల్స్ చేయిస్తున్నారని, కడపకు చెందిన అనిల్ అనే వ్యక్తి ఫోన్‌చేసి నెల్లూరు రోడ్లలో ఈడ్చుకుపోతామని బెదిరిస్తున్నారన్నారు. నా జోలికి వస్తే నెల్లూరు నుంచి వీడియో కాల్స్ వస్తాయని హెచ్చరించారు. తనను బెదిరించిన అనిల్‌పై కేసు పెట్టనని, ఒక ఎమ్మెల్యేని రౌడీ షీటర్ ఇలా మాట్లాడుతుంటే ఏం చేస్తామన్నారు. తాను ఏమీ చేయకపోయినా తనపై కిడ్నాప్ కేసు పెట్టారని, హత్యాయత్నం కేసుపెట్టుకోవచ్చు కదా అని అన్నారు. ఫోన్ ట్యాపింగ్‌పై న్యాయవాదులతో మాట్లాడుతున్నానని, హోంశాఖను కలుస్తానని, లేదంటే కోర్టుకు వెళతానని తెలిపారు. టిడిపిలో అవకాశం వస్తుందో రాదో చూద్దాం, టికెట్‌ను చంద్రబాబు నిర్ణయిస్తారన్నారు. మా బావ కాకాణి గోవర్ధన్‌రెడ్డి కూడా మాట్లాడుతున్నారని, గతంలో నీకు వీర విధేయుడినే..ఇప్పుడు కాదు అని తెలిపారు.

భద్రత కుదింపు

ఎమ్మెల్యే కోటంరెడ్డికి ప్రభుత్వం భద్రత కుదించింది. ప్రస్తుతం ఉన్న 2 ప్లస్ 2 భద్రతను 1 ప్లస్ 1 కు కుదించారు. రెండ్రోజుల నుంచి రౌడీషీటర్లు, వైసిపి నాయకులు కోటంరెడ్డిని బెదిరిస్తున్నారు. ఈ నేపథ్యంలో కోటంరెడ్డికి భద్రత రెట్టింపు చేస్తారని అందరూ భావించారు. అయితే ప్రభుత్వం మాత్రం ఆయనకు ఉన్న భద్రతను కుదించింది.

175 కేసులూ ఒకేసారి పెట్టుకో..!

- సిఎం జగన్‌కు 'నారా లోకేష్' సవాల్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

'అన్ని నియోజకవర్గాల్లోనూ నా పాదయాత్ర కొనసాగుతుంది.. ఒక్కో నియోజకవర్గంలో ఒక్కో కేసు ఎందుకు? ఏకంగా 175 కేసులూ ఒకేసారి పెట్టుకో... భయపడేది లేదు..' టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి సవాల్ విసిరారు. కుప్పంలో 'యువగళం' పాదయాత్ర ప్రారంభించినప్పటి నుంచి అడుగడుగునా పోలీసులతో జగన్ సర్కార్ నిర్బంధం విధిస్తూ, అడ్డుకుంటుండడంతో ఆయన పై వ్యాఖ్యలు చేశారు. తొమ్మిదోవ రోజు 'యువగళం' పాదయాత్ర పూతలపట్టు నియోజకవర్గంలోని వజ్రాలపల్లి నుంచి ప్రారంభమైంది. గొల్లపల్లిలో బిసిలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. 'బాబు అంటే ఓ బ్రాండ్' అని 'జగన్ అంటే జైల్' అని అందరికీ తెలుసన్నారు. బాబుతో పోటీపడి తిరుమల కొండ ఎక్కే దమ్ము సిఎంకు ఉందా? అని ప్రశ్నించారు. ఎవరు యువకుడో ఎవరు ముసలివాళ్లో తెలిసిపోతుందన్నారు. 'పరదాలు కట్టుకుని వెళ్లే నీకు, నేరుగా జనంలోకి వెళ్లే నాకు పోలికా' అని ఎద్దేవా చేశారు. గీత కార్మికులకు జగన్ ప్రభుత్వం ఎటువంటి సాయమూ అందించలేదన్నారు. కల్తీ మద్యం అమ్మకం కోసం జగన్ ప్రభుత్వం గీత కార్మికులను వేధిస్తోందన్నారు. మద్యం షాపుల్లో గీత కార్మికులకు 25 శాతం షాపులను కేటాయించాలని కోరారు. యాదవ తరగతికి గొర్రెలు, మేకలు ఇస్తామని చెప్పి కేవలం కార్పొరేషన్ ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారన్నారు. విదేశీ విద్యా పథకం రద్దు చేసి బిసిలకు అన్యాయం చేశారని తెలిపారు. పాదయాత్ర వజ్రాల పల్లి, వంకమిట్టి, సదకుప్పం, గొల్లపల్లి, ఎగువ తడకర మీదుగా తవనంపల్లికి చేరుకుంది.

యువతతో కలిసి నడుస్తున్న లోకేష్

బాల్య వివాహాలపై ఉక్కుపాదం

- జరిపిన వారిపై కేసులు
- బాలల హక్కుల కమిషన్ చైర్మన్ అప్పారావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో బాల్య వివాహాలపై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు ఆదేశించారు. ఈ వివాహాలు జరిపిన వారిపై పోలీస్ కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల ఎస్‌పిలకు శనివారం ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రాన్ని 'బాల్య వివాహాల రహిత', 'బాలల స్నేహపూర్వక రాష్ట్రం'గా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, బాలలతో పనిచేసే సంస్థలు, సంఘాలు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉండాలని తెలిపారు. గ్రామ, మండల స్థాయి, జిల్లా బాల్య వివాహాల నిరోధక అధికారులందరూ ఈ చట్టాన్ని కఠినతరంగా అమలు చేయాలని, దీని కోసం అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది సహకారం ఉండాలని చెప్పారు. జీరో టాలరెన్స్‌తో చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. బాల్య వివాహాల వల్ల బాలల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టవేయబడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వీటివల్ల కలిగే దుష్ఫలితాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.

ఖమ్మంలో వందే భారత్ రైలుపై రాళ్ల దాడి

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో, ఎంవిపి కాలనీ (విశాఖపట్నం)

వందే భారత్ రైలుపై మరోసారి రాళ్ల దాడి జరిగింది. ఈసారి ఖమ్మం రైల్వే స్టేషన్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రైల్వే వర్గాల సమాచారం ప్రకారం... శుక్రవారం సికింద్రాబాద్ నుంచి వందే భారత్ రైలు బయలుదేరింది. సాయంత్రం ఆరు గంటల సమయంలో ఖమ్మం రైలు స్టేషన్ సమీపానికి వస్తున్నప్పుడు కొంతమంది ఆకతాయిలు రాళ్లు విసిరారు. ఈ దాడిలో సి12 కోచ్ విండో ఎమర్జెన్సీ గ్లాస్ ధ్వంసమైంది. ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదమూ జరగలేదు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఆకతాయిలు రైలుపై రాళ్లు విసిరిన దృశ్యాలు సిసి కెమెరాల్లో రికార్డయ్యాయి. వాటి ఫుటేజ్ ఆధారంగా ఆర్‌పిఎఫ్ పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు దాడి తర్వాత ఈ రైలు విశాఖ చేరుకుంది. అద్దం మార్చాల్సి రావడంతో విశాఖలో ఈ రైలు మూడు గంటలు ఆలస్యంగా బయలుదేరింది. గతంలో విశాఖ సమీపంలో దాడి జరిగిన సంగతి తెలిసిందే.

ఆళ్లగడ్డలో ఉద్రిక్తత

- మాజీ మంత్రి భూమా అఖిలప్రియ గృహ నిర్బంధం
- మా తల్లిదండ్రులపై ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. మాజీ మంత్రి భూమా అఖిలప్రియను ఆళ్లగడ్డ పోలీసులు శనివారం గృహ నిర్బంధంలో ఉంచారు. నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి తనతో బహిరంగ చర్చకు రావాలని మాజీ మంత్రి సవాల్ విసిరిన నేపథ్యంలో అఖిలప్రియ నంద్యాలకు వెళితే శాంతిభద్రతల సమస్య ఏర్పడుతుందని భావించిన పోలీసులు ఆమెకు నోటీసులు ఇచ్చి గృహ నిర్బంధించారు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు ఆమె ఇంట్లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా అఖిల ప్రియ సోదరుడు జగద్విఖ్యాత్ రెడ్డి, భర్త భార్గవ్‌రామ్‌తో కలిసి నివాసం నుంచి బయటికి వచ్చి పోలీసుల తీరును ప్రశ్నించారు. శాంతియుతంగా చర్చకు వెళ్లాలని చూస్తే పోలీసు బలగాలతో తనను అడ్డుకున్నారని, ఇది పూర్తిగా అన్యాయమన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో అఖిల ప్రియ మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో 2005, 2007లో రైతు నగరం మీదుగా బైపాస్ పోతుందని తెలిసి మీ నాన్న, అప్పటి ఎమ్మెల్యే శిల్ప మోహన్ రెడ్డి 50 ఎకరాల భూములను తక్కువ రేటుతో కొనుగోలు చేసి ఇన్‌సైడ్ ట్రేడింగ్‌కు పాల్పడింది మీరు కాదా అని ప్రశ్నించారు. అప్పుడు ఎకరా రూ.ఐదు లక్షలతో కొన్నారని, ఇప్పుడు ఎకరా రూ.10 కోట్లు ఉన్న మాట నిజమా? కాదా అన్నారు. నంద్యాల చుట్టుపక్కల 18 గ్రామాల పరిధిలో వ్యవసాయ భూములు ఉన్న ప్రాంతాన్ని ఇండస్ట్రియల్ జోన్‌గా మార్చేందుకు ప్రతిపాదనలను ఎమ్మెల్యే సిద్ధం చేశారన్నారు. శిల్పా సహకార్ పేరుతో దోచుకుంటున్నది మీరు కాదా అని ప్రశ్నించారు. మార్కెట్ యార్డులో ఉన్న 20 షాపుల్లో షాపుకు రూ.రెండువేల చొప్పున రూ.40 వేల మాత్రమే మీరు బాడుగ చెల్లిస్తున్నారని అదే మార్కెట్ యార్డులో టీ దుకాణం పెట్టుకున్న ఒక షాపుకే రూ.22వేల చెల్లిస్తున్నారన్నారు. మీకు ఒక న్యాయం.. అతనికో న్యాయమా అని ప్రశ్నించారు. మా కుటుంబం జోలికి వస్తే మీ అక్రమాల పుట్ట వెలికి తీస్తానని హెచ్చరించారు. ఈ సమావేశంలో టిడిపి కౌన్సిలర్ హుస్సేన్ బాష, ఆదోని సలీం, సిద్ధి సత్యం, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

అఖిలప్రియకు నోటీసులు ఇస్తున్న పోలీసులు

ఉక్కు దీక్షలకు మద్దతు తెలుపుతూ మాట్లాడుతున్న అమర్‌జిత్ కౌర్

'ఉక్కు' పోరాటం స్ఫూర్తిదాయకం

- ఎఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జిత్ కౌర్

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటీకరణ బారి నుంచి కాపాడుకోవడానికి ప్లాంట్ కార్మికులు చేస్తోన్న పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకమైనదని ఎఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జిత్ కౌర్ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారానికి 723వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్‌ప్లాంట్‌లోని పలు విభాగాల కార్మికులు కూర్చున్నారు. దీక్షలకు మద్దతు తెలిపిన అనంతరం అమర్‌జిత్ కౌర్ మాట్లాడుతూ కార్మికుల పోరాటం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందని తెలిపారు. ఉద్యమం విజయం సాధించే వరకూ కొనసాగించాలని కోరారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ విషయంలో అంత ధైర్యం ప్రదర్శించకపోవడానికి కార్మికుల చేస్తోన్న పోరాటమే కారణమని తెలిపారు. రెండు సంవత్సరాలుగా అకుంఠిత దీక్షతో చేస్తోన్న ఈ పోరాటం చారిత్రాత్మకంగా నిలుస్తుందన్నారు. దీక్షల్లో పోరాట కమిటీ చైర్మన్లు డి.ఆదినారాయణ, ఎం.రాజశేఖర్, కో - కన్వీనర్ జె.అయోధ్యరామ్, నాయకులు ఎల్లేటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జనవరిలో 'ఉక్కు'లో మెరుగైన ఫలితాలు

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

ఈ ఏడాది జనవరిలో వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిందని, కార్మికుల పనితీరు ప్రశంసనీయంగా ఉందని స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం పేర్కొంది. గతం కంటే మెరుగైన పనితీరును కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించినట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. బ్లాస్ట్ ఫర్నేస్ 1 గోదావరి నుంచి 2,33,985 టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి చేశామని, స్ట్రక్చరల్ మిల్ నుంచి 64,885 టన్నుల ఉత్పత్తులు, 1,75,094 ఫినిష్డ్ స్టీల్ ఉత్పత్తులు సాధించామని ఉన్నతాధికారులు తెలిపారు. బ్లాస్ట్ ఫర్నేస్ 2లో 2,23,045 టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి సాధించామని, వైర్ రాడ్ మిల్-2 నుంచి 59,024 టన్నుల వైర్ రాడ్లు, 3,95,830 టన్నుల ఫినిష్డ్ స్టీల్‌ను ఉత్పత్తి చేశామని పేర్కొన్నారు. జనవరిలో పలుసార్లు రికార్డు స్థాయి హాట్ మెటల్ ఉత్పత్తి జరిగిందని తెలిపారు.

అక్రమ కేసులు కుట్రలో భాగమే

టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తమ పార్టీ ప్రధాన కార్యదర్శితోపాటు పార్టీ నాయకులపై పోలీసులు అక్రమ కేసులు పెట్టారని, ఇది సిఎం జగన్ కుట్రలో భాగమేనని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు విమర్శించారు. ఇదో పిరికిపంద చర్య అని, తాము తీవ్రంగా ఖండిస్తున్నామని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇదే అంశంపై డిజిపికి టిడిపి నాయకులు లేఖ రాశారు. లోకేష్ అడుగు బయటపెట్టినా, మైక్ పట్టుకున్నా, బహిరంగ సభ పెట్టినా వైసిపి నేతల్లో వణుకు పుడుతోందని అచ్చెన్నాయుడు విమర్శించారు. జగన్ అరాచక పాలన, వైసిపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను యువగళం పాదయాత్ర ద్వారా క్షేత్రస్థాయికి తీసుకెళ్తున్నారని అన్నారు. ప్రభుత్వ పెద్దల ఆదేశాలతోనే పోలీసులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని ప్రతిపక్షాలను అణచివేస్తున్నారని తెలిపారు. పనికిరాని జిఒ 1ను అడ్డుపెట్టుకుని కొంతమంది పోలీసులు జగన్‌కు పాలేరుల్లా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

డిజిపికి వినతిపత్రం

లోకేష్ పాదయాత్రలో కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిజిపి కార్యాలయంలో టిడిపి నేతలు ఫిర్యాదు చేశారు. టిడిపి కార్యాలయం నుంచి డిజిపి కార్యాలయం వద్దకు పాదయాత్రగా వెళ్లారు. డిజిపి అందుబాటులో లేరని పోలీసులు నాయకులను లోపలికి అనుమతించలేదు. కార్యాలయం బయటే నాయకుల నుంచి డిఎస్‌పి రామరాజు వినతిపత్రాన్ని తీసుకున్నారు. టిడిపి మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, ఆలపాటి రాజేంద్రప్రసాద్, నక్కా ఆనంద్ బాబు, మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తదితరులు ఉన్నారు.

ఇచ్ఛాపురంలో జరిగిన సమరయాత్ర ముగింపు సభలో ప్రసంగిస్తున్న వి శ్రీనివాసరావు, వేదికపై చలసాని శ్రీనివాసరావు, జెవి సత్యనారాయణ మూర్తి తదితరులు

మోడీని గద్దె దింపాలి

(మొదటి పేజీ తరువాయి)

హోదా ఇవ్వకుండా భావితరంతో ఆటలాడుతోందన్నారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి రూ.19,400 కోట్లు కేటాయిస్తే బాగుందంటూ ప్రభుత్వ పెద్దలు కితాబిస్తున్నారని విమర్శించారు. బడ్జెట్‌లో దగా చేసినా వైసిపి ప్రభుత్వం నిద్ర పోతోందన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని కోరారు. సిపిఐ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జె.వి.సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ప్రత్యేక హోదా ఇస్తామని హామీ ఇచ్చిన మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ రాష్ట్రానికీ ఇవ్వడం లేదంటూ అబద్ధాలు చెప్తున్నారని విమర్శించారు. ఈశాన్య రాష్ట్రాలతోపాటు మరికొన్నింటికి ప్రత్యేక హోదా ఉండడం వల్లే పరిశ్రమలు వచ్చి అభివృద్ధి చెందుతున్నాయని గుర్తు చేశారు. ప్రత్యేక హోదా అంశంపై వైసిపి ఎంపిలు పార్లమెంటులో ఎందుకు గట్టిగా మాట్లాడడం లేదని ప్రశ్నించారు.

సమర యాత్రకు పోలీసుల ఆటంకం

సమర యాత్రలో భాగంగా శ్రీకాకుళం నగరంలో సభ నిర్వహణకు సిద్ధమవుతుండగా పోలీసులు ఆటంకం కల్పించారు. కుర్చీలు వేయకుండా అడ్డుకున్నారు. సభా వేదికను తీసేయాలని హుకుం జారీ చేశారు. సభ అనుమతి కోసం డిఎస్‌పికి దరఖాస్తు చేసుకున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు లేఖ చూపినా తమకు సంబంధం లేదని, సభ జరగడానికి వీల్లేదని సిఐ పి.శ్రీనివాసరావు తెగేసి చెప్పారు. సభకు వచ్చిన విద్యార్థులపై కేసులు పెడతామంటూ బెదిరింపులకు దిగారు. అయితే, విద్యార్థులు భారీ ర్యాలీగా తరలిరావడంతో పోలీసులు వెనక్కి తగ్గారు. సభను అడ్డుకోవాలని పోలీసులు చూడడంపై వి.శ్రీనివాసరావు, చలసాని శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమర యాత్రకు హైకోర్టు అనుమతిచ్చిందని, సభ ఏర్పాట్లను అడ్డుకున్న పోలీసులపై కోర్టు ధిక్కారణ కేసు పెడతామని హెచ్చరించారు. పోలీసుల తీరును నిరసిస్తూ సభలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్, ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.లెనిన్‌బాబు, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు గని రాజు, డివైఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న, ప్రత్యేక హోదా సాధన సమితి ఉపాధ్యక్షులు అప్పలనాయుడు, సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

14, 15 తేదీల్లో ప్రత్యేక రైళ్లు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ఈ నెల 14, 15 తేదీల్లో రాజమండ్రి - విశాఖపట్నం, విజయనగరం - విశాఖ, విశాఖ - పలాస మధ్య ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ నెల 14న రాజమండ్రి - విశాఖపట్నం (07466) రైలు ఉదయం 9:20 గంటలకు రాజమండ్రిలో బయలుదేరనుంది. అదే రోజు మధ్యాహ్నం 2:50 గంటలకు విశాఖకు చేరనుంది. 15న సాయంత్రం 6:20 గంటలకు విశాఖపట్నం - రాజమండ్రి (07467) రైలు అదే రోజు రాత్రి 11:35 గంటలకు గమ్యస్థానం చేరనుంది. (07468) రైలు 14న సాయంత్రం 6:30 గంటలకు విశాఖపట్నంలో బయలుదేరి సాయంత్రం 7:50 గంటలకు విజయనగరం చేరుకోనుంది. 15న ఉదయం విజయనగరం నుంచి విశాఖపట్నం (07469) రైలు 6:10 గంటలకు బయలుదేరి 7:30 గంటలకు గమ్యస్థానం చేరనుంది. విశాఖ-పలాస (07470) మధ్య ఈనెల 14న ఉదయం 7:50కు బయలుదేరి 1 గంటకు చేరుతుంది. ఈ నెల 15న పలాస-విశాఖపట్నం (07471) 1:30 గంటలకు బయలుదేరి సాయంత్రం 5:50 గంటలకు గమ్యస్థానం చేరుతుందని దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది.

గవర్నరు ముఖ్య కార్యదర్శిగా అనిల్‌కుమార్ సింఘాల్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గవర్నరు ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఎఎస్ అధికారి అనిల్‌కుమార్ సింఘాల్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గవర్నరును మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం రాజ్‌భవన్‌లోని వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. ఇప్పటి వరకు గవర్నరు ముఖ్య కార్యదర్శిగా పనిచేసిన రామ్‌ప్రకాష్ సిసోడియాను సాధారణ పరిపాలనాశాఖలో రిపోర్టు చేసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. దేవాదాయశాఖ కమిషనరుగా పనిచేస్తున్న హరి జవహర్‌లాల్‌కు అడిషనల్ ఛార్జిగా దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా వ్యవహరించాలని సూచించారు.

1993 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన సింఘాల్ ఇప్పటి వరకు దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శిగా విధులు నిర్వహించారు. సింఘాల్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వశాఖల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. కరోనా సమయంలో వైద్యారోగ్యశాఖ ముఖ్య కార్యదర్శిగా పనిచేశారు. టిటిడి ఇఒగా, విశాఖ, తూర్పుగోదావరి, మెదక్ జిల్లాల్లో కలెక్టరుగా, చిత్తూరు, గుంటూరు సంయుక్త కలెక్టరుగా పనిచేశారు.

'పాడుదమా స్వేచ్ఛా గీతం' దేశభక్తి పాటను ఆలపిస్తున్న చిన్నారులు

లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్సు ప్రతినిధుల నుంచి సర్టిఫికెట్ అందుకుంటున్న ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ, బాలోత్సవం ఆహ్వాన సంఘం ప్రతినిధులు

చిన్నారుల్లో ప్రతిభను వెలికితీయాలి

- హేలాపురి బాలోత్సవం ప్రారంభంలో ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ

ప్రజాశక్తి - ఏలూరు

హేలాపురి బాలోత్సవం మూడో పిల్లల సంబరాలు ఏలూరులో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక సిఆర్‌రెడ్డి పబ్లిక్ స్కూల్ గ్రౌండ్‌లో బాలోత్సవం ప్రారంభ సూచికంగా జాతీయ జెండాను, బాలోత్సవం జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ప్రారంభ సభకు ఆహ్వాన సంఘం అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ హాజరై మాట్లాడుతూ పిల్లల్లో ప్రతిభను వెలికితీసేందుకు బాలోత్సవం దోహదపడుతుందని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎవిఎస్ఎన్.మూర్తి మాట్లాడుతూ మారిన పరిస్థితుల్లో పిల్లలు తమ బాల్యాన్ని కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో పాఠశాల విద్యలో క్రాఫ్ట్, ఉడ్ వర్క్, డ్రాయింగ్ తదితర అంశాలతో కూడిన విద్యా విధానం ఉండేదని ఆయన గుర్తు చేశారు. బాల్య జ్ఞాపకాలు జీవితాంతం గుర్తుంటాయని, ఇలాంటి బాలోత్సవాలు మరెన్నో జరగాలని ఆకాంక్షించారు. డిఇఒ అవధాని మాట్లాడుతూ అందరికీ విద్య అందాలని కోరారు. సిఆర్‌రెడ్డి విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ ఎంబిఎస్‌వి.ప్రసాద్ మాట్లాడుతూ బాలోత్సవాల నిర్వహణ కష్టతరమైనప్పటికీ బాగా నిర్వహిస్తున్నారని అభినందించారు. అమరావతి బాలోత్సవ నిర్వాహకులు పిన్నమనేని మురళీకృష్ణ మాట్లాడుతూ నేటి విద్యా విధానంలో పిల్లలు బాయిలర్ కోళ్ళగా మారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌ఆర్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ వంకినేని రఘుకుమార్, ప్రిన్సిపల్ సాయికుమారిశంకర్, దీపక్ నెక్స్‌జెన్ అధినేత అడుసుమిల్లి సుబ్రహ్మణ్యం, ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి ఎల్.వెంకటేశ్వరరావు, కార్యదర్శి గుడిపాటి నరసింహారావు, కోశాధికారి విజిఎంవిఆర్.కృష్ణారావు పాల్గొన్నారు.

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో పాడుదమా స్వేచ్ఛా గీతం

బాలోత్సవం సందర్భంగా 'పాడుదమా స్వేచ్ఛా గీతం' అనే దేశభక్తి పాటను వెయ్యి మందికి ఒకేసారి పాడడంతో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు చేశారు. సిఆర్ రెడ్డి పబ్లిక్ స్కూల్ ఆవరణలో బాలోత్సవం ప్రారంభ సభ జరిగింది. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో పాడుదమా... స్వేచ్ఛా గీతం పాట నమోదైనట్లు సర్టిఫికెట్, మెడల్ ఆహ్వాన సంఘ నాయకులకు అందజేశారు.

వైద్య కళాశాలల్లో కేన్సర్ నిర్ధారణ పరీక్షలు

- కెజిహెచ్ కార్యాక్రమంలో విడదల రజని

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

విశాఖ కెజిహెచ్‌లో ఆధునీకరించిన వార్డులను ప్రారంభిస్తున్న మంత్రి రజని

రాష్ట్రంలో ఉన్న అన్ని వైద్య విద్యా కళాశాలల్లో కేన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించేందుకు, చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడదల రజని తెలిపారు. విశాఖ కెజిహెచ్‌లోని పలు విభాగాలలో రూ.1.25 కోట్ల నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన అదనపు సౌకర్యాలను, రినోవేషన్ వార్డులను శనివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ.. ఉత్తరాంధ్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కెజిహెచ్‌ను పూర్తి సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేయనున్నట్టు తెలిపారు.

అందులో భాగంగా కేన్సర్ చికిత్స కోసం రూ.50 కోట్ల అదునాతన సాంకేతిక పరికరాలను అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఆరోగ్య శ్రీ ద్వారా 400 ప్రోసీజర్లకు ఉచితంగా చికిత్స అందిస్తున్నట్టు తెలిపారు. కేన్సర్ చికిత్స ఎంతో ఖర్చుతో కూడుకున్నదని, ఆరోగ్య శ్రీ ద్వారా ప్రభుత్వం ఉచితంగా చికిత్స అందిస్తోందన్నారు. అందులో భాగంగా హోమీ బాబా కేన్సర్ ఆసుపత్రితో ప్రభుత్వం ఎంఒయు చేసుకున్నట్లు తెలిపారు. విశాఖలోని కెజిహెచ్‌కు వివిధ జిల్లాల నుంచి వచ్చే రోగులకు అధునాతన వైద్య సౌకర్యాలను ఉపయోగించి మెరుగైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అనంతరం అంకాలజీ డిపార్టుమెంటులో రోగుల కోసం కేర్ సీటును మంత్రి ప్రారంభించారు. కెజిహెచ్‌లో సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జడ్‌పి చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, విఎంఆర్‌డిఎ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, కలెక్టర్ ఎ.మల్లికార్జున, కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

వైద్యం వికటించి బాలుడి మృతి

ప్రజాశక్తి-పుట్లూరు (అనంతపురం జిల్లా)

నిశాంత్ ఫైల్ ఫొటో

వైద్యం వికటించి ఓ బాలుడు మృత్యువాత పడ్డాడు. ఈ సంఘటన అనంతపురం జిల్లా పుట్లూరు మండలం ఎ.కొండాపురం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. బాలుడి కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. పెద్దపప్పూరు మండలం అమ్మలదిన్నె గ్రామానికి నరేంద్రబాబు, ఐశ్వర్య దంపతుల కుమారుడు నిశాంత్ (3) రెండు రోజులుగా జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడుతున్నాడు. దీంతో తల్లిదండ్రులు బాలుడిని సమీపంలోని పుట్లూరు మండలం ఎ.కొండాపురం గ్రామంలో ఉన్న ఆర్‌ఎంపి వైద్యుని వద్దకు తీసుకెళ్లారు. ఆర్‌ఎంపి డాక్టరు బాలుడిని పరీక్షించి ఇంజెక్షన్ ఇచ్చాడు. అప్పటివరకు బాగానే ఉన్న బాలుడు గిలగిలా కొట్టుకున్నాడు. ఆందోళన చెందిన తల్లిదండ్రులు నిశాంత్‌ను హుటాహుటిన తాడిపత్రిలోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ బాలుడిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు ధ్రువీకరించారు. ఆర్‌ఎంపి డాక్టరు వేసిన ఇంజెక్షన్ వికటించడం వల్లే తమ కుమారుడు మృతి చెందాడని, ఆయనపై చర్యలు తీసుకోవాలని బాలుడి తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. చిన్నారి మృతిపై పెద్దపప్పూరు ఎస్ఐ ఖాజాహుస్సేన్‌ను వివరణ కోరగా.. బాధితులు ఎవ్వరూ ఫిర్యాదు చేయలేదన్నారు. ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేస్తామని తెలిపారు.

వెబ్‌సైట్ రూపంలో ఎన్‌టిఆర్ జీవిత చరిత్ర

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మాజీ ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు సినిమా ప్రస్థానం, రాజకీయ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన సమగ్ర సమాచారంతో వెబ్‌సైట్‌ను రూపొందిస్తున్నట్లు ఎన్‌టిఆర్ శతజయంతి కమిటీ ఛైర్మన్ జనార్ధన్ వెల్లడించారు. ఎన్‌టిఆర్ పేరుతోనే ఈ వెబ్‌సైట్ రూపకల్పన చేస్తున్నామని చెప్పారు. విజయవాడలోని బాలోత్సవ భవనంలో ఎన్‌టిఆర్ శతజయంతి కమిటీ శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ.. ఎన్‌టిఆర్ చరిత్ర భావితరాలకు స్ఫూర్తి కావాలనే ఉద్ధేశంతో ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టామని చెప్పారు. జాతీయ నాయకుడిగా ప్రతిపక్షాలను ఏకతాటిపైకి తెచ్చారని తెలిపారు. ఎన్‌టిఆర్‌తో చిత్ర రంగంలో పనిచేసిన నటీనటులు, సాంకేతిక నిపుణులు, రాజకీయ రంగంలో వారితో సాన్నిహిత్యం ఉన్న నాయకులు, పనిచేసిన వారి వ్యాసాలు, ప్రముఖుల కథనాలు, సందేశాలు, అరుదైన ఫొటోలతో ఒక ప్రత్యేక సంచిక రూపొందిస్తున్నట్లు చెప్పారు.

శాసనసభలో ఆయన ప్రసంగాలు, చారిత్రక ప్రసంగాలతో మరో రెండు పుస్తకాలు కూడా ప్రచురిస్తామన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, ఇతర జాతీయ నాయకులు, సినిమా రంగం ప్రముఖులు ఈ వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. ఎన్‌టిఆర్‌తో సాన్నిహిత్యం ఉండి మర్చిపోలేని సంఘటనలు, ఫొటోలు ఉంటే tdjanardhan@gmail.com మెయిల్‌కు, 9866178085 వాట్సాప్ నెంబర్‌కు పంపించాలని కోరారు. ఈ సమావేశంలో కమిటీ వైస్ ఛైర్మన్ ఎంఎ షరీఫ్, సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, అట్లూరి అశ్విన్, తెలుగు వన్ కంఠంనేని రవిశంకర్, కాట్రగడ్డ ప్రసాద్, అట్లూరి నారాయణరావు, విక్రమ్, భగీరథ, మధుసూదన రాజు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ఎపి జెఎసి అమరావతి చైర్మన్‌గా బొప్పరాజు

- ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఎపి జెఎసి అమరావతి (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల, సేవా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ) చైర్మన్‌గా బొప్పరాజు వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర కార్యవర్గ ఎన్నికను శనివారం కర్నూలులోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా చైర్మన్‌గా బొప్పరాజు వెంకటేశ్వర్లు, అసోసియేట్ చైర్మన్‌గా టివి.ఫణిపేర్రాజు, కోశాధికారిగా వివి.మురళి కృష్ణంనాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్.కృష్ణమోహన్‌రావు, ప్రచార కార్యదర్శిగా బి.కిశోర్ కుమార్‌తోపాటు ఐదుగురు కో-చైర్మన్లుగా, ఐదుగురు వైస్-చైర్మన్లుగా, ఐదుగురు కార్యదర్శులుగా మొత్తం 21 మంది నామినేషన్లు దాఖలు చేశారు. 21 పదవులకు ఒక్కొక్క నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైందని, కానీ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఆదివారం జరిగే మూడవ రాష్ట్ర మహాసభలో నూతన కార్యవర్గ సభ్యులను అధికారికంగా ప్రకటిస్తామని ఎన్నికల అధికారి కె.భావన రుషి, అసిస్టెంట్ ఎన్నికల అధికారి కృష్ణారావు తెలిపారు. నగరంలోని జిఆర్‌సి కన్వెన్షన్ సెంటర్‌లో ఆదివారం జరిగే మహాసభకు 26 జిల్లాల నుంచి 96 సంఘాల ప్రతినిధులు హాజరవుతారని చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మహాసభలో ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామన్నారు.

డోలీ కష్టాలు

జనజీవనానికి దూరంగా 1,818 గిరిజన ఆవాసాలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు వైద్యం అందని ద్రాక్షగానే మిగిలిపోతోంది. వైద్యం కోసం కేవలం డోలీల్లోనే మైళ్ల కొద్దీ దూరం పోవాల్సి వస్తున్నా కూడా సౌకర్యాల కల్పనలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. చివరకు వారికోసం కేటాయించే వైద్యం నిధులు కూడా నామమాత్రంగానే ఉంటున్నట్లు కనిపిస్తోంది. ఇక తమ కష్టాలను వివరించుకునేందుకు వారికి సమాచార వ్యవస్థ కూడా అందుబాటులో ఉండడం లేదు.

తాజాగా గిరిజన సంక్షేమశాఖ ఇచ్చిన ఒక నివేదికలో రాష్ట్రంలోని అన్ని ఐటిడిఎల్లో మొత్తం 16,156 గిరిజన ఆవాసాలు ఉండగా, అందులో ఏకంగా 1,818 గిరిజన ఆవాసాలు జన జీవనానికి దూరంగా ఉన్నట్లు తేలింది. ఈ జనావాసాలకు కనీస రోడ్డు సౌకర్యం కూడా లేదని తేల్చారు. వీరు అనారోగ్యం పాలైతే ఆస్పత్రికి వెళ్లేందుకు డోలీ తప్ప మరోమార్గం లేదని ఆ వివరాల్లో పేర్కొన్నారు. గర్భిణులకు మాత్రం ప్రసవానికి 15 రోజుల ముందుగానే మైదాన ప్రాంతాల్లోని ఆస్పత్రులకు తరలించేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనికోసం బైక్ అంబులెన్స్‌లను తయారుచేసేందుకు కూడా జెఎన్‌డియు సహకారంతో ప్రయత్నాలు జరుగుతున్నాయి. అలాగే మారుమూల గిరిజన గ్రామాల మహిళల కోసం 18 గర్భిణీ హాస్టళ్లు ప్రతిపాదించారు.

అకస్మాత్తుగా అనారోగ్యం బారిన పడిన వారికి మాత్రం ఎటువంటి సేవలూ అందుబాటులో లేకుండాపోయాయి. ఇటువంటి వారిని మాత్రం అప్పటికప్పుడు డోలీల్లోనే మోసుకురావాల్సి ఉంటోంది. మార్గం మధ్యలోనే మరణించిన వారు కూడా అడపాదడపా ఉంటూనే ఉన్నారు. ప్రధానంగా విశాఖ మన్యం, తూర్పుగోదావరి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లోనే ఇటువంటి మారుమూల జనావాసాలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో వైద్యం కోసం మరింతగా కృషి చేయాల్సి ఉన్నప్పటికీ, నిధులు మాత్రం నామమాత్రంగానే విడుదలవుతున్నాయి. 2023-24 ఆర్థిక సంవత్సరానికి అత్యల్పంగా రూ.1.2 కోట్లు మాత్రమే ప్రతిపాదిస్తుండడం గమనార్హం. ఈ నిధులు ఏ మూలకూ సరిపోవని ఆ శాఖ అధికారులే చెబుతున్నారు.

సమాచారానికీ ఇక్కట్లే..

గిరిజన గ్రామాల్లో సమాచారానికి తీవ్ర సమస్యలు నెలకొంటున్నాయి. మొత్తం 11 గిరిజన మండలాల్లో 70 శాతం వరకు జనావాసాల్లో ఫోన్ సౌకర్యం కూడా లేదని సమాచారం. మరో 84 శాతం జనావాసాలకు ఇంటర్నెట్ సౌకర్యం కూడా లేకపోవడంతో బాధితుల సమాచారం వెంటనే బయట ప్రాంతాలకు తెలియడంలో కష్టమవుతోందని తెలుస్తోంది. అటు కేంద్రం, ఇటు రాష్ట్రం ఈ ప్రాంతాలకు రోడ్ కనెక్టివిటీ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేస్తున్నప్పటికీ, క్షేత్ర స్థాయిలో మాత్రం ఫలితం కనిపించడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి.

అదాని వ్యవహారం సెబీకి ఎరుకే!

- రెగ్యులేటరీ సంస్థలు చూసుకుంటాయ్
- ఎఫ్‌పిఒ ఉపసంహరణతో దేశ ప్రతిష్ట పోదు
- మంత్రి సీతారామన్ వెల్లడి

న్యూఢిల్లీ : అదానీ గ్రూపు కంపెనీలపై వస్తున్న ఆరోపణలు, షేర్ల పతనం వ్యవహారంలో రెగ్యూలేటరీ సంస్థలు వాటి పని అవి చేస్తాయని ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఆ అంశాన్ని రెగ్యూలేటరీ సంస్థలే చూసుకుంటాయన్నారు. అదాని విషయంలో శుక్రవారం ఆర్‌బిఐ ప్రకటన విడుదల చేసిందన్నారు. దీని కంటే ముందూ ఎల్ఐసి, బ్యాంక్‌లు కూడా స్పందించాయని మంత్రి పేర్కొన్నారు. శనివారం ముంబయిలో 'పోస్ట్ బడ్జెట్' కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వంతో సంబంధం లేకుండా నియంత్రణ సంస్థలు స్వతంత్రంగా వ్యవహరిస్తాయన్నారు. ఆర్థిక, బ్యాంకింగ్, స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థలు ప్రభుత్వాధీనంలో స్వయం ప్రతిపత్తి గల సంస్థలన్నారు. కీలకమైన సమయంలో ఎటువంటి చర్యలు తీసుకోవాలో ఆ సంస్థలకే వదిలేద్దామన్నారు. ఆ పరిస్థితులను సెబీ దగ్గరుండి పర్యవేక్షిస్తుందని పేర్కొన్నారు. స్టాక్ మార్కెట్లలో పరిస్థితులను చక్కదిద్దేందుకు తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. అదానీ గ్రూప్‌కు చెందిన కొన్ని షేర్ల ట్రేడింగ్‌పై ఎన్ఎస్ఇ ఆంక్షల విధింపునపై మంత్రి సమాధానాలు దాటేశారు. అదాని ఎంటర్‌ప్రైజెస్ రూ.20,000 కోట్ల ఎఫ్‌పిఒను ఉపసంహరించుకోవడం ద్వారా దేశ ప్రతిష్ట ఏమి పడిపోదన్నారు. గతంలోనూ పలు కంపెనీలు ఎఫ్‌పిఒలను ఉపసంహరించుకున్నాయన్నారు. స్టాక్స్‌లో అదానీ గ్రూప్ మోసాలకు పాల్పడుతుందని హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలతో ఆ గ్రూప్ లిస్టెడ్ కంపెనీలు స్టాక్ మార్కెట్‌లలో అసాధారణ పతనాన్ని నమోదు చేస్తున్న సంగతి తెలిసిందే.

రూ.1000 కోట్లకు హిండెన్‌బర్గ్ గండి..!

రూ.1000 కోట్ల నిధుల సమీకరించాలన్న యోచనను అదానీ ఎంటర్‌ప్రైజెస్ నిలిపివేసిందని సమాచారం. ఇందుకు హిండెన్ బర్గ్ రిపోర్ట్, అదానీ షేర్లలో తీవ్ర ఒడిదుడుకే ప్రధాన కారణమని తెలుస్తోంది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ స్టాక్, బాండ్ల ధరలు తగ్గిపోయాయి. బాండ్లు జారీ ద్వారా ఈ మొత్తాన్ని సమీకరించాలని తొలుత నిర్ణయించుకున్న ఆ కంపెనీ.. తర్వాత ప్రణాళికను ఉపసంహరించుకుందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు తెలిపారు. ఇటీవల రూ.20 వేల కోట్ల విలువైన ఎఫ్‌పిఒను కూడా ఉపసంహరించుకున్న నేపథ్యంలో ఈ బాండ్ల విక్రయ ప్రణాళికనూ కూడా నిలిపివేసినట్లు రిపోర్టులు వస్తున్నాయి.

అధిక అస్థిరతలపై నిఘా : సెబీ

స్టాక్ మార్కెట్లలోని పలు కీలక స్టాక్స్‌లో చోటు చేసుకుంటున్న అస్థిరతలపై నిఘా చర్యలు ఉన్నాయని సెబీ శనివారం తెలిపింది. అదానీ గ్రూపు కంపెనీల పేరు ఎత్తకుండా ఓ ప్రకటన చేసింది. స్టాక్ మార్కెట్ సమగ్రతను నిర్ధారించడానికి కట్టుబడి ఉన్నామని, వ్యక్తిగత షేర్లలో ఏదైనా అధిక అస్థిరతను పరిష్కరించడానికి అవసరమైన అన్ని నిఘా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొంది. గత వారంలో స్టాక్‌లలో అసాధారణ ధరల కదలికను గమనించినట్లు తెలిపింది. అదానీ వ్యవహారం నేపథ్యంలోనే సెబీ ఈ ప్రకటన చేసిందని అధికారులు పేర్కొంటున్నారు. అదానీ గ్రూపునకు చెందిన 10 లిస్టెడ్ కంపెనీలు కేవలం ఒక్క వారంలోనే అమ్మకాల ఒత్తిడితో దాదాపు రూ.9 లక్షల కోట్ల మార్కెట్ విలువను కోల్పోయిన విషయం తెలిసిందే.

సాక్షుల్ని సిఎస్ కారులో తీసుకెళ్తారా?

టిడిపి అధికార ప్రతినిధి జివి రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సిబిఐ కేసులో సాక్షులుగా ఉన్నవారిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి తన కారులో తీసుకెళ్లడం ఏమిటని టిడిపి అధికార ప్రతినిధి జివి రెడ్డి ప్రశ్నించారు. శనివారం జూమ్ యాప్ ద్వారా విలేకరులతో మాట్లాడారు. సిబిఐ విచారణ జరుగుతున్న ప్రాంతంలో ఆయనకు ఏం పని? సిఎస్ రంగ ప్రవేశం చేశారంటే దీని వెనుక పెద్దలు ఉన్నారనేది స్పష్టమవుతోందని వ్యాఖ్యానించారు. సిబిఐ అధికారులు రాష్ట్రానికొస్తే సిఎం జగన్ తన పర్యటనలు వాయిదాలు వేసుకుని హడావుడిగా ఢిల్లీకి వెళ్లారన్నారు. వివేకానందరెడ్డి హత్య జరిగినప్పటి నుంచి జగన్ కుటుంబ సభ్యుల తీరు అనుమానాస్పదంగా ఉందని అన్నారు. సొంత బాబాయి హత్య కేసును నాలుగేళ్ల నుంచి జగన్ ఎందుకు తేల్చలేకపోయారని ప్రశ్నించారు.

నేడు హైదరాబాద్‌లో దేశవ్యాప్త ఆర్‌టిసి నాయకుల సమావేశం

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

కేంద్ర ప్రభుత్వ విధానాలతో దేశవ్యాప్తంగా ఆర్‌టిసిలు ఎదుర్కొంటొన్న సవాళ్లు, పరిష్కారాలు, కార్మిక సంఘాలు అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో దేశవ్యాప్త ఆర్‌టిసి కార్మిక సంఘాల నాయకుల సమావేశం ఆదివారం జరగనుంది. దాదాపు 80 మంది ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరు కానున్నట్టు టిఎస్‌ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యుఎఫ్) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, విఎస్ రావు తెలిపారు. ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్), ఎస్‌డబ్ల్యుఎఫ్ సంయుక్తంగా ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నాయి. జమ్మూ కాశ్మీర్ సహా దేశంలోని పలు రాష్ట్రాల నుంచి ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ అనుబంధ ఆర్‌టిసి సంఘాల నాయకులు పాల్గొంటారు. ముఖ్య అతిథులుగా ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ అధ్యక్షులు నేపాల్‌దేవ్ భట్టాచార్య, ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య, ఎస్‌టియు సెక్టార్ కన్వీనర్ ఆర్ముగ నాయనార్ హాజరు కానున్నారు. ఆర్‌టిసి పరిరక్షణకు నిర్వహిస్తున్న ఈ సమావేశం కార్మికోద్యమ చరిత్రలో మైలురాయిగా నిలిచి భవిష్యత్తు పోరాటాలకు దిశానిర్దేశం చేస్తుందని ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు తెలిపారు.

సిబిఐని కలిసిన ఎర్రగంగిరెడ్డి

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

మాజీ మంత్రి వైఎస్.వివేకానందరెడ్డి హత్య కేసులో ఎ-1 నిందితుడైన ఎర్రగంగిరెడ్డి శనివారం సిబిఐ అధికారులను కలిశారు. కడప సెంట్రల్ జైలు క్వార్టర్స్‌లో ఉన్న సిబిఐ అధికారులను ఎర్రగంగిరెడ్డి కలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సిబిఐ తనను పిలవలేదని, తానే వచ్చి మాట్లాడి వెళున్నానని చెప్పారు. ఈ నెల 10న కోర్టుకు హాజరవుతున్న నేపథ్యంలో సిబిఐ అధికారులను ఆయన కలిసి వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. జనవరి 28న కడప ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డిని విచారణకు పిలిచినప్పటి నుంచి సిబిఐ అధికారులు కడప, పులివెందుల్లో పలు ప్రాంతాలను పరిశీలిస్తుండడం తెలిసిందే.

టిడిపి ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా చిరంజీవి రావు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

చిరంజీవిరావును అభినందిస్తున్న అచ్చెన్నాయుడు

ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థిగా అనకాపల్లి జిల్లా చోడవరం నియోజవర్గం రావికమతం మండలం దొండపూడి గ్రామానికి చెందిన డాక్టర్ వేపాడ చిరంజీవి రావును ఎంపిక చేశారు. ఈ విషయాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు శనివారం విశాఖపట్నంలోని పార్టీ కార్యాలయంలో ప్రకటించారు. పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ మార్పు చేసినట్లు తెలిపారు. కొద్ది నెలల కిందట భీమిలి నియోజవర్గానికి చెందిన గాడు చిన్ని కుమారి లక్ష్మిని టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా ఆమె అంగీకారంతోనే ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ వేపాడ చిరంజీవిరావును ప్రకటించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉత్తరాదికి జీస్క్వేర్ హౌసింగ్ విస్తరణ

G SQUARE GROUP
YOUR PLOT. YOUR HOME. YOUR WAY.

హైదరాబాద్ : రియల్ ఎస్టేట్, నిర్మాణ కంపెనీ జీస్క్వేర్ హౌసింగ్ ఉత్తర భారతదేశానికి విస్తరించినట్లు ప్రకటించింది. ఇటీవల ఆ సంస్థ హైదరాబాద్, మైసూరులలో కార్యకలపాలు ప్రారంభించింది. గత మూడు నెలల కాలంలో 10 నూతన ప్రాజెక్టులను ఆవిష్కరించినట్లు పేర్కొంది. వీటిలో కర్నాటకలో ఓ ప్రాజెక్టు విలువ రూ.1000 కోట్లు, హైదరాబాద్‌లో రూ.2500 కోట్లతో ఏర్పాటు చేస్తోన్నట్లు పేర్కొంది. త్వరలోనే పూణె, జైపూర్‌లలో సైతం విస్తరించేందుకు ప్రణాళికలను రూపొందించిట్లు జీస్క్వేర్ హౌసింగ్ సిఇఒ ఈశ్వర్ ఎన్ వెల్లడించారు. తమిళనాడు, కర్నాటక, తెలంగాణా మార్కెట్‌లలో తాము అద్భుతమైన ప్రదర్శన కొనసాగించామన్నారు. త్వరలోనే ఉత్తర భారతదేశంలో కూడా కార్యకలాపాలు విస్తరించనున్నామన్నారు.

నైకా నుంచి 'జెంటిల్‌మెన్స్ క్రూ' ఉత్పత్తులు

న్యూఢిల్లీ : మహిళలకు సంబంధించిన ప్రీమియం కాస్మోటిక్స్ ఉత్పత్తుల్లో గుర్తింపు పొందిన నైకా కొత్తగా జెంటిల్‌మెన్స్ క్రూ బ్రాండ్‌తో పురుషుల ఉత్పత్తుల్లోకి ప్రవేశించినట్లు తెలిపింది. పురుషుల కోసం విస్తృత శ్రేణిలో ప్రతి రోజూ అవసరమైన డియోడరెంట్లు, బియర్డ్ కేర్, హెయిర్‌స్టైలింగ్ శ్రేణితో విడుదల చేసినట్లు పేర్కొంది. 48 గంటల పాటు యాక్టివ్‌గా ఉండే మూడు అహ్లాదకరమైన డియోడరెంట్స్‌ను ఆవిష్కరించినట్లు తెలిపింది.

డాక్టర్ రెడ్డీస్ చైర్మన్ సతీష్ రెడ్డికి ఐసిటి ఫెలోషిప్

హైదరాబాద్ : డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ చైర్మన్ సతీశ్ రెడ్డికి ప్రతిష్టాత్మక డాక్టర్ అంజిరెడ్డి మెమోరియల్ తొలి ఫెలోషిప్ దక్కింది. ముంబయిలోని ఇన్స్‌ట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐసిటి) దీన్ని ఏర్పాటు చేసింది. బయోథెరప్యుటిక్స్, భారత ఫార్మా పరిశ్రమ అభివృద్ధికి కృషి చేసిన పారిశ్రామికవేత్తలకు దీన్ని అందిస్తారు. గోవాలో జరిగిన ఐసిటి నాలుగవ బయోసిమిలర్ వర్క్‌షాప్‌లో దీన్ని సతీశ్ రెడ్డికి అందజేశారు. డాక్టర్ రెడ్డీస్ వ్యవస్థాపకుడు కె అంజిరెడ్డి ఐసిటి పూర్వ విద్యార్థి కావడం విశేషం. ఆయన పేరుతో ఏర్పాటు చేసిన ఫెలోషిప్ ముందుగా సతీశ్‌రెడ్డికి అందజేశారు.

ఎస్‌బిఐ లైఫ్ కొత్త క్యాంపెయిన్

హైదరాబాద్ : ప్రయివేటు బీమా కంపెనీ ఎస్‌బిఐ లైఫ్ 'కలలు కంటే నిజం చేసుకోండి' పేరుతో కొత్త ప్రచార క్యాంపెయిన్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపింది. ప్రతీ ఒక్కరూ తమ కలలను నెరవేర్చుకునే ప్రాముఖ్యతను ఇది నొక్కి చెబుతుందని ఆ సంస్థ పేర్కొంది. "ఎస్‌బిఐ లైఫ్ ఎల్లప్పుడూ వినియోగదారుల మారుతున్న అవసరాలను అర్థం చేసుకోవడానికి చాలా ఆసక్తితో ఉంటుంది. కొత్త క్యాంపెఇయన్ వినియోగదారులకు ప్రేరణను ఇస్తోంది." అని ఎస్‌బిఐ లైఫ్ కార్పొరేట్ కమ్యూనికేషన్, సిఎస్ఆర్ బ్రాండ్ చీఫ్ రవీంద్ర శర్మ పేర్కొన్నారు.

సంపాదకీయం

వివక్షను ఓడించాలి!

'150 ఏళ్ల కిందట అయితే సతీ సహగమన ఆచారం మేరకు నేను కూడా నా భర్త చితిని ఎక్కాల్సి వచ్చుండేది' అన్నారు తొలి భారతీయ మహిళా ఇంజనీరు అయ్యలసోమయాజుల లలిత. 1964లో జరిగిన మొదటి 'విమెన్ ఇంజనీర్స్ సొసైటీ' సమావేశంలో ఆమె ఈ మాట అన్నారు. ఈ మాటలో 'హమ్మయ్య... నేను ఆ కాలంలో లేను కాబట్టి బతికిపోయా' అన్న భావన వుంది. ఈ సమావేశం జరిగి... సుమారు అరవై ఏళ్లు. 'ఆకాశంలో సగం... అవనిలో సగం... అంతరిక్షంలో సగం' అన్న ఆకాంక్ష అవకాశాలలో శూన్యంగా మారింది. జనాభాలో సగభాగంగా వున్న వారి కంఠశోష... నినాదాలకే పరిమితమైంది. మగ పిల్లలకు పుట్టినరోజునాడు కార్లు, రోబో బొమ్మలు, భవన నిర్మాణ సెట్స్ బహుమతి ఇస్తే...ఆడపిల్లలకు మాత్రం పుట్టిన రోజునాడు వంటపాత్రల సెట్స్, బుట్టబొమ్మలు వంటివి ఇస్తుంటారు. మనకు తెలియకుండానే మనలో అంతర్లీనంగా లింగ వివక్ష ప్రవహిస్తూనే వున్నది. అంతరిక్షానికి వెళ్లినా... పాలించే సత్తా వున్నా... వంటగది వారసత్వం మాత్రం నత్త నెత్తి మీది గూడులా వెన్నంటే వస్తోంది. 'సిపాయినై తుపాకి చేతపట్టి/ దేశరక్షణకు సమిధను కావాలని వుంది/ ఆకాశంలోని నక్షత్రాలను నేలకు దింపి/ చీకటి బతుకుల్లో వెలుగులు నింపాలని వుంది' అంటారు డాక్టర్ వాసా ప్రభావతి.

సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్ మరియు మ్యాథమెటిక్స్ (స్టెమ్) రంగాలు జాతీయ ఆర్థిక వ్యవస్థలకు కీలకమైనవైనప్పటికీ, ఇప్పటివరకు చాలా దేశాలు, వాటి అభివృద్ధితో సమానంగా 'స్టెమ్'లో లింగ సమానత్వాన్ని సాధించలేకపోయాయి. ఐరాస నివేదిక ప్రకారం.. భారత్‌లోని స్టెమ్ నిపుణుల్లో కేవలం 14 శాతం మాత్రమే మహిళలు వుంటే, వైజ్ఞానిక పరిశోధనా రంగంలో ప్రపంచ వ్యాపితంగా మహిళలు 30 శాతం కంటే తక్కువగా ఉన్నారు. ఇస్రో వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలో కూడా మహిళలు 8 శాతానికి మించి లేరు. ఇక అటువంటి సంస్థలకు నేతృత్వం వహించే డైరెక్టర్లుగా, ఛైర్‌పర్సన్స్‌గా మహిళలను ఊహించలగమా? పురస్కారాలు, ప్రోత్సాహాల విషయంలో కూడా మహిళల పట్ల చిన్నచూపే. సైన్స్ నోబెల్ బహుమతి గెలుచుకున్నవారిలో పట్టుమని 20మంది కూడా మహిళలు లేరు. ప్రతిష్ఠాత్మకమైన సైన్సు అకాడమీ ఫెలోషిప్పుల్లో సైన్సును వృత్తిగా ఎంచుకుని దీటైన పరిశోధనలు చేస్తున్న మహిళా శాస్త్రవేత్తలు వున్నప్పటికీ వారు గుర్తింపునకు నోచుకోవడంలేదు. స్త్రీ-పురుషుల మధ్య సమానత్వం 2030 నాటికి సాధించాలనే లక్ష్యాన్ని భారత్ చేరుకునే అవకాశం లేదని ఐరాస మహిళల విభాగం యూఎన్ విమెన్ తాజాగా అంచనా వేసింది. పరిస్థితులు ఇప్పటిలాగే కొనసాగితే మహిళలకు వ్యతిరేకంగా చట్టాల్లో కనిపిస్తున్న వివక్షను తొలగించడానికి, సమానత్వాన్ని సాధించడానికి 268 ఏళ్లు పడుతుందని 'యూఎన్ విమెన్' తాజా నివేదిక వెల్లడించింది.

శాస్త్ర సాంకేతిక రంగాల్లో లింగ వివక్ష తొలగించాల్సిన అవసరం ఉంది. అవకాశం ఇవ్వాలేగాని తాము ఎవ్వరికీ తీసిపోరని, కృషిలో, మేధస్సులో అగ్రగామిగా నిలుస్తారని- ఎన్ని ఒడుదుడుకులు ఎదురైనా ముందుకు నడిచి విజయాలు సాధించిన మహిళా శాస్త్రవేత్తల జీవితాలు మనకు చెబుతున్నాయి. స్త్రీలకు వైజ్ఞానిక రంగ అవసరం ఎంత వుందో... అంతకంటే ఎక్కువగా వైజ్ఞానిక రంగానికి వారి అవసరం ఉంది. ప్రపంచంలో సగభాగం వున్న మహిళలు, బాలికలకు సమాన ప్రాతినిధ్యం లేకుండా సైన్సే కాదు... ఏ రంగమూ పురోగమించలేదు. స్త్రీ పురుష సమానత్వం సమాజంలో వారి హక్కు. 'విద్య నేర్చిన వివేకవతినై/ అసెంబ్లీ పార్లమెంటుల్లో అడుగుపెట్టి/ చట్టాలను సవరించి అన్యాయాన్ని ఉరితీసి/ దేశంలో కొత్త సంస్కారం విరజిమ్మాలని వుంది' అంటారు ఓ రచయిత్రి. కోవిడ్‌తో పాటు క్లిష్టమైన వాతావరణ సంక్షోభంతో ప్రపంచం పోరాడుతూనే వుంది. ఈ సమయంలో మహిళలు, బాలికల సమాన భాగస్వామ్యం, నాయకత్వం చాలా అవసరం. అందులో భాగంగానే ఫిబ్రవరి 11ను 'సైన్స్‌లో మహిళలు, బాలికల అంతర్జాతీయ దినోత్సవం' నిర్వహిస్తున్నారు. అయ్యలసోమయాజుల లలిత తెగువ, ధైర్యం నేటి మహిళకు స్ఫూర్తి పథం కావాలి. పరిశోధనలు, ఆవిష్కరణల్లో మహిళల సహకారాన్ని గుర్తించి మూస పద్ధతులను పగులగొట్టి, సైన్స్‌లో మహిళలు, బాలికల పట్ల వివక్షను ఓడించాలి.

మహనీయుల మాట



సమాజ పరివర్తనకు, దారిద్ర్య నిర్మూలనకు, ఆకలిని అంతం చేయడానికి ఒక విప్లవాత్మక సాధనం విద్య. మనిషి వ్యక్తిత్వ వికాసం, వ్యక్తి సామర్థ్యాలను పెంచే సాధనం విద్య.

- పాలో ఫ్రీరీ,
బ్రెజిల్ విద్యావేత్త.

ప్రస్తుతం

త్రిపుర ఎన్నికలపై దేశం దృష్టి

తెలకపల్లి రవి

2018 ఎన్నికల్లో ఇక్కడ వామపక్షాలు ఓడిపోయినా ఓటింగు శాతం కాపాడుకున్నాయి. సిపిఎం14 స్థానాలు తెచ్చుకోగా... కాంగ్రెస్ 1, తృణమూల్ సున్నా దగ్గరే ఆగిపోయాయి. త్రిపురలో ఇప్పటికీ సిపిఎం పెద్ద శక్తిగా వుంది. మాణిక్ సర్కార్ పట్ల ప్రజాభిమానం వుంది. నిరుద్యోగం, పనుల లేమి, ధరల పెరుగుదల అసలే వెనకబడిన రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్నది. పైగా హత్యలు, దాడులు, విధ్వంసాలపై 700 పైగా కేసులు నమోదు కావడం పరిస్థితిని తెల్పుతుంది. బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ ట్రబుల్ ఇంజన్‌గా మారింది. బిజెపిని గద్దె దింపాలంటే ప్రతిపక్షాల మధ్య అవగాహన తప్పనిసరి అని కాంగ్రెస్ గుర్తించాల్సి వచ్చింది.

ఈ నెల 16న శాసనసభ ఎన్నికలు జరిగే రాష్ట్రాలలో త్రిపుర ఒక ప్రత్యేకత సంతరించుకుంది. ఒక్కసారి మినహా 1978 నుంచి 2018 వరకూ అవిచ్ఛిన్నంగా పాలించిన వామపక్ష కూటమి గత ఎన్నికల్లోనే అధికారం కోల్పోయింది. గతంలో 1988లో కేంద్ర కాంగ్రెస్ చేసినదాన్ని మించి 2018 ఎన్నికల్లోనూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వ నిర్బంధకాండ అందుకు కారణమైంది. కేంద్రం కుటిల రాజకీయాలు, రాజకీయ కక్ష సాధింపు, అన్నిటికీ మించి అధికార దుర్వినియోగం అన్నీ కలసి ఆదర్శ ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్న మాణిక్ సర్కార్ ప్రభుత్వం దిగిపోవడానికి కారణమైనాయి. విప్లవకుమార్ దేవ్ అధికారం చేపట్టిన మరుసటి రోజు నుంచి సిపిఎం కార్యకర్తలపై కార్యాలయాలపై దాడులు నిత్యకృత్యమైనాయి. మరీ ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో హద్దూ ఆపులేని దౌర్జన్యాలు, హత్యాకాండ తాండవించింది. ఈ నిరంకుశత్వం చివరకు బిజెపినీ అంతర్గతంగా దెబ్బతీసింది. విప్లవ దేవ్ ఏకపక్ష పోకడలు ఆ పార్టీలోనూ విమర్శకు గురైనాయి. 2022 మే లో విప్లవ దేవ్‌ను మార్చి ఆ స్థానంలో మాణిక్ సాహా ను ప్రతిష్ఠించడం ద్వారా కేంద్ర నాయకత్వం ప్రజల్లో వ్యతిరేకతను చల్లార్చేందుకు విఫలయత్నం చేసింది. అదేమీ జరక్కపోగా తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొనడానికి ఢిల్లీ నేతలు దిగివచ్చి ప్రచారం నెత్తిన వేసుకున్నారు. ఈ చిన్న రాష్ట్రంలో సభలకు ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షా, అధ్యక్షుడు నడ్డా, అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ పదేపదే పర్యటించాల్సి వస్తున్నది. అయినా అనుమానంగానే వుండటంతో అలవాటైన హింసాకాండను మరింత ఉధృతం చేయడం అధికార పార్టీ అభద్రతకు అద్దం పడుతున్నది. టికెట్ల పంపిణీ, అభ్యర్థుల ఎంపిక కూడా సమస్యగానే తయారైంది. గతంలో అధికారానికి రావడానికి ప్రత్యేకంగా సహాయపడిన ఇండీజినియస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర (ఐపిఎఫ్‌టి-దేశీయ గిరిజన సంఘటన) పొత్తు కొనసాగించడమే గాక విలీనం చేసుకోవడానికీ తంటాలు పడింది. కానీ చివరకు వారి స్థానాలలో వారే పోటీ చేస్తున్నారు. అప్పట్లో వేర్పాటువాదంతో తిప్రలాండ్ పేరిట గిరిజన ప్రాంతాల విభజన కోసం ఈ పార్టీ ఉద్యమాలు నడిపి ఉద్రిక్తతకు కారణమైంది. ఈశాన్య ప్రాంతాల నేపథ్యం, విభజన సమస్యలు తెలిసినా బిజెపి నాయకత్వం కేవలం ఎన్నికల గెలుపుకోసం ఆ పార్టీని అక్కున చేర్చుకున్నది. ఇప్పుడు అదే తిప్రల్యాండ్ నినాదాన్ని కాంగ్రెస్ నుంచి బయటికి వచ్చిన మాజీ అధ్యక్షుడు ప్రద్యోత్ విక్రమ్ మాణిక్యదేవ్ వర్మ ఏర్పాటు చేసిన తిప్రామోతా పార్టీ తరపున ఈ నినాదం నెత్తికెత్తుకున్నారు. కేంద్రం పైకి నిరాకరించినప్పటికీ గతంలో ఐపిటిఎఫ్‌తో మైత్రి కారణంగా గట్టిగా వ్యతిరేకించడంలేదు. పైగా మాజీ ముఖ్యమంత్రి విప్లవకుమార్ దేవ్ ఈ కోర్కెలు బిజెపితో కలవకుండా సాధ్యం కావని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు.

సైద్ధాంతిక రాజకీయ దాడి

నిజం చెప్పాలంటే బిజెపి ఇంతగా కేంద్రీకరణ చేయడం వెనక లోతైన కారణాలున్నాయి. సైద్ధాంతికంగా, రాజకీయంగా తమకు అతి ప్రధాన ప్రత్యర్థులుగా వున్న సిపిఎం, వామపక్షాలను దెబ్బతీయాలన్నదే గతంలోనూ ఇప్పుడూ దాని ఏకైక సూత్రం. మాకు ఒక కార్పొరేటర్ కూడా లేని త్రిపురలో అన్నేళ్ల పాటు పాలించిన వామపక్షాలను ఓడించామని వారు ప్రతిసారీ ప్రతిచోటా టముకు వేసుకుంటారు. అందుకు అనుసరించిన అప్రజాస్వామిక పోకడలను గురించి చెప్పరు.

నిజానికి ఇది కేంద్రాన్ని పాలించే పార్టీగా బిజెపి బాధ్యతా రాహిత్యం కూడా. నిరంతర అశాంతితో రాజకీయ అస్థిరతతో అతలాకుతలమవుతున్న ఈశాన్య భారతంలో ఒకే ఒక సుస్థిర ద్వీపంగా ప్రత్యామ్నాయ దీపంగా వెలుగొందిన రాష్ట్రం త్రిపుర. బాగా వెనకబడిన గిరిజన ప్రధానమైన ఆ రాష్ట్రంలో ప్రజానుకూల విధానాలతో విజయపరంపరతో పురోగమించింది. దేశానికే ఆదర్శమైన నిరాడంబర ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్న నేత మాణిక్ సర్కార్. ఆ ప్రభుత్వాన్ని, రాష్ట్రాన్ని బలోపేతం చేసి సున్నితమైన ఈశాన్య సరిహద్దుల్లో శాంతిసామరస్యాలకు దోహదం చేయడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత. నరేంద్రమోడీ ప్రధాని బాధ్యతలు చేపట్టిన కొత్తలోనైతే మీ ఒక్క రాష్ట్రమే ఎలా శాంతియుతంగా వుండగలుగుతున్నదని మాణిక్ సర్కార్‌ను వాకబు చేశారు కూడా! కాని కేంద్రంలోని బిజెపి, దాని ప్రత్యక్ష పరోక్ష రాజకీయ నేస్తాలు త్రిపురను ఎలాగైనా వశం చేసుకోవాలని రకరకాల విచ్ఛిన్న శక్తులకు పాలుపోసి పెంచుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ మరోసారి విజయం సాధించడం ఈ తరహా కుట్రలు కుత్సితాలు పెరగడానికి దారితీసింది, ఈ విచ్ఛిన్నకర ప్రయత్నాలు రాజకీయ కుట్రలూ రెండు స్థాయిల్లో సాగాయి. మొదటిది సంప్రదాయికంగా ఈశాన్య భారతంలో సమస్యగా వున్న గిరిజన గిరిజనేతర ఐక్యతకు చిచ్చుపెట్టడం. రెండు బిజెపి వెనక వుండి తృణమూల్ కాంగ్రెస్‌ను ఎగదోసి వామపక్ష ప్రభుత్వాన్ని దెబ్బతీయడం. వామపక్షాలను దించే ఏకైక లక్ష్యంతో రాజధాని అగర్తలాలో తిప్రీలాండ్ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకై ఆందోళన పేరిట జరిగిన అరాచకం అందులో భాగమే. వాస్తవానికి 1980లో నృపేన్ చక్రవర్తి నాయకత్వంలో రెండవసారి వామపక్ష సంఘటన అధికారం చేపట్టినప్పుడే త్రిపుర ఉపజాతి సమితి, ఆమ్రబెంగాలి అనే దురభిమాన సంస్థ, హింసాత్మక శక్తి ఆనంద్‌మార్గ్ దారుణ కల్లోలం సృష్టించాయి. భారీ ప్రాణ ధన నష్టం జరిగింది. అప్పటినుంచి వామపక్ష ప్రభుత్వం మరింత అప్రమత్తతతో గిరిజన గిరిజనేతర ఐక్యతను కాపాడుకుంటూ వస్తున్నది. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి గిరిజన స్వయం పాలక మండళ్లను దేశంలోనే ఆదర్శంగా ఏర్పాటు చేసింది. ఈశాన్య భారతంలో త్రిపుర ఒక భిన్నమైన ఉదాహరణగా నిలవడానికి ఇదే కారణం. ఈ ప్రశాంతతనే భగ్నం చేయడానికి సిద్ధం కావడం ప్రధాన పాలకపార్టీల దివాళాకోరు తనం.

బెంగాల్‌లో రెండవసారి విజయం సాధించడం టిఎంసి పార్టీకి అధినేత మమతా బెనర్జీకి విస్తరణ దాహం పెంచింది. బిజెపి మాతృసంస్థ ఆరెస్సెస్ ప్రత్యేకంగా కొందరిని ఈ రాష్ట్రానికి కేటాయించి పంపించింది.తమకు అలవాటైన సైనిక విద్యల శిక్షణ నిస్తూ వారు స్థానికంగా వున్న మతసామరస్య వాతావరణం దెబ్బ తినడానికి ఉద్రిక్తత పెరగడానికి కారకులవుతున్నారు. అధికారంలోకి వచ్చాక మరీ చెలరేగిపోయారు. ఇటీవలనే మాజీ ముఖ్యమంత్రి మాణిక్‌సర్కార్ హైదరాబాద్ పర్యటన సందర్భంలో రాబోయే ఎన్నికల పరిస్థితిని గురించి ఈ వ్యాసకర్త ప్రశ్నించినపుడు ఎన్నికలలో ప్రజలను ఓటు వేయనిస్తే గెలుస్తామని ఒక్క ముక్కలో జవాబిచ్చారు. అంటే ఇప్పుడు ఎన్నికలు జరిగే ఇతర రాష్ట్రాలకూ త్రిపుర పరిస్థితికి పోలికే లేదు. అందుకే డెబ్బై ఏళు పైబడిన వయసులోనూ మాణిక్ సర్కార్ స్వయంగా దాడులకు గురైన ప్రాంతాలలో పర్యటిస్తూ బాధిత కార్యకర్తల కుటుంబాలకూ సిపిఎం మద్దతుదారులకు భరోసా కల్పించేందుకు కృషి చేయవలసి వచ్చింది.

ఎన్నికల దృశ్యం, సర్దుబాట్లు

2018 ఎన్నికల్లో ఇక్కడ వామపక్షాలు ఓడిపోయినా ఓటింగు శాతం కాపాడుకున్నాయి. సిపిఎం 14 స్థానాలు తెచ్చుకోగా...కాంగ్రెస్ 1, తృణమూల్ సున్నా దగ్గరే ఆగిపోయాయి. త్రిపురలో ఇప్పటికీ సిపిఎం పెద్దశక్తిగా వుంది. మాణిక్ సర్కార్ పట్ల ప్రజాభిమానం వుంది. నిరుద్యోగం, పనుల లేమి, ధరల పెరుగుదల అసలే వెనకబడిన రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్నది. పైగా హత్యలు, దాడులు, విధ్వంసాలపై 700 పైగా కేసులు నమోదు కావడం పరిస్థితిని తెల్పుతుంది. బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ ట్రబుల్ ఇంజన్‌గా మారింది. బిజెపిని గద్దె దింపాలంటే ప్రతిపక్షాల మధ్య అవగాహన తప్పనిసరి అని కాంగ్రెస్ గుర్తించాల్సి వచ్చింది. రాష్ట్ర వ్యవహారాల పరిశీలకుడైన అజయ్ వర్మ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జితేంద్ర చౌదరి చర్చలు జరిపి ఆ మేరకు అవగాహన ప్రకటించారు. ఫ్రంట్ 47 చోట్ల, కాంగ్రెస్ 13 చోట్ల పోటీ చేయాలని నిర్ణయానికి వచ్చాయి, అయితే కాంగ్రెస్ అభ్యర్థులు 17 చోట్ల పోటీ పెట్టడంతో సమస్య ఎదురైంది. వామపక్ష ఫ్రంట్‌లో సిపిఎం 43, భాగస్వాములుగా వున్న సిపిఐ, ఆరెస్పీ, ఫార్వర్డ్‌బ్లాక్‌లు తలొకటి చొప్పున పోటీ చేస్తున్నాయి. ఒక స్థానంలో పౌరహక్కుల కార్యకర్త, స్వతంత్ర అభ్యర్థికి మద్దతునిస్తున్నాయి. 24 మంది కొత్త అభ్యర్థులు వామపక్షాల తరపున రంగంలో వున్నారు. అయినా ఇరు పక్షాలూ చివరకు ఒప్పందం కుదురుతుందనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. బిజెపి ఇప్పుడుకూడా గిరిజన ప్రాంతాలలో విచ్ఛిన్నకర శక్తులపైన ఆశపెట్టుకున్నది. గతంలో అక్కడి 18 స్థానాల్లో బిజెపి 16 తెచ్చుకుంటే ఒకటి సిపిఎంకు దక్కింది. తర్వాత ఐపిటిఎఫ్ దూరమైనా ఈ ఏడాది మొదట్లో మృతి చెందిన ఆ పార్టీ వ్యవస్థాపకుడు ఎన్.సి.దేవ్ వర్మకు మరణానంతరం పద్మశ్రీ ప్రకటించి, మళ్లీ ఆ పార్టీని చేరువ చేసుకుంది. అప్పట్లో ఎనిమిది పోటీ చేసిన ఐపిటిఎఫ్‌కు ఇప్పుడు అయిదే కేటాయించింది. ఈ ఇరువురికీ కలసి 2018 ఎన్నికల్లో 33 చోట్ల యాభై శాతం పైన ఓట్లు పడ్డాయి గనక తమకు మేలు జరుగుతుందని బిజెపి వర్గాలు వాదిస్తున్నాయి. కానీ కాంగ్రెస్‌తో అవగాహన వల్ల ఈ పరిస్థితి మారుతుందన్నది విశ్లేషకుల మాట.

వామపక్షాల ప్రణాళిక

అయిదేళ్ల ప్రజావ్యతిరేక పాలన కారణంగానూ బిజెపి వ్యతిరేక ఓట్ల చీలిక నివారణ ఫలితంగానూ తాము బిజెపిని ఓడిస్తామని వామపక్షాలు, కాంగ్రెస్ చెబుతున్నాయి. సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరితో సహా సిపిఎం నాయకులు విస్తృతంగా పర్యటిస్తున్నారు. వామపక్ష ఫ్రంట్ ప్రణాళిక కూడా విడుదల చేసింది. అయిదేళ్లలో 2.5 లక్షల మందికి ఉద్యోగాలు, సిపిఎస్ రద్దు, కుటుంబానికి యాభై యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్, భూమి లేని పేదలకు భూవసతి కల్పిస్తామనీ, కొత్తగా విద్యాసంస్థల ప్రైవేటీకరణ ఆపుతామనీ వాగ్దానం చేసింది. బిజెపి హయాంలో ఉద్యోగాలు కోల్పోయిన వారిని తిరిగి తీసుకుంటామనీ. రాజ్యాంగ సవరణకోసం పోరాడ్డం ద్వారా గిరిజన స్వయంపాలక మండళ్లకు అత్యధిక అధికారాలు సాధిస్తామని ప్రకటించారు. ప్రజాస్వామ్య హక్కుల పునరుద్ధరణ, మీడియాకు రక్షణ, లౌకిక విలువలకు నిబద్ధత కూడా ప్రణాళిక ప్రముఖంగా ప్రస్తావించింది. త్రిపురలో బిజెపి ప్రభుత్వం పెంచిన విద్వేషం, విధ్వంసకాండలకు స్వస్తి చెప్పడానికే తాము అవగాహనకు వచ్చామని సిపిఎం కార్యదర్శి జితేంద్ర చౌదరి, పిసిసి అధ్యక్షుడు వీర్‌జిత్ సిన్హా ఒక ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. ఇరుగు పొరుగు ఇళ్లలో వారికి విభేదాలున్నా ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే ఉభయులకూ ముప్పు గనక తాము అవగాహన కుదర్చుకున్నామని ఉభయ పార్టీల నేతలు ప్రకటించారు. సోమవారం ఉపసంహరణలకు చివరి రోజు గనక ఆ తర్వాతనే తుది చిత్రం అర్థమవుతుంది. ఏమైనా హోరాహోరీ పోటీ అనివార్యం. మార్చి రెండున ఫలితాలు వెలువడతాయి. ★

విశ్లేషణ

'అప్పర్ భద్ర'తో రాయలసీమకు ముప్పు!

వి. రాంభూపాల్



ఈ ప్రాజెక్టు ద్వారా మొదటి దశలో 17.4 టిఎంసీలు, రెండవ దశలో 29.9 టిఎంసీల నీటిని కర్ణాటక...తుంగభద్ర డ్యామ్ లోకి రాకుండా తోడేసుకుంటుంది. ఆ మేరకు దిగువనున్న హెచ్‌ఎల్‌సి, ఎల్‌ఎల్‌సి, పోతిరెడ్డిపాడు, రాజోలి బండ డైవర్షన్ స్కీమ్ కింద వున్న ఆయకట్టు పూర్తిగా నష్టపోతుందని ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు తీవ్ర అభ్యంతరాలు పెట్టాయి. చట్టాల మీద, ప్రజాస్వామ్య వ్యవస్థ మీద ఏమాత్రం గౌరవం లేని బిజెపి ఏకపక్షంగా 'అప్పర్ భద్ర' నిర్మాణానికి సిద్ధమైంది. ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక కర్ణాటక లోని కరువు ప్రాంతాలను అభివృద్ధి చేయడం కంటే ఈ ప్రాజెక్టు గురించి నాలుగు జిల్లాల్లో ప్రచారం చేసుకొని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి లబ్ధి పొందడమే ప్రధాన అంశంగా వుంది.

కర్ణాటకలో నిర్మిస్తున్న అప్పర్ భద్ర ప్రాజెక్టుకు కేంద్ర బడ్జెట్‌లో రూ.5,300 కోట్లు కేటాయించడం రాయలసీమ నీటి వనరులకు తీవ్ర ప్రమాదంగా మారింది. కర్ణాటకలో త్వరలో జరగనున్న ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు రెండు రాష్ట్రాల్లోని కరువు ప్రాంతాల ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించడానికి బిజెపి సిద్ధమైంది. మతాల మధ్య, ప్రాంతాల మధ్య నిరంతరం ఘర్షణలు రాజేసి అందులోంచి అధికార పీఠాన్ని దక్కించుకోవడమే బిజెపి, దాని మాతృసంస్థ ఆర్‌ఎస్‌ఎస్ రాజకీయ విధానం. నిత్యం కరువులకు గురవుతున్న రాయలసీమ జిల్లా ప్రజలకు కొంత మేరకైనా సాగు, తాగు నీరు అందించే తుంగభద్ర ప్రాజెక్టు పైన నిర్మించే 'అప్పర్ భద్ర' వల్ల రాయలసీమ ఎడారిగా మారనున్నది. కర్ణాటకలో గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన బిజెపి దొడ్డిదారిన అధికారాన్ని చేజిక్కించుకుంది. రానున్న ఎన్నికల్లో గెలవడం కోసం రాయలసీమను బలిపెట్టడానికి సిద్ధమై అప్పర్ భద్ర ప్రాజెక్టు పనులు వేగవంతం చేస్తున్నది. రాయలసీమ డిక్లరేషన్ అంటూ హడావుడి చేసిన ఆంధ్ర బిజెపి నాయకులు మౌన ముద్రలో వున్నారు. మన రాష్ట్ర నీటి వాటాను, ప్రభుత్వ అభ్యంతరాలను ఏ మాత్రం ఖాతరు చేయకుండా 'అప్పర్ భద్ర'కు అనుమతులు, నిధులు ఇస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వ నిరంకుశ చర్యలపై పోరాడాల్సిన వైసిపి, టిడిపి తక్షణ రాజకీయ ప్రయోజనాల కోసం తాపత్రయ పడుతున్నాయి. 'ప్రశ్నిస్తా' అంటూ ప్రసంగించే జనసేన నాయకులు 'అప్పర్ భద్ర' పై ఎందుకని ప్రశ్నించరు? రాయలసీమ ఏమైతేనేమి! బిజెపితో దోస్తీ చెడకుండా వుంటే మహాభాగ్యం అని ఈ పార్టీలు అనుకుంటున్నాయా?

తుంగభద్ర డ్యామ్ నిర్మాణం

అనంతపురం, కర్నూలు, కడప జిల్లాలకు తుంగభద్ర నుండి వచ్చే నీరే ప్రధాన సాగునీటి వనరు. స్వాతంత్ర్యానికి పూర్వం రాయలసీమ ప్రాంతాన్ని నైజాం నవాబులు బ్రిటీష్ వారికి దత్తత ఇచ్చారు. అందుకే ఈ ప్రాంతాన్ని దత్తమండలాలు అంటారు. ఈ దత్త మండలాలను బ్రిటీష్ అధికారులు పీల్చి పిప్పి చేశారు. అందువల్ల నిత్యం కరువు కాటకాలతో లక్షల మంది ఆకలి చావులకు గురయ్యారు. చరిత్రలో ప్రసిద్ధికెక్కిన డొక్కల కరువు తర్వాత రాయలనాటి చెరువుల మరమ్మతులతో పాటు, కొత్త సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని చేపట్టారు. అందులో భాగంగా తుంగభద్రా నది మీద కర్ణాటక లోని బళ్ళారి జిల్లా హోస్పెట్ వద్ద 1943లో తుంగభద్ర డ్యామ్ నిర్మాణం చేపట్టి 1953లో పూర్తిచేశారు. ఇది కర్ణాటక-ఆంధ్ర రాష్ట్రాల ఉమ్మడి ప్రాజెక్టుగా నిర్మించబడింది. డ్యామ్ నిర్మించిననాటికి నీటి నిల్వ సామర్థ్యం 133 టిఎంసీలు. పూడిక కారణంగా ప్రస్తుతం సుమారు 100 టిఎంసీల నిల్వ సామర్థ్యం మాత్రమే వుంది. ఆంధ్రప్రదేశ్‌కు 72 టిఎంసీలు, తెలంగాణకు 6.51 టిఎంసీలు, కర్ణాటకకు 151.49 టిఎంసీల నీటిని కేటాయించారు. ఈ కేటాయింపుల నీటిని సంపూర్ణంగా వినియోగించుకోవాలంటే సంవత్సరానికి రెండు పర్యాయాలు డ్యామ్ నిండాలి. భద్రా నదిలో వచ్చే వరదల వల్ల అత్యధిక సంవత్సరాలు డ్యామ్ నిండుతుంది.

రాయలసీమకు ప్రధాన నీటి వనరు తుంగభద్ర డ్యామ్

ఆంధ్రప్రదేశ్ కు కేటాయించిన నీటిని తుంగభద్ర ఎగువ, దిగువ కాలువలు, కె.సి.కెనాల్ ద్వారా వినియోగించుకుంటున్నాము. ఎగువ కాలువ కింద సాగు కావలసిన మొత్తం ఆయకట్టు సుమారు 3 లక్షల ఎకరాలు. అందులో దుర్భిక్ష ప్రాంతమైన అనంతపురం జిల్లాలోని మొత్తం 26,75,764 ఎకరాల సాగుభూమిలో కేవలం 1,45,236 ఎకరాలకు మాత్రమే సాగునీరు అందే ఏకైక వనరు ఇదే. జిల్లాలో నిరంతరంగా వస్తున్న కరువుల వల్ల ఈ సాగునీటి పథకం క్రమంగా తాగు నీటి పథకంగా మారిపోయింది. తుంగభద్ర నుండి వచ్చే నీటితో కర్నూలు జిల్లాలో 14,744 ఎకరాలు, కడప జిల్లాలో 1,40600 ఎకరాల ఆయకట్టు స్థిరీకరించబడింది. అయితే ఇప్పుడు మూడు జిల్లాలకు కలిపి లక్ష ఎకరాలకు కూడా నికర సాగు నీరు అందడంలేదు. మైలవరం ప్రాజెక్టు కింద కడప జిల్లాలో 68,749.934 ఎకరాలు, పులివెందుల బ్రాంచ్ కెనాల్ కింద 50,810 ఎకరాలు, కెసి కెనాల్ కింద కడప జిల్లాలో 92,001 ఎకరాలు, కర్నూలు జిల్లాల్లో 1,73,627 ఎకరాలు, తుంగభద్ర దిగువ కాలువ కింద కర్నూలు జిల్లాలో 1.51లక్షల ఎకరాల ఆయకట్టు వుంది. ఈ ప్రాజెక్టులు, కాలువలన్నీ తుంగభద్ర డ్యామ్ పైన ఆధారపడినవే. డ్యామ్ పైభాగాన వున్న కర్ణాటక రైతులు ఇప్పటికే అదనపు నీటిని వినియోగించుకుంటూ కింది ప్రాంతాలకు కేటాయించిన నీరు అందే అవకాశం క్రమంగా తగ్గిపోతున్నది. అకాల వర్షాల వల్ల వచ్చిన వరద నీటిని నిల్వ చేసుకునేందుకు గాని, హెచ్‌ఎల్‌సి కాలువకు సమాంతర కాలువ నిర్మాణానికి గాని మన రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయలేదు.

ఎన్నికల లబ్ధి కోసం దిగువ ప్రాంతాలకు అన్యాయం

తుంగ, భద్ర నదుల ద్వారా వచ్చే నీటిని తుంగభద్ర డ్యామ్‌లో నిల్వ చేసి అక్కడి నుండి కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు, ప్రస్తుత తెలంగాణ రాష్ట్రాలకు దామాషా ప్రకారం పంపిణీ జరిగింది. కర్ణాటకలో ప్రస్తుతం భద్రావతి నది పై భాగాన కర్ణాటక పశ్చిమ ప్రాంతంలో 'అప్పర్ భద్ర' మేజర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. తుంగ, భద్ర నదుల నుండి నీటిని తోడుకోవడం ద్వారా కర్ణాటక లోని వెనుకబడిన చిత్రదుర్గ, చిక్‌మగళూరు, దావణగెరె, తుముకూరు జిల్లాల్లో దాదాపు 2,25,515 హెక్టార్లకు సాగునీరు అందించడానికి ఈ ప్రాజెక్టును డిజైన్ చేశారు. ఖరీఫ్ సీజన్‌లో నికరమైన నీటిని ఈ జిల్లాలకు అందించడం, భూగర్భ జలాలను అభివృద్ధి చేయడం, తాగునీటి కోసం 367 చెరువులను 50 శాతం సామర్థ్యంతో నింపడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యాలుగా కర్ణాటక ప్రభుత్వం నిర్ణయించింది. 2018-19 ధరల ప్రకారం ఈ ప్రాజెక్టు అంచనా రూ.21,473.67 కోట్లు. ఈ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విన్నవించడం, కేంద్రం ఆమోదించడం జరిగింది. కృష్ణా బేసిన్‌లో భాగంగా వున్న తుంగభద్ర డ్యామ్‌పై దిగువనున్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల అభిప్రాయాలను, అభ్యంతరాలను ఏ మాత్రం పరిగణ లోకి తీసుకోలేదు. రెండు దశల్లో పూర్తి చేయనున్న ఈ ప్రాజెక్టు ద్వారా మొదటి దశలో 17.4 టిఎంసీలు, రెండవ దశలో 29.9 టిఎంసీల నీటిని కర్ణాటక తుంగభద్ర డ్యామ్ లోకి రాకుండా తోడేసుకుంటుంది. ఆ మేరకు దిగువనున్న హెచ్‌ఎల్‌సి, ఎల్‌ఎల్‌సి, పోతిరెడ్డిపాడు, రాజోలి బండ డైవర్షన్ స్కీమ్ కింద వున్న ఆయకట్టు పూర్తిగా నష్టపోతుందని ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు తీవ్ర అభ్యంతరాలు పెట్టాయి. చట్టాల మీద, ప్రజాస్వామ్య వ్యవస్థ మీద ఏమాత్రం గౌరవం లేని బిజెపి ఏకపక్షంగా 'అప్పర్ భద్ర' నిర్మాణానికి సిద్ధమైంది. ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక కర్ణాటక లోని కరువు ప్రాంతాలను అభివృద్ధి చేయడం కంటే ఈ ప్రాజెక్టు గురించి నాలుగు జిల్లాల్లో ప్రచారం చేసుకొని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి లబ్ధి పొందడమే ప్రధాన అంశంగా వుంది.

అభివృద్ధి కోసం కాదు, అధికారం కోసమే

కర్ణాటక అభివృద్ధి మీద బిజెపికి చిత్తశుద్ధే వుంటే గతంలో తాను అధికారంలో వున్నప్పుడు కాని, ప్రస్తుతం దొడ్డిదారిన అధికారాన్ని ఆక్రమించుకున్న ఈ మూడు సంవత్సరాల్లో కాని సాధించిన పురోగతి ఏమిటో రేపటి ఎన్నికల్లో ప్రజలకు వివరించుకోవాల్సి వస్తుంది. అధికారాన్ని అడ్డంపెట్టుకొని నిత్యం మత ఘర్షణలు, విద్యాలయాల్లో హిజాబ్, మాంస విక్రయ కేంద్రాల వద్ద హలాల్, మసీదుల ముందు అల్లర్ల లాంటి సమస్యలను రగిలిస్తూ తమ మాతృసంస్థ ఆర్‌ఎస్‌ఎస్‌ను బలపరచుకునేందుకు బిజెపి చేస్తున్న ప్రయత్నాలను ఆ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. మతతత్వాన్ని ప్రశ్నించే గొంతులను అణచివేయడం కోసం క్రూరంగా హత్యలకు పాల్పడ్డారు. జర్నలిస్టు గౌరీ లంకేష్, కల్బుర్గి హత్య ఇందుకు నిదర్శనాలు. ప్రముఖ సినీ నటుడు ప్రకాష్ రాజ్, ప్రసిద్ధ దళిత రచయిత దేవనూరు మహదేవ లాంటి వారిపై బెదరింపులు ఏ అభివృద్ధి సాధించడానికో కర్ణాటక ప్రజలకు జవాబు చెప్పుకోవాల్సి వుంది. సాఫ్ట్‌వేర్ రాజధానిగా వున్న బెంగళూరులో వేలమంది యువతీ యువకులు ఆ రంగం నుండి తొలగింపులకు గురౌతుంటే బిజెపి ఎందుకు మాట్లాడడంలేదో రేపటి ఎన్నికల్లో యువత ప్రశ్నిస్తారు. బెంగళూరు మహానగరంలో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన లక్షల మంది వలస కార్మికులు బానిసలుగా ఏ హక్కులు, భద్రత లేకుండా జీవిస్తున్నారు. వీరి గురించి బిజెపి నాయకులు ఎన్నడూ మాట్లడరు. గతంలో కర్ణాటకలో బిజెపి అధికారంలో వున్నపుడు ఆ పార్టీలో వున్న బళ్ళారి గాలి సోదరులు మైనింగ్ సామ్రాట్‌లుగా మారి సహజ వనరులను ఎలా దోచుకున్నారో దేశ ప్రజలకు తెలుసు. భావోద్రేకాలు, సున్నితమైన మత, జీవన అంశాల పైనే ప్రజలు నిత్యం స్పందించరనే విషయం ఆర్‌ఎస్‌ఎస్‌కు బాగా తెలుసు. తాము రెచ్చగొట్టడం ద్వారా మతోన్మాద కార్యకలాపాలలో పాల్గొనే వారికి కూడా అన్నం కావాలి, ఆ అన్నం కావాలంటే పని కావాలి. అది లేనినాడు తమను రెచ్చగొట్టిన వారినే ఆ యువత ప్రశ్నించడం పెరుగుతుంది. ప్రస్తుతం ఆ దిశగా కర్ణాటకలో కొన్ని పరిణామాలు జరుగుతున్నాయి. దీన్ని గమనించిన బిజెపి నేతలు 'అప్పర్ భద్ర' ప్రాజెక్టును ఎత్తుకున్నారు.

వైసిపి లోక్‌సభ, రాజ్యసభల్లో మూడో అతిపెద్ద పార్టీగా వుండడమే కాదు, రాష్ట్రంలో అత్యధికమంది ఎంఎల్‌ఏ లు వున్న బలమైన రాష్ట్ర ప్రభుత్వం కూడా. ఈ పార్టీ రాష్ట్ర విభజన చట్టంలోని ప్రత్యేక హోదా, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజి సాధించలేకపోయింది. జాతీయ ప్రాజెక్టుగా గుర్తించిన పోలవరానికి నిధులు ఇవ్వకుండా అనేక ఆటంకాలు సృష్టిస్తున్న కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు అన్ని పక్షాలను కలుపుకొని నిధులు సాధించిందిలేదు. ఆంధ్రుల హక్కుగా వున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరించి తీరుతామనే బిజెపి అహంకారపూరిత ప్రకటనలను గట్టిగా ప్రతిఘటించిందిలేదు. ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న రాయలసీమను శాశ్వత ఎడారిగా మార్చే బిజెపి కుట్రలకు వ్యతిరేకంగా ఉద్యమించడంలేదు. ఎంత తొందరగా గద్దెనెక్కుదామా అని ఎదురుచూస్తున్న టిడిపి... బిజెపి కుట్రల పట్ల మౌనంగా వుంటోంది. బిజెపి రోడ్‌మ్యాప్ కోసం ఎదురుచూసే జనసేన నేత బిజెపి పాచిన లడ్డుల్లో రుచుల కోసం తహతహ లాడుతున్నారు. కృష్ణ బేసిన్‌కే ప్రమాదంగా మారుతున్న బిజెపి వైఖరికి వ్యతిరేకంగా విశాల ఐక్యతతో రైతాంగం ఉద్యమించడం ద్వారానే నీటి హక్కులను కాపాడుకోగలం.

/ వ్యాసకర్త: సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు/

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @ gmail.com

ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితం

- ఎయు ఐదో సెమిస్టర్ పరీక్షలు వాయిదా

ప్రజాశక్తి- విజయనగరం టౌన్

ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగా ఐదో సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయడం విద్యార్థుల పోరాట విజయమని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సి హెచ్ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఎయు 5వ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ నాయకులు ఎయు విసి పివిజిడి ప్రసాద్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఆంధ్ర యూనివర్సిటీ పరిధిలో 2023 అకాడమిక్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు 5వ సెమిస్టర్ రాత పరీక్ష తేదీలను యూనివర్సిటీ కొద్దిరోజుల క్రితమే ఖరారు చేసిందని,4వ సెమిస్టర్ రాత పరీక్షలు పూర్తయి మూడు నెలలు గడుస్తున్నా ఇంటర్నెషిప్ పేరుతో విద్యార్థులను తీవ్ర ఇబ్బందులు పెట్టి రెండు నెలలపాటు తరగతులకు దూరం చేసి సెమిస్టర్ పరీక్షలకు సిద్ధం కావాలని చెప్పడం అన్యాయమని తెలిపారు. ఫిబ్రవరి 10 నుంచి జరగనున్న 5వ సెమిస్టర్ పరీక్షలను మార్చి రెండో వారానికి మార్చాలని కోరారు. దీనికి విసి స్పందించి, పరీక్షలు వాయిదా వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పి రమేష్, పట్టణ సహ కార్యదర్శి రెడ్డి కిరణ్, పట్టణ గర్ల్స్ కన్వీనర్ ఎస్.లావణ్య పాల్గొన్నారు

త్వరితగతిన మౌలిక వసతుల కల్పన

- టిడ్కో చైర్మన్ జమ్మాన

ప్రజాశక్తి-విజయనగరం

విజయనగరం పరిధిలోని సారిపల్లి, సోనియా నగర్‌లో నిర్మించిన టిడ్కో గృహ సముదాయాలను లబ్ధిదారులు, అధికారులతో కలిసి టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ శనివారం సందర్శించారు. అక్కడ జరుగుతున్న పనులను, మౌలిక వసతుల కల్పనను పరిశీలించారు. ఇక్కడ నిర్మించిన 2,976 గృహాలకు సంబంధించి మార్చి నెలలో ప్రవేశాలు కల్పించేలా పనులు పూర్తి చేయాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ఇప్పటికే నివాసం ఉంటున్న లబ్ధిదారులతో మాట్లాడారు. అక్కడ ఉన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, విద్యుత్తు సదుపాయానికి సంబంధించి మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టు ఏజెన్సీ ప్రతినిధులను ఆదేశించారు. ఇప్పటి వరకు జరిగిన పనుల ప్రగతిపై అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన పనుల్లో మరింత పురోగతి సాధించాలని నిర్దేశించారు. టిడ్కో సూపరింటెండెంట్ ఇంజనీర్ నరసింహమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జ్యోతి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాలకృష్ణ, సిఎల్‌టిసి శ్రీనివాసరావు, మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టు ఏజెన్సీ ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదాపైనే తొలి సంతకం : గిడుగు

ప్రజాశక్తి-విజయనగరం కోట

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధాని అయితే రాష్ట్రానికి ప్రత్యేక హోదాపైనే తొలి సంతకమని చేస్తారని పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు తెలిపారు శనివారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయం నుంచి బాలాజీ కూడలి వరకు నిర్వహించిన పాదయాత్రకు ముందు జెండాను ఎగరవేశారు. భారత జోడో యాత్రలో రాహుల్ గాంధీ చేసిన వాగ్దానాలకు సంబంధించిన ఫ్లెక్సీని, కరపత్రాలను ఆవిష్కరించారు. ముందుగా స్థానిక వెంకటేష్‌స్వామి దేవాలయన్ని దర్శించుకుని అనంతరం పాదయాత్రను ప్రారంభించారు. 'చేయిచేయి కలుపుదాం... రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరుద్దాం' అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రుద్రరాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తోన్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. తెలుగు బిడ్డ పివి నరసింహారావు ప్రత్యేకించి విశాఖ స్టీల్ ప్లాంట్‌కు నాలుగు వేల కోట్ల రూపాయలు కేటాయించి ప్రత్యేకమైన అభివృద్ధి చేశారని తెలిపారు. అలాంటి పరిశ్రమను నేడు బిజెపి ప్రభుత్వం ప్రయివేటుపరం చేసేందుకు పూనుకుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకొస్తే స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుతామని తెలిపారు. రాహుల్ గాంధీ పిలుపు మేరకు ప్రతి నియోజకవర్గంలో, ప్రతి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటామని తెలిపారు. అనంతరం బాలాజీ జంక్షన్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సరగడ రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి డోలా శ్రీనివాస్, కాంగ్రెస్ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షరీఫ్, నగర పార్టీ అధ్యక్షులు సుంకర సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల నివేదిక అత్యంత కీలకం

- నాణ్యతతో కూడిన నేర విచారణ జరగాలి
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయికల్యాణ చక్రవర్తి

ప్రజాశక్తి- విజయనగరం లీగల్

వైద్యులు చేసే క్రిమినల్ ఇన్వెస్టిగేషన్, ఎవిడెన్స్ రిపోర్టు అత్యంత కీలకమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కల్యాణ చక్రవర్తి పేర్కొన్నారు. న్యాయమూర్తులు ఇచ్చే తీర్పులు ఈ రిపోర్టులపైనే ఆధారపడి ఉంటాయని తెలిపారు. నాణ్యతతో కూడిన నేర విచారణ జరగాలని, అత్యంత కచ్చితమైన రిపోర్టులు అందజేయాలని సూచించారు. జిల్లా కోర్టు సముదాయంలోని న్యాయసేవా సదన్‌లో నల్సా వారి సహకారంతో క్రిమినల్ ఇన్వెస్టిగేషన్, ఎవిడెన్స్ రిపోర్టులపై వైద్యులకు, వైద్యాధికారులకు, ప్రొఫెసర్లకు శనివారం న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయికల్యాణ చక్రవర్తి మాట్లాడుతూ నేర విచారణ, సాక్ష్యాల నివేదికలను రూపొందించే విషయంలో అవగాహన కల్పించారు. డాక్టర్లు ఇచ్చే నివేదికలు, కేసు పూర్వాపరాలను అనుసరించి న్యాయమూర్తులు తీర్పులను ఇస్తారని అన్నారు. తప్పు చేసినవారు ఎట్టిపరిస్థితిలోనూ బయట తిరగకూడదని, కేసు, శిక్ష నుంచి తప్పించుకోకూడదని స్పష్టం చేశారు. నేర విచారణ, రిపోర్టులు ఇచ్చే విషయంలో డాక్టర్లు పూర్తిగా భాగస్వాములై అత్యంత నాణ్యతతో కూడిన నివేదికలను అందజేయాలని సూచించారు. దీనివల్ల నేరాల రేటు కూడా తగ్గుతుందన్నారు. సదస్సులో అదనపు జిల్లా న్యాయమూర్తి కె.రాధారత్నం, నాల్గవ అదనపు జిల్లా న్యాయమూర్తి షేక్ సికిందర్ బాషా, జిల్లా న్యాయసేవల సంస్థ కార్యదర్శి బిహెచ్‌వి లక్ష్మీకుమారి, జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేలూరి రఘురామ్ తదితరులు పాల్గొని పలు అంశాలను వివరించారు.

పాస్టర్‌పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

- సామర్లకోట పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా

ప్రజాశక్తి- సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం పెదబ్రహ్మదేవంలో గురువారం పాస్టర్ విలియం రాజుపై హత్యా యత్నానికి పాల్పడిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని సామర్లకోట పోలీస్ స్టేషన్ వద్ద క్రైస్తవ సంఘాలు, ఆంధ్ర మాల మహానాడు, దళిత సంఘాల ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ధర్నా నిర్వహించారు. తొలుత పోలీస్ స్టేషన్ ఎదురుగా ధర్నా నిర్వహించి, అనంతరం ఆయా సంఘాల నాయకులు స్థానిక సీఐ కె దుర్గాప్రసాద్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ నాయకులు జి అమత రావు, టీవీ ప్రసాద్, ఆంధ్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు లింగం శివప్రసాద్, రీజియన్ చైర్మన్ పురుషోత్తం దాసు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు గుబ్బల ఆదినారాయణ మాట్లాడుతూ దాడికి పాల్పడిన వారిని తక్షణం గుర్తించి అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇలాంటి దాడులు పునరావతం కాకుండా జాగ్రత్త పడాలని కోరారు. పోలీస్ డాగ్ల సహాయంతో దాడికి పాల్పడిన వారిని వీలైతే కనుగొనాలని వారు కోరారు. దానికి సిఐ దుర్గాప్రసాద్ వివరణ ఇస్తూ తమకు సమాచారం అందిన వెంటనే ఉదయం 6 గంటలకు దాడి జరిగిన పాస్టర్ గహాన్ని సందర్శించినట్లు చెప్పారు. అయితే అప్పటికే పలువురు ఆ గహంలోకి ప్రవేశించి పాస్టర్ విలియం రాజును ఆసుపత్రికి తరలించే క్రమంలో అసలైన ఆధారాలు లభించలేదన్నారు. ఒకవేళ పోలీస్ డాగ్లను తీసుకొచ్చినా అస్తవ్యస్తంగా మారిన ఆధారాలతో కేసు తప్పుదారి పట్టే అవకాశం ఉందన్నారు. అయితే బాధితులు పాస్టర్ విలియమ్స్ గురువారం తీవ్ర గాయాలతో బాధపడుతూ వాంగ్మూలానిచ్చేందుకు అవకాశం లేనందున సోమవారం ఆయన నుండి వాంగ్మూలాలను సేకరించి తదుపరి దర్యాప్తును వేగవంతం చేయనున్నట్టు సిఐ హామీ ఇచ్చారు. త్వరలో నిందితులను గుర్తిస్తామని సిఐ హామీ ఇచ్చారు. దానితో క్రైస్తవ సంఘాల నాయకులు ఆంధ్ర మాల మహానాడు నాయకులు సంతప్తి వ్యక్తం చేస్తూ ఇదే విషయంపై పెద్దాపురం డిఎస్‌పికి, జిల్లా ఎస్‌పికి తమ సంఘాల తరపున వినతి పత్రాలను అందిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో క్రైస్తవ సంఘాలు, ఆంధ్ర మాల మహానాడు నాయకులు డాక్టర్ జి అమృత రావు, సిద్ధాంతాల కొండబాబు, సుకుమార్, పాము సువర్ణ కుమార్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

స్పెషల్ కలక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref No. C1/33/2023 ఫారం నెం.VII ది.01-02-2023

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్ రూల్(1) ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన **ఏలూరు జిల్లా, కుక్కునూరు మండలం, చీరవల్లి గ్రామము** నందలి ప్రజా ప్రయోజనమునకై అనగా కాంటూర్ + 41.15 పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే ఇల్లు మరియు చెట్లు, కట్టడములు, తదితరములను సేకరించవలెనని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగం ననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఇళ్లు తదితరములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2017-18 నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు దాఖలా కట్టడములు, చెట్లు తదితరములను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కొరకు అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

మండలం: కుక్కునూరు గ్రామం: చీరవల్లి

వరుస సంఖ్య	రి.సర్వే. నెం.	రైతు పేరు, తండ్రి/భర్త పేరు	భూమి తరగతి	డోర్ నెం.	విస్తీర్ణం (Sq.ft)	అందుగల కట్టడము	అందుగల చెట్ల వివరములు
1	గ్రామ కంఠం	కుండా సీతారామయ్య తండ్రి. అపయ్యా	పుంజ	1\1	572.76	తాచ్డ్ పెనక, ఏసీ షీట్ టాయిలెట్	బొప్పాయి -3, వేప -2, సీతాఫలం -2, మునగ -1
2	గ్రామ కంఠం	సీగం శ్రీరం తండ్రి పాపయ్య	పుంజ	1\2	315.18	ఏసీసీ , ఏసీసీ పెనక	వేప-1, తాడి-3, మామిడి -1
3	గ్రామ కంఠం	ముత్తంసీతి సత్యనారాయణ తండ్రి వెంకయ్య	పుంజ	1\3\1	395.62	ఆర్ సి సి ఇల్లు	వేప -1
4	గ్రామ కంఠం	మందలపు సత్యవతి భర్త సత్యనారాయణ	పుంజ	1\3\1	4753.24	ఆర్ సి సి లోడ్ బేరింగ్	---
5	గ్రామ కంఠం	ముత్తంసీటీ ప్రసాద్ తండ్రి శ్రీరాములు	పుంజ	----	2058.38	ఆర్ సి సి స్లాబ్ హౌస్, ఏసీసీ పెనక, ఏసీసీ టాయిలెట్లు	గానుగ -1, కొబ్బరి -2, వేప -1,
6	గ్రామ కంఠం	సారంగి పద్మ భర్త సుందరరావు	పుంజ	----	572.93	ఏసీసీ హౌస్, సి సి ఫ్లోరింగ్, ఏసీసీ టాయిలెట్లు, సెప్టిక్ బావి	మామిడి -2, నిమ్మ -1, జామ -1
7	గ్రామ కంఠం	గంగాదర సుశీల భర్త సత్యనారాయణ	పుంజ	----	342.45	ఏసీసీ హౌస్, సి సి ఫ్లోరింగ్	----
8	గ్రామ కంఠం	గంగాదర సరిత భర్త రంగారావు	పుంజ	----	534.97	ఏసీసీ హౌస్, సి సి ఫ్లోరింగ్	----
9	గ్రామ కంఠం		పుంజ		534.97	తాటాకుల ఇల్లు, చెక్క అటక	----
10	గ్రామ కంఠం	దధినిబోయన వాణి భర్త సత్యనారాయణ	పుంజ	1\6	465.00	ఏసీసీ హౌస్, సి సి ఫ్లోరింగ్	----
11	గ్రామ కంఠం	దధినిబోయన సత్యనారాయణ తండ్రి కృష్ణ	పుంజ	1\6	506.33	ఏసీసీ హౌస్, ఏసీసీ మరుగుదొడ్లు	మామిడి -1, వేప -1, గానుగ -1, పనస -1
12	గ్రామ కంఠం	జావధి వెంకటరమణ తండ్రి వెంకటనసయ్య	పుంజ	1\8	1229.25	తాచ్డ్ ఇల్లు, సిరామిక్ ఫ్లోరింగ్, తాచ్డ్ కిచెన్ షెడ్, పశువుల షెడ్	జామ -1, వేప -2, కొబ్బరి -1
13	గ్రామ కంఠం	జావధి శ్రీనివాసరావు తండ్రి వెంకటనరసయ్య	పుంజ	1\9	385.78	తాచ్డ్ హౌస్	----
14	గ్రామ కంఠం	కుండా ా హనమయ్యమా భర్త చంద్రయ్య	పుంజ	1\10	1325.26	తాచెడ్ హౌస్, అటక	-----
15	గ్రామ కంఠం	కుండా మంగమ్మ భర్త రమణయ్య	పుంజ	1\11	1168.11	ఏసీసీ హౌస్ , తాచ్డ్ కిచెన్ , సి సి ఫ్లోరింగ్ , సి సి ఫ్లోరింగ్ , ఏసీసీ టాయిలెట్స్	మునగ -2, గానుగ -1, వేప -1, సపోటా -1, ఉసిరి -1, నిమ్మ -1
16	గ్రామ కంఠం	సవదబోయిన సురామ భర్త వీరబధరరావు	పుంజ	----	321.63	ఏసీసీ హౌస్, ఏసీసీ టాయిలెట్లు, ఏసీసీ వరండా	సుబాబుల్ -10, వేప -1, కొబ్బరి -1, జామ -1, కరివేపాకు -1
17	గ్రామ కంఠం	చోటబోయిన వీరభద్రరావు	పుంజ	1\12	159.52	తాచ్డ్ రూఫ్, అటక	----
18	గ్రామ కంఠం	కుండా ా జయలక్ష్మి భర్త శేషగిరి	పుంజ	1\13	14.82	తాచ్డ్ రూఫ్, మట్టి గోడలు	వేప-1
19	గ్రామ కంఠం	అమ్ముల వెంకట నరసింహ భర్త రత్నం	పుంజ	1\14	445.63	ఏసీసీ హౌస్,తాచ్డ్ కిచెన్	చింత -4, ఆరి -1, తాడి -1, జామ -2, నిమ్మ -1, వేప -2, టేకు -1
20	గ్రామ కంఠం	అమ్ముల అనురాధ భర్త వెంకనబాబు	పుంజ	1\14\1	445.63	ఏసీసీ హౌస్,తాచ్డ్ కిచెన్	----
21	గ్రామ కంఠం	అమ్ముల పునమ్మ	పుంజ	1\15	156.01	ఏసీసీ హౌస్	----
22	గ్రామ కంఠం	అమ్ముల పద్మ భర్త నారాయణ	పుంజ	1\16	384.17	తాచ్డ్ , మట్టి గోడ, అటక	టేకు -1, చింత -3
23	గ్రామ కంఠం	అమ్ముల కవిత భర్త రమేష్	పుంజ	1\17	384.17	తాచ్డ్ , మట్టి గోడ, అటక	వేప -1, గానుగ -1
24	గ్రామ కంఠం	వనధనోజు అనురాధ భర్త కుమార స్వామి	పుంజ	1\18	340.04	ఏసీసీ హౌస్	వేప -1
25	గ్రామ కంఠం	లపేటి వెంకట రామనామ తండ్రి సత్యనారాయణ	పుంజ	1\19	1486.85	ఆర్ సి సి రూఫ్ హౌస్, స్టైర్ కేసు, పశువుల షెడ్	వేప-3, కొబ్బరి -1, జామ-3, నిమ్మ-1, మామిడి-1, గనుగా-1
26	గ్రామ కంఠం	సేలల సత్యవతి భర్త సత్యం	పుంజ	1\20	179.23	తాచ్డ్ హౌస్, ఏసీ షీట్ టాయిలెట్లు	------
27	గ్రామ కంఠం	సెగ్గం ధన లక్ష్మి భర్త సత్యనారాయణ	పుంజ	1\21	256.26	మట్టి గోడ, అటక	ఖర్జూరం -1, నిమ్మ -2, మామిడి -1, సీతాఫలం -2, జామ -1, బొప్పాయి -2, సేరేడు-1
28	గ్రామ కంఠం	గంజి లక్ష్మి భర్త నరసయ్య	పుంజ	1\22	529.27	ఏసీసీ హౌస్, ఏసీసీ మరుగుదొడ్లు	చింత-1, జామ-1, సీతాఫలం-1, మామిడి-1, తాడి-1
29	గ్రామ కంఠం	గంజి ముత్తయ్య తండ్రి పెంటయ్య	పుంజ	1\23	674.02	మంగళూరు టైల్డ్ రూఫ్, ఏసీసీ టాయిలెట్లు, సెప్టిక్ ట్యాంక్	వేప -1, ఎర్ర చందనం -1, మామిడి -1, జామ -1, బొప్పాయి -1, మునగ -1
30	గ్రామ కంఠం	గురజల్ల విజయ లక్ష్మి భర్త వెంకటేశ్వరరావు	పుంజ	1\24	353.96	ఏసీసీ ఇల్లు, ఏసీసీ రూఫ్ , పశువుల షెడ్	జామ -1, వేప -1, బొప్పాయి -1, తాడి -10
31	గ్రామ కంఠం	మండలపు నూకమణి తండ్రి కేదాలేశ్వర రావు	పుంజ	----	124.59	తాచ్డ్ హౌస్ , సి సి ఫ్లోరింగ్, పశువుల షెడ్	----
32	గ్రామ కంఠం	షేక్ జైనబీ భర్త వల్లి	పుంజ	1\27	415.03	తాచ్డ్ హౌస్ , ఏసీసీ టాయిలెట్స్, సెప్టిక్ నుయ్యి	వేప -5, గానుగ-4
33	గ్రామ కంఠం	షేక్ చాంద్బీ భర్త షైదులు	పుంజ	1\28	31.11	గడ్డి, మట్టి గోడలు, సి సి ఫ్లోర్	----
34	గ్రామ కంఠం	షేక్ షాహిదా తండ్రి ఖాదర్ బాషా	పుంజ	1\28\1	510.21	తాచ్డ్ , మట్టి గోడలు, సి సి ఫ్లోర్	జామ -1, బొప్పాయి -1, ఆరి -1
35	గ్రామ కంఠం	చెబ్రోలు రాంబాబు తండ్రి అచ్చియ్య	పుంజ	---	1252.33	ఏసీసీ హౌస్, ఏసీసీ టాయిలెట్లు, సెప్టిక్ ట్యాంక్	మామిడి -1, వేప -2, నిమ్మ -1
36	గ్రామ కంఠం	మందలపు శతేష్ తండ్రి లక్ష్మణరావు	పుంజ	1\31	56.94	తాచ్డ్ హౌస్, సి సి ఫ్లోర్	----
37	గ్రామ కంఠం	మందలపు నూకమణి భర్త కేదారేశ్వర రావు	పుంజ	1\30	686.96	తాచ్డ్ హౌస్, ధాన్యం నిల్వ, పశువుల షెడ్	మామిడి -2, వేప -2, సీతాఫలం -2
38	గ్రామ కంఠం	మందలపు సత్యవతి భర్త లక్ష్మణరావు	పుంజ	1\31\1	332.20	ఏసీసీ హౌస్, సి సి ఫ్లోర్, ఏసీసీ టాయిలెట్లు, సెప్టిక్ బావి	వేప -1, జామ -1
39	గ్రామ కంఠం	మందలపు పెద్ద మాలమ్మ భర్త రామయ్య	పుంజ	1\32	124.43	తాచ్డ్ హౌస్ , సి సి ఫ్లోర్	సీతాఫలం -2
40	గ్రామ కంఠం	చెక్కులి సత్యనారాయణ రాజు తండ్రి నరసీమ రాజు	పుంజ	1\36	458.57	మంగుళూరు టైల్డ్ హౌస్, ఏసీసీ టాయిలెట్లు, సెప్టిక్ ట్యాంక్	సపోటా -3, జామ -2, వేప -1, మామిడి -2, ఎర్ర చందనం -1, నిమ్మ -2, తాడి -2
41	గ్రామ కంఠం	చేకూరి శ్రీరామ రాజు తండ్రి సత్యనారాయణరాజు	పుంజ	---	560.19	మంగుళూరు టైల్డ్ హౌస్, సి సి ఫ్లోర్, టేకు చెక్క	----
42	గ్రామ కంఠం	వేగిరాజు లక్ష్మీ నారాయణమ్మ భర్త అప్పల రాజు	పుంజ	1\37	748.77	ఏసీసీ హౌస్, ఏసీసీ టాయిలెట్లు, సెప్టిక్ బావి, కాంపౌండ్ వాల్	మామిడి -1, బత్తాయి -1, జామ -1, జమాయిల్ -6
43	గ్రామ కంఠం	చేకూరి సుబ్బ రాజు తండ్రి నరసింహ రాజు	పుంజ	1\38	973.44	మంగుళూరు టైల్డ్ హౌస్, ఏసీసీ టాయిలెట్స్, సెప్టిక్ వెల్, హై బేస్మెంట్, ఏసీసీ కిచెన్	వేప -1, కొబ్బరి -1, మామిడి -1, టేకు -1, నిమ్మ-1, జామ-1, సీతాఫలం-3, ఎర్ర చందనం-1, ఆపిల్-1
44	గ్రామ కంఠం	చేకూరి రమణ రాజు తండ్రి నరసింహ రాజు	పుంజ	1\39	1346.97	ఏసీసీ హౌస్, ఏసీసీ పెనక, సి సి ఫ్లోర్, ఏసీసీ టాయిలెట్లు, సెప్టిక్ బావి	మామిడి -1, వేప -1, జామ -1, నిమ్మ -1, తాడి 6
45	గ్రామ కంఠం	చేకూరి సూర్య నారాయణ రాజు తండ్రి నరసింహ రాజు	పుంజ	1\40	814.84	మంగుళూరు టైల్డ్ హౌస్, ఏసీసీ పెనక, ఏసీసీ టాయిలెట్స్, సెప్టిక్ వెల్	ఎర్రచందనం -1, సీతాఫలం -6, తాడి -1, కొబ్బరి -1, జామయిల్ -3, జామ -3, తాడి 6
46	గ్రామ కంఠం	వేగిరాజు వెంకటకృష్ణరాజు తండ్రి వెంకటరామరాజు	పుంజ	1\41	2059.15	మంగుళూరు టైల్డ్ హౌస్, సి సి ఫ్లోర్, ఏసీసీ టాయిలెట్లు, సెప్టిక్ వెల్, పశువుల షెడ్, టేకు చెక్క	వేప -1, కొబ్బరి -1, జామ -2, ఉసిరి -1, కుంకుడు -2, తాడి -12, నిమ్మ-1,జామా-2
47	గ్రామ కంఠం	వేగిరాజు కంతమ భర్త వెంకటరామరాజు	పుంజ	1\41\1	159.31	గడ్డి వేసిన ఇల్లు	----
48	గ్రామ కంఠం	ముధునూరి విజయ లక్ష్మి భర్త రవిరాజు	పుంజ	1/42	827.11	మ్యాగళూరు టైల్డ్ హౌస్, సి సి ఫ్లోర్, ఏసీసీ టాయిలెట్లు, సెప్టిక్ బావి	చింత -1, తాడి -6, జామ -1, వేప -1, టేకు -1
49	గ్రామ కంఠం	మధునూరి విజయ లక్ష్మి భర్త సింహాద్రి రాజు	పుంజ	1/44	428.08	ఆర్ సి సి కాలమ్ హౌస్	నిమ్మ -2 , వేప-1, టేకు-1, మామిడి-1, సీతాఫలం-10
50	గ్రామ కంఠం	కుండా ా ఆదిలక్ష్మి భర్త వెంకటప్పయ్య	పుంజ	1/45	466.30	ఏసీ హౌస్, ఏసీసీ టాయిలెట్లు, సి సి ఫ్లోర్, సెప్టిక్ బావి	జమాయిల్-10, సుబాబుల్-2, వేప-1, పనస-1
51	గ్రామ కంఠం	కుండా అల్లివేలుమంగమ భర్త రమణయ్య	పుంజ	1/46	472.11	ఏసీసీ హౌస్	----
52	గ్రామ కంఠం	కుండా సీతమ్మ భర్త వెంకయ్య	పుంజ	1/47	71.04	తాచ్డ్ హౌస్, సి సి ఫ్లోర్, ఏసీసీ టాయిలెట్లు,సెప్టిక్ బావి	వేప-2
53	గ్రామ కంఠం	కుండా ా శ్రీనివాసరావు తండ్రి వెంకట రామయ్య	పుంజ	-----	249.73	తాచ్డ్ హౌస్	----
54	గ్రామ కంఠం	చెరుకూరి భద్రమ్మ భర్త వెంకయ్య	పుంజ	1/49	426.79	ఏసీసీ హౌస్, ఏసీసీ వరండా , ఏసీసీ టాయిలెట్స్	----
55	గ్రామ కంఠం	కుండా ా శ్రీనివాసరావు తండ్రి సుబ్బయ్య	పుంజ	1/50	544.66	ఏసీసీ హౌస్, సిసి ఫ్లోర్, ఏసీసీ టాయిలెట్లు, సెప్టిక్ బావి	----
56	గ్రామ కంఠం	కుండా సీతారామ్మ భర్త సుబ్బయ్య	పుంజ	1/50/1	92.06	తాచ్డ్ హౌస్, ఏసీసీ మరుగుదొడ్లు, సెప్టి బావి	నిమ్మ-2, వేప-2, టేకు-5
57	గ్రామ కంఠం	కుండా ా పుష్పలత భర్త పుల్లారావు	పుంజ	1/50/2	359.20	తాచెడ్ ఇల్లు, సిరామిక్ ఫ్లోరింగ్, ఏసీసీ టాయిలెట్లు, సెప్టి బావి	----
58	గ్రామ కంఠం	కుండా శకుంతల భర్త నరసింహ రావు	పుంజ	1/51	548.05	మంగళూరు టైల్డ్ హౌస్, ఏసీసీ టాయిలెట్లు, సి సి ఫ్లోరింగ్, తాచ్డ్ కిచెన్ ఇటుక గోడలు, సెప్టిక్ బావి	----
59	గ్రామ కంఠం	కుండా సీత భర్త సత్యనారాయణ	పుంజ	1/52	631.47	ఆర్ సి సి, ఏసీసీ పెనక, ఇటుక గోడలు, సి సి ఫ్లోర్, ఏసీసీ టాయిలెట్లు, సెప్టిక్ బావి, పోర్టికో, స్టైర్ కేస్	----
60	గ్రామ కంఠం	కుండా ా సఖుబాయి తండ్రి సాంబయ్య	పుంజ	1/53/A	859.99	ఆర్ సి సి, ఏసీసీ	----
61	గ్రామ కంఠం	కుండా పుష్పవతి భర్త కృష్ణయ్య	పుంజ	1/54	384.87	ఏసీసీ, ఏసీసీ టాయిలెట్లు, ధాన్యం నిల్వ	----
62	గ్రామ కంఠం	కుండా ా స్వాతి భర్త వెంకటముపయ్య	పుంజ	---	413.77	తాచ్డ్ రూఫ్,అటక, సి సి ఇటుక గోడలు, ఏసీసీ మరుగుదొడ్లు, సెప్టిక్ బావి	----
63	గ్రామ కంఠం	తుగం వెంకయ్య తండ్రి సోమయా	పుంజ	1/56	305.48	తాచెడ్ ఇల్లు, ఏసీసీ టాయిలెట్లు, సెప్టిక్ బావి	వేప-1, మేరేడు-1, సీతాపహలం-1
64	గ్రామ కంఠం	గుడిచెర్ల వెంకయ్య తండ్రి నాగయ్య	పుంజ	1/57	117.22	ఏసీసీ హౌస్, ఇటుక గోడలు, సి సి ఫ్లోర్	----
65	గ్రామ కంఠం	తుగం ఆదిలక్ష్మి భర్త రాము	పుంజ	1/58	481.15	ఏసీసీ హౌస్, ఇటుక గోడలు, ఏసీ టాయిలెట్లు, సెప్టిక్ బావి	సుబాబుల్-2, వేప-1
66	గ్రామ కంఠం	తుగం రాజ్యలక్ష్మి భర్త సోబన్ బాబు	పుంజ	1/59	805.54	ఏసీసీ హౌస్, ఏసీసీ కిచెన్, ఇటుక, ఏసీసీ టాయిలెట్లు, సెప్టిక్ బావి	వేప-1, మామిడి-1
327	గ్రామ కంఠం	మేదరమెట్ల కిరణ్ తండ్రి ప్రభాకర	మెరక	4-101	405.803	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, CC ఫ్లోరింగ్, ac షీట్ ప్రొజెక్షన్, గోడలకు డెడిక్టాప్, ac షీట్ టాయిలెట్, సెప్టిక్ ట్యాంక్, షటర్	జామ-1, బొప్పాయి-1
328	గ్రామ కంఠం	వరపర్ల శిరీషతండ్రి శ్రీనివాసరావు	మెరక	4-95	688.896	ac షీట్ షాప్, గోడలకు తగ్గింపు, ac షీట్ షాప్, గోడలకు తగ్గింపు	------
329	గ్రామ కంఠం	కలిదిండి సత్యనారాయణ రాజు తండ్రి సీతారామరాజు	మెరక	4/58	123.46	తాచ్డ్ రూఫ్ హౌస్, సిమెంట్ బ్రిక్ వాల్స్, cc ఫ్లోరింగ్	కొబ్బరి -1, వేప-1, సీతాఫలం -2, టేకు -1

తరువాయి 11 లో

వారిని బలిపశువులను చేశారు

- జామియా వర్శిటీ హింసాకాండ కేసులో ఢిల్లీ కోర్టు
- విద్యార్థి నేతలతోసహా 11మంది విడుదల
- అసలు నేరస్తులను పట్టుకోవాలని ఆదేశం

న్యూఢిల్లీ : దేశ రాజధానిలోని జామియా మిలియా యూనివర్శిటీ సమీపంలో 2019 డిసెంబరులో చెలరేగిన హింసాకాండకు సంబంధించిన కేసులో విద్యార్థి నేతలు షార్జీల్ ఇమామ్, సఫూరా జర్గార్, అసిఫ్ ఇక్బాల్ తన్హా, మరో ఎనిమిది మందిని ఢిల్లీ కోర్టు శనివారం విడుదల చేసింది. అల్లర్లకు పాల్పడిన అసలు నేరస్తులను ఢిల్లీ పోలీసులు పట్టుకోలేకపోయారని, నిందితులను బలిపశువులుగా చేశారని వ్యాఖ్యానించింది. నిందితుల్లో ఒకరైన మహ్మద్ ఇల్యాస్ కాలిపోతున్న టైర్‌ను విసురుతున్నట్లున్న ఫొటోలున్నాయని, అందువల్ల అతనిపై అభియోగాలను రూపొందించాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసులో దాఖలైన చార్జిషీట్‌ను, మూడు అనుబంధ చార్జిషీట్‌లను పరిశీలించిన మీదట ఈ నేరానికి పాల్పడిన అసలు నేరస్తులను ఢిల్లీ పోలీసులు పట్టుకోలేకపోయారని కోర్టు నిర్ధారణకు వచ్చిందని, నిందితులుగా పేర్కొన్న వ్యక్తులను బలిపశువులుగా మార్చగలిగారని అదనపు సెషన్స్ న్యాయమూర్తి అరుల్ వర్మ పేర్కొన్నారు. ఆందోళనలు జరిగిన చోట డజన్ల సంఖ్యలో నిరసనకారులు వున్నారని, వారిలోనే కొంతమంది సంఘ వ్యతిరేక శక్తులు కూడా వుండి ఈ విధ్వంసకర వాతావరణాన్ని సృష్టించి వుండవచ్చని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. నిందితులుగా ఇక్కడకు తీసుకురాబడిన వారు ఆ గొడవలు, అల్లర్లలో భాగం పంచుకున్నారా? లేదా? అనేది ప్రధాన ప్రశ్నగా అలాగే వుండిపోయిందని అన్నారు. లేదు అన్నదే దానికి నిస్సందేహమైన సమాధానమని అన్నారు. పోలీసులు ఏకపక్షంగా కొందరిని నిందితులుగా, మరికొందరిని సాక్షులుగా ఎంచుకున్నారని, ఈ చర్య న్యాయసూత్రాలకు హానికరమని చెప్పారు. ఆ 11మంది నిందితులపై బాధ్యతారహితంగా చట్టపరమైన చర్యలు తీసుకున్నారని, సుదీర్ఘ, సంక్లిష్టమైన విచారణ జరిగేందుకు అనుమతించారని, ఇది దేశ క్రిమినల్ న్యాయ వ్యవస్థకు మంచి సంకేతం కాదని కోర్టు వ్యాఖ్యానించింది.

ఉచిత చీరల పంపిణీలో తొక్కిసలాట..

- నలుగురు మహిళల మృతి

చెన్నై: తిరుపత్తూరు జిల్లాలోని వాణియంబాడి ప్రాంతంలో మురుగన్ తైపూసం ఉత్సవాలను పురస్కరించుకుని ఓ ప్రైవేటు కంపెనీ ఉచితంగా ధోతీలు, చీరలు పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. ఇందుకోసం శనివారం టోకెన్లు జారీ చేయగా.. వీటిని తీసుకునేందుకు ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. ఈ క్రమంలో తొక్కిసలాట జరిగి కొందరు మహిళలు కిందపడిపోయారు. ఈ ఘటనలో నలుగురు మహిళలు ప్రాణాలు కోల్పోగా, మరో 10 మంది గాయపడినట్లు పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ విచారం వ్యక్తం చేశారు. మృతి చెందిన మహిళల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు.

ప్రఖ్యాత గాయని వాణీ జయరాం హఠాన్మరణం

(మొదటి పేజీ తరువాయి)

ఉమ దగ్గర వున్న అదనపు తాళం చెవితో తలుపు తీశారు. వాణి జయరాం నేలపై పడి వున్నారని, తలకు టేబుల్ కొట్టుకుని వున్నట్లు కనిపిస్తోందని పోలీసులు తెలిపారు. నుదురుపై చిన్నపాటి గాయం కనిపిస్తోంది. పోస్టుమార్టం నిమిత్తం రాయపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం తమిళనాడు పోలీసుల ఫోరెన్సిక్ నిపుణుల బృందం వాణి జయరాం ఇంట్లో తనిఖీలు నిర్వహిస్తోంది. పోస్టుమార్టం నివేదిక ఇంకా రావాల్సి వుందని, అది వస్తే గానీ ఏమీ చెప్పలేమని ట్రిప్లికేన్ డిసిపి శేఖర్ దేశ్‌ముఖ్ తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
స్పెషల్ కలక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref. No: C1/152/2021 — ఫారం నెం. VII — ది.29-01-2023

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్ రూల్(1) ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన **పశ్చిమగోదావరి జిల్లా, వేలేరుపాడు మండలం, తాళ్ళగొంది గ్రామము** నందలి ప్రజా ప్రయోజనమునకై అనగా కాంటూర్ + 41.15 పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే ఇల్లు మరియు చెట్లు, కట్టడములు, తదితరములను సేకరించవలెనని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగం ననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఇల్లు తదితరములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2017-18 నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు దాఖలా ఇల్లు మరియు కట్టడములు, చెట్లు తదితరములను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కొరకు అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

గ్రామం: తాళ్ళగొంది — మండలం: వేలేరుపాడు

వరుస సంఖ్య	సర్వే నెం.	రైతు పేరు, తండ్రి/ భర్త పేరు	భూమి తరగతి	డోర్ నెం.	విస్తీర్ణం (sq.ft)	అందుగల కట్టడము	అందుగల చెట్ల వివరములు
1	గ్రామ కంఠం	వెన్నెల సన్యాసిరెడ్డి, తండ్రి: కన్నంరెడ్డి	మెరక	2/14	213.6	తాటి ఆకుల ఇల్లు, అటక, పశువుల పాక	జామ-1, చింత-1
2	గ్రామ కంఠం	పోగాల సన్యాసిరెడ్డి తండ్రి: తమ్మిరెడ్డి	మెరక	4/12	414	తాటి ఆకుల ఇల్లు, అటక, పశువుల పాక	తాడి-1, మామిడి-1, నారింజ-3
3	గ్రామ కంఠం	వెన్నెల ఆనందమ్మ, భర్త: ముక్కరెడ్డి; వెన్నెల ప్రసాదరెడ్డి	మెరక	2/51	673.8	తాటి ఆకుల ఇల్లు, అటక, పశువుల పాక, అసంపూర్తి కట్టడం	--
4	గ్రామ కంఠం	వెన్నెల లచ్చి రెడ్డి, తండ్రి: బుచ్చిరెడ్డి	మెరక	4/2/1	843.90	తాటి ఆకుల ఇల్లు, వంటశాల, అటక, పశువుల పాక, అసంపూర్తి కట్టడం	జామచెట్టు-1
5	గ్రామ కంఠం	వెన్నెల కృష్ణ రెడ్డి, తండ్రి: గంగిరెడ్డి	మెరక	2/76	956.3	తాటి ఆకుల ఇల్లు, అటక, పశువుల పాక, అసంపూర్తి కట్టడం	మామిడి-1, సీతాఫలం-2
6	గ్రామ కంఠం	కోపల కోలేమ్మ, భర్త: మంగిరెడ్డి	మెరక	2/108	419.8	తాటి ఆకుల ఇల్లు, అటక, పశువుల పాక	మామిడి-3 (చిన్నవి)
7	గ్రామ కంఠం	వెన్నెల భూమిరెడ్డి, తండ్రి: కొండారెడ్డి	మెరక	2/13	563.2	తాటి ఆకుల ఇల్లు, వంటశాల, అటక, పశువుల పాక	నిమ్మ-1, చింత-1, జీడిమామిడి-1
8	గ్రామ కంఠం	పోగాల సీతారాంరెడ్డి, తండ్రి: తమ్మిరెడ్డి	మెరక	2/79	392.8	తాటి ఆకుల ఇల్లు, అటక, పశువుల పాక	--
9	గ్రామ కంఠం	వెన్నెల నారాయణమ్మ భర్త: రామిరెడ్డి; వెన్నెల నిర్మల; వెన్నెల చిన్నమ్మ	మెరక	2/11	322.9	తాటి ఆకుల ఇల్లు, అటక, పశువుల పాక	తాడి-4
10	గ్రామ కంఠం	వెన్నెల కోడారెడ్డి, తండ్రి: రామిరెడ్డి	మెరక	2/85	261.03	తాటి ఆకుల ఇల్లు, అటక, పశువుల పాక	తాడి-4
11	గ్రామ కంఠం	వెన్నెల సోమిరెడ్డి తండ్రి: రామిరెడ్డి	మెరక	2/12	301.4	తాటి ఆకుల ఇల్లు, అటక, పశువుల పాక	కుంకుడు చెట్టు-1
12	గ్రామ కంఠం	వెన్నెల విజయరెడ్డి, తండ్రి: సన్యాసిరెడ్డి	మెరక	4/7	410.3	తాటి ఆకుల ఇల్లు, అటక, పశువుల పాక	--
13	గ్రామ కంఠం	వెన్నెల దేవి రెడ్డి, తండ్రి: లచి రెడ్డి	మెరక	1/54	228.7	తాటి ఆకుల ఇల్లు, అటక, పశువుల పాక	కొబ్బరి చెట్టు-1
14	గ్రామ కంఠం	వెన్నెల యేసురత్నం రెడ్డి, తండ్రి: భీమిరెడ్డి	మెరక	2/4	611.3	తాటి ఆకుల ఇల్లు, అటక, పందిరి, పశువుల పాక	జామ చెట్టు-1
15	గ్రామ కంఠం	వెన్నెల వీరపు రెడ్డి, తండ్రి: కన్నం రెడ్డి	మెరక	4/10	444.1	తాటి ఆకుల ఇల్లు, వంటశాల, అటక, పశువుల పాక	తాడిచెట్లు-5, నారింజ-1
16	గ్రామ కంఠం	పోగాల వెంకటేష్ రెడ్డి, తండ్రి: తమ్మిరెడ్డి	మెరక	1/20	398.8	తాటి ఆకుల ఇల్లు, అటక, పందిరి, పశువుల పాక	--
17	గ్రామ కంఠం	వెన్నెల సురప రెడ్డి, తండ్రి: మంగి రెడ్డి	మెరక	4/1	335.9	తాటి ఆకుల ఇల్లు, వంటశాల, అటక	జామచెట్టు-1
	గ్రామ కంఠం	వెన్నెల మహేష్ రెడ్డి	మెరక				

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలక రాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భూమిలో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూ భాగములను మాత్రమే త్రవ్వుట గాని, తొలగించుట గాని చేయవలెను.

సం/- **సి.వి.ప్రవీణ్ ఆదిత్య,** IAS, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC), **పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం**

10 తరువాయి

330	గ్రామ కంఠం	పసుపులేటి శ్రీనివాస్ రావు తండ్రి కృష్ణ మూర్తి	మెరక	4/67	380.83	తాచ్డ్ రూఫ్ హౌస్, మట్టి గోడలు, cc ఫ్లోరింగ్	వేప -1, మామిడి -1, తాడి -1, జామ -1, నారింజ -1
331	గ్రామ కంఠం	తెల్లం వెంకటేశ్వర రావు తండ్రి ముత్తయ్య	మెరక	3/106	972.742	తాచ్డ్ రూఫ్ హౌస్, మట్టి గోడలు, cc ఫ్లోరింగ్,తాచ్డ్ రూఫ్ పందిరి, టాయిలెట్ విత్ Ac Ac Rcc సెప్టిక్ నుయ్యి, తాచ్డ్ క్యాటిల్ షెడ్	నిమ్మ -1, బొప్పాయి -1
332	గ్రామ కంఠం	కమ్మ చింతు S/o వెంకయ్య	మెరక	----	3122.421	Ac షీట్ హౌస్, Ac షీట్ హౌస్, తాచెడ్ ఇల్లు, మట్టి గోడలు. టాచ్డ్ హౌస్, RCC టాయిలెట్, LS సెప్టిక్ ట్యాంక్, అదనపు ఫ్లోరింగ్, Ac షీట్ హౌస్	----
333	గ్రామ కంఠం	బొండ్ల శ్రీరామ రత్నం భర్త ధనకాంతి	మెరక	----	1650.121	Ac షీట్ హౌస్, తచ్డ్ ఇల్లు, మట్టి గోడలు, చెక్క అటక	----
334	గ్రామ కంఠం	ఆర్ సత్యవతి భర్త శ్రీనివాసరావు	మెరక	----	372.219	ac షీట్ హౌస్, cc ఫ్లోరింగ్, ac షీట్ ప్రొజెక్షన్, గోడలకు తగ్గింపు, షటర్	-------
335	గ్రామ కంఠం	షేక్ అక్బర్ పాషా తండ్రి బాబులామ్	మెరక	'4/538	895.134	Ac షీట్ రూఫ్ హౌస్, డిడక్ట్ ఫర్ నో వాల్స్, cc ఫ్లోరింగ్, ఎక్స్టనల్ ఫ్లోరింగ్, టాయిలెట్ విత్ Ac షీట్, సెప్టిక్ నుయ్యి, Ac ఫర్ సెప్టిక్ నుయ్యి, Ac షీట్ రూఫ్ పందిరి నో వాల్స్, డిడక్ట్ ఫర్ నో వాల్స్, cc ఫ్లోరింగ్	జామ -4

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలక రాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూ భాగములను మాత్రమే త్రవ్వుట గాని, తొలగించుట గాని చేయవలెను.

సం/- **సి.వి.ప్రవీణ్ ఆదిత్య,** IAS, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC), **పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం**

9న బ్లాక్ డే

- కేంద్ర బడ్జెట్‌లో కోతలపై కిసాన్ సభ, వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రైతులు, వ్యవసాయ కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర బడ్జెట్‌ను రూపొందించడాన్ని నిరసిస్తూ ఈ నెల 9న బ్లాక్ డే పాటించాలని అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్), అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐఎడబ్ల్యుయు) పిలుపునిచ్చాయి. శనివారం నాడిక్కడ ఆయా సంఘాల కేంద్ర కార్యాలయం (క్యానింగ్ లైన్ 36)లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎఐకెఎస్ ఉపాధ్యక్షులు హన్నన్ మొల్లా, కోశాధికారి పి.కృష్ణప్రసాద్, రాజ్యసభ ఎంపి, ఎఐఎడబ్ల్యుయు సహాయ కార్యదర్శి వి.శివదాసన్ మాట్లాడారు. కేంద్ర బడ్జెట్ దేశంలోని పేదలు, ప్రత్యేకించి రైతులు, శ్రామిక వర్గం, చిన్న ఉత్పత్తిదారులపై దాడి చేసిందని విమర్శించారు. ఉపాధి హామీ, ఆహార సబ్సిడీ, ఎరువుల సబ్సిడీ, బీమా, నీటిపారుదల, వ్యవసాయం, కార్మికులు, అన్ని ఇతర సామాజిక రంగాలకు కేటాయింపులను తగ్గించడం దారుణమన్నారు. 2023 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానన్న తన వాగ్దానాన్ని ప్రధాని మోడీ విస్మరించారని చెప్పారు. దేశంలోని 81 కోట్ల మంది ప్రజలకు బియ్యం, గోధుమలను వరుసగా రూ.2, రూ.3 చొప్పున సబ్సిడీ నిరాకరించారని తెలిపారు. ఎంఎస్‌పి చట్టబద్ధత, సేకరణ వ్యవస్థ, పేద, మధ్యతరగతి రైతులు, వ్యవసాయ కార్మికులకు సమగ్ర రుణమాఫీ కోసం బడ్జెట్‌లో ఎలాంటి చర్యలు లేవని పేర్కొన్నారు. ఉపాధి హామీ కింద రోజుకు రూ.600 కనీస వేతనంతో 200 పనిదినాలు కల్పించాలనే డిమాండ్‌ను తిరస్కరించారని విమర్శించారు.

మోడీ ఎనిమిదేళ్ల పాలనలో ప్రపంచ పేదరిక సూచీలో భారతదేశం స్థానం 55వ ర్యాంక్ నుంచి 107వ ర్యాంక్‌కు దిగజారిందని విమర్శించారు. 2023లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మరింత మందగించనుందని ఐఎంఎఫ్ తెలిపిందని అన్నారు. దేశ ప్రజలపై ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ వ్యవస్థాగత సంక్షోభ ప్రభావాన్ని కేంద్ర బడ్జెట్ ప్రస్తావించ లేదని, దేశ ఆర్థిక వ్యవస్థను రక్షించడానికి తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమైందని పేర్కొన్నారు.

మరోవైపు, ధనిక వర్గాలకు పన్ను మినహాయింపులు, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటీకరించడం, క్రెడిట్ సౌకర్యంతో భారీ లాభదాయక మార్గాలను అందించారని విమర్శించారు. వ్యవసాయానికి సంబంధించిన క్రెడిట్‌లో సింహభాగం వ్యవసాయ వ్యాపారానికి వెళ్తుందని అన్నారు. ఆక్స్‌ఫామ్ నివేదికల ప్రకారం, జనాభాలో 10 శాతం మంది చేతుల్లో దేశంలో 74 శాతం సంపద పోగుపడి ఉందని తెలిపారు. దేశంలో పన్నుల రేటు ఇప్పటికే ఎక్కువగా ఉందని పేర్కొన్న కేంద్ర ప్రభుత్వం వారిపై పన్ను విధించడానికి సిద్ధంగా లేదని విమర్శించారు. అందుబాటులో ఉన్న డేటా ప్రకారం దేశంలో కార్పొరేట్ పన్ను, సంపద పన్ను వరుసగా 15 శాతం - 22 శాతం, 30 శాతం పరిధిలో ఉన్నాయని, ఇటలీలో ఈ పన్ను రేట్లు 23 శాతం - 27 శాతం, 47 శాతం, జపాన్‌లో 15 శాతం - 29.74 శాతం, 55 శాతం, క్యూబాలో 15 శాతం - 30 శాతం, 50 శాతం, చైనాలో వరుసగా 0 శాతం - 25 శాతం, 45 శాతం ఉందని వివరించారు. మోడీ ప్రభుత్వం ధనవంతులపై పన్ను విధించడానికి ఇష్టపడటం లేదని, బదులుగా రైతులకు కనీస మద్దతు ధరను, వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలను నిరాకరించి, మరింత పేదరికంలోకి నెడుతోందని అన్నారు. మోడీ ప్రకటించుకుంటున్న డబుల్ ఇంజన్ ప్రభుత్వం ద్వంద్వ భారతదేశాన్ని సృష్టించిందని, ఒకవైపు సంపన్న కార్పొరేట్ శక్తుల భారతదేశం, మరోవైపు పేదలు రైతులు, కార్మికుల భారతదేశంగా రూపొందించారని విమర్శించారు.

రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ ఈ నెల 9న బ్లాక్ డేగా పాటించాలని ఎఐకెఎస్, ఎఐఎడబ్ల్యుయు దేశంలోని రైతులు, వ్యవసాయ కార్మికులకు పిలుపునిస్తున్నాయని తెలిపారు. బడ్జెట్ ప్రతులను దహనం చేయడం, దిష్టిబొమ్మల దహనం, ప్రదర్శనలు, ధర్నాలు, బహిరంగ సభలు తదితర కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా బ్లాక్ డేని నిర్వహిస్తామని చెప్పారు.

అగ్నివీర్‌కు ఆన్‌లైన్ పరీక్ష

- రిక్రూట్‌మెంట్‌లో మార్పులు

న్యూఢిల్లీ : అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ క్రమంలో మార్పులను భారత సైన్యం ప్రకటించింది. సైన్యంలో చేరాలనుకునే అభ్యర్థులు ముందుగా ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (సిఇఇ)కి హాజరు కావాల్సి వుంటుంది. ఆ తర్వాత శారీరక ధృడత్వ పరీక్షలకు, వైద్య పరీక్షలకు హాజరవుతారు. ఈ రిక్రూట్‌మెంట్ క్రమంలోని మార్పుకు సంబంధించిన అడ్వర్టయిజ్ మెంట్‌లను వివిధ వార్తాపత్రికల్లో ప్రచురిస్తారని సైనిక వర్గాలు తెలిపాయి. ఫిబ్రవరి మధ్యలో ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ అవుతుందని భావిస్తున్నారు. దేశవ్యాప్తంగా దాదాపు 200చోట్ల మొట్టమొదటి ఆన్‌లైన్ సిఇఇ జరుగుతుందని, అందుకు కావాల్సిన ఏర్పాట్లన్నీ ఖరారయ్యాయని ఆ వర్గాలు తెలిపాయి.

రిక్రూట్‌మెంట్ ర్యాలీల సమయంలో పెద్ద సంఖ్యలో యువత గుమిగూడకుండా తగ్గించేందుకు, దేశవ్యాప్తంగా విస్తృత ప్రాంతాలకు సమాచారం చేరడం ఈ మార్పు యొక్క ముఖ్యోద్దేశమని ఆ వర్గాలు తెలిపాయి. భారత సైన్యంలో రిక్రూట్‌మెంట్‌లో పరివర్తనా మార్పులు అన్న శీర్షికతో ప్రముఖ వార్తాపత్రికలో శుక్రవారం ఒక ప్రకటన వచ్చింది. అందులో రిక్రూట్‌మెంట్‌కు చేపట్టే కొత్త మూడంచెల పద్ధతిని వివరించారు. మొదటగా ఆన్‌లైన్‌లో పరీక్ష తర్వాత అర్హులైన వారికి ఫిజికల్ ఫిట్‌నెస్, చివరగా వైద్య పరీక్షలు జరుగుతాయని ఆ ప్రకటన పేర్కొంది.

పోలీసులు చిత్రహింసలకు గురి చేశారు

- జర్నలిస్టు సిద్ధికీ కప్పన్

లక్నో : తనను పోలీసులు చిత్రహింసలకు గురి చేశారని మలయాళ జర్నలిస్టు సిద్ధికీ కప్పన్ తెలిపారు. రెండు సంవత్సరాల నాలుగు మాసాల పాటు జైల్లో వుండి ఈ నెల 2వ తేదీన విడుదలైన కప్పన్ ఢిల్లీ వెళ్లడానికి ముందు లక్నోలో తనను కలిసిన జర్నలిస్టులతో మాట్లాడారు. మావోయిస్టులతో లేదా తీవ్రవాద గ్రూపులతో సంబంధాలు వున్నాయని అంగీకరించేలా తనపై ఒత్తిడి తెచ్చేందుకు వారు ప్రయత్నించారని అన్నారు. నిర్దాక్షిణ్యంగా తనను చితకబాదారని, ఇంటరాగేషన్ సమయంలో అసంబద్ధమైన ప్రశ్నలు అడిగారని తెలిపారు. పోలీసుల కస్టడీలో, జైల్లో ఎదుర్కొన్న అనుభవాలను ఆయన వివరించారు. "ఎన్నోసార్లు నన్ను చెంపదెబ్బలు కొట్టారు. నా కాళ్లపై, పాదాలపై తన్నారు. మావోయిస్టులతో లేదా ఇస్లామిస్ట్ తీవ్రవాదులతో నాకు సంబంధాలున్నాయని అంగీకరించాలంటూ వారు అనేక ప్రయత్నాలు చేశారు." అని చెప్పారు. "ఎన్ని చిత్రహింసలు ఎదురైనా వారి ప్రశ్నలన్నింటికీ నో అన్నదే నా సమాధానం" అని ఆయన స్పష్టం చేశారు. ఎప్పుడైనా పాకిస్తాన్ వెళ్లావా? లేదా గొడ్డు మాంసం తిన్నావా? అంటూ ప్రశ్నలు సంధించారని అన్నారు. అగ్రవర్ణాలకు చెందిన కొందరు దళిత బాలికపై సామూహిక అత్యాచారం చేసి, హత్య చేసిన హత్రాస్ ఘటనపై వార్తలిచ్చేందుకు వెళుతుండగా, 2020 అక్టోబరులో సిద్ధిక్‌ను ఉత్తర ప్రదేశ్ పోలీసులు అరెస్టు చేశారు. పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పిఎఫ్ఐ)తో సంబంధాలున్నాయని, మనీ లాండరింగ్‌కు పాల్పడ్డారంటూ ప్రభుత్వం ఆయనపై ఆరోపణలు చేసింది. వాటిని ఆయన తోసిపుచ్చారు. బెయిల్ వచ్చిన తర్వాత సంతోషంగా వున్నానని, కానీ ఇది అరకొర న్యాయమని ఆయన వ్యాఖ్యానించారు. జైలు నుండి విడుదలైన తర్వాత మాట్లాడుతూ, స్వేచ్ఛకు నిజమైన అర్థం బోధపడిందని అన్నారు. బెయిల్ షరతుల్లో భాగంగా ఆయన దేశ రాజధాని ఢిల్లీలో ఆరు వారాల పాటు వుంటారు. హత్రాస్ కేసులో ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వ, పోలీసుల వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకే తనను జైల్లో పెట్టారని సిద్ధిక్ వ్యాఖ్యానించారు. ఇబ్బందికర పరిస్థితులను నివారించేందుకే ప్రభుత్వం తనను బలి పశువుగా మార్చిందని, హత్రాస్ ఘటనకు మతం రంగు పులమడానికి ప్రయత్నించిందని చెప్పారు. తనపై మోపిన దేశ ద్రోహం, మనీ లాండరింగ్, కుట్ర వంటి ఆరోపణలన్నీ నిరాధారాలని అన్నారు.

బిజెపిని ఓడించండి.. త్రిపురను కాపాడండి

- అగర్తలాలో భారీ ర్యాలీ

అగర్తలా : 'బిజెపి హఠావో.. త్రిపుర బచావో..' నినాదాలతో త్రిపుర రాజధాని అగర్తలా హోరెత్తింది. త్వరలో ఎన్నికలు జరగనున్న త్రిపురలో రాష్ట్రవ్యాప్తంగా వామపక్షాలు విస్తృతంగా ర్యాలీలు, భారీ బహిరంగ సభలు నిర్వహిస్తున్నాయి. బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి త్రిపురలో ప్రజాస్వామ్యాన్ని మంటగలిపి దాడులు నిర్వహిస్తున్న తీరును నిరసిస్తూ వామపక్షాలు, కాంగ్రెస్ అగర్తలలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించాయి.

ఆరోగ్య రంగానికి అరకొరే!

- కేంద్ర బడ్జెట్‌పై పెదవి విరిచిన నిపుణులు

న్యూఢిల్లీ: 2023-24 సంవత్సరానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆరోగ్య రంగానికి చేసిన కేటాయింపులు ఏ మూలకూ చాలవని ఈ రంగానికి చెందిన నిపుణులు పలువురు వ్యాఖ్యానించారు. పెరిగిన ద్రవ్యోల్బణానికి తగినట్టుగా కూడా కేటాయింపులు లేవని వారు చెప్పారు. గత ఏడాది బడ్జెట్‌కు సంబంధించిన సవరించిన అంచనాలను చూస్తే బడ్జెట్‌లో కేటాయించిన వాటిని కూడా ఖర్చు చేయలేదని స్పష్టమవుతోంది. 2023-24 సంవత్సరానికి ఆరోగ్య, కుటుంబ సంక్షేమానికి 86, 175 కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌తో పోల్చితే 3.82 శాతం పెంచినట్లు అనిపించవచ్చు. నిజానికి, కేటాయింపులు తగ్గాయని నిపుణులు పేర్కొన్నారు. అప్పటికి, ఇప్పటికీ పెరిగిన ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకున్నప్పుడు ఈ తగ్గుదల కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని ఆరోగ్య రంగ ఆర్థికవేత్త, ఓ పి జిందాల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఇంద్రాణి ముఖోపాధ్యాయ పేర్కొన్నారు. గత ఏడాది డిసెంబరు చివరి నాటికి ద్రవ్యోల్బణ రేటు 5.5 శాతంగా ఉంది. అలాంటప్పుడు ఆరోగ్య రంగానికి కేటాయింపులు ఆ స్థాయిలో పెరగాలి. కానీ, అలా జరగలేదని ఆయన అన్నారు. ఆరోగ్య రంగం తమకు అంత ప్రధానమైనది కాదని ఈ బడ్జెట్ ద్వారా ప్రభుత్వం స్పష్టంగా సంకేతాలిచ్చిందని పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ మాజీ అధ్యక్షులు కె శ్రీనాథ్ రెడ్డి వ్యాఖ్యానించారు. కోవిడ్ మహమ్మారి దెబ్బకు మరింతగా చితికి పోయిన ఆర్థిక వ్యవస్థను తిరిగి పుంజుకునేలా చేయడంపై దృష్టి పెట్టాల్సిందే. అయితే ఆరోగ్య రంగాన్ని పణంగా పెట్టి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తామనడం ఎంతమాత్రమూ సరికాదని ఆయన అన్నారు. జిడిపిలో 2.1 శాతం దాకా ఆరోగ్య రంగానికి వెచ్చించినట్టు ఆర్థిక మంత్రి చెప్పడంపై ఈ ఇరువురు నిపుణులు సందేహాలు వ్యక్తం చేశారు. వారు వెబ్ పోర్టల్ 'ది వైర్' తో మాట్లాడుతూ, హెల్త్ బడ్జెట్‌లో ఆరోగ్య మెరుగుదలకు సంబంధించిన పథకాలు, ఇతర డిపార్టుమెంట్లలో చేసేవి అన్నీ కలిపి చూపించారా, లేక ఆరోగ్య రంగానికి ప్రత్యేకించి ఈ నిధులు కేటాయించారా అన్నదానిపై స్పష్టత లేదని అన్నారు. 2021-22 కేంద్రబడ్జెట్‌ను సమర్పిస్తూ ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఆనాడు చేసిన ప్రసంగంలో 'హెల్త్ అండ్ వెల్‌నెస్ బడ్జెట్'కు 137 శాతం నిధులు పెంచుతున్నట్లు ఘనంగా ప్రకటించారు. అందులో ఆరోగ్య రంగంతో బాటు హెల్త్ రిసెర్చి, తాగు నీరు, పారిశుధ్యం వంటి ఇతర విభాగాలకు కేటాయించిన నిధులను కలిపి చూపించారు. ఈ బడ్జెట్ పత్రాలు ఇంకో విషయాన్ని కూడా పేర్కొన్నాయి. గత ఆర్థిక సంవత్సరం ఆరోగ్య రంగానికి 83 వేల కోట్లు కేటాయించినట్లు చూపినప్పటికీ, 76,370 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు సవరించిన అంచనా తెలిపింది. ఈ రంగానికి వరుసగా అయిదు ఆర్థిక సంవత్సరాల్లో చేసిన కేటాయింపులను విశ్లేషిస్తే బడ్జెట్ అంచనా కన్నా సవరించిన అంచనా తక్కువగా ఉండడం ఇదే మొదటిసారి అని తేలింది. 2047 నాటికి సికెల్ సెల్ ఎనీమియాను నిర్మూలించడమే లక్ష్యమని సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో 0-40 ఏళ్ల వయోగ్రూపునకు చెందిన 7 కోట్ల మందికి యూనివర్సల్ స్క్రీనింగ్ నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సికెల్ సెల్ ఎనీమియా ఆదివాసీ ప్రాంతాల్లో ప్రతి 86 మందికి ఒకరికి వస్తుందని గిరిజన సంక్షేమ మంత్రిత్వ శాఖ పేర్కొంది. దీనిని ఎదుర్కోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి కట్టుగా కృషి చేయాలని ఆమె కోరారు. అయితే, బడ్జెట్‌లోఈ పద్దు కింద ఎలాంటి కేటాయింపులు చూపలేదు. ఇది నేషనల్ హెల్త్ మిషన్‌లో భాగమేనని ఆరోగ్యమంత్రిత్వ శాఖ వివరణ ఇచ్చింది. అంటే కేంద్రం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వాలు మిగతా భాగాన్ని భరించే వివిధ హెల్త్ స్కీముల్లో భాగంగా దీనిని చేపడతారన్నమాట. ఈ మిషన్‌కు సంబంధించి ఇంతకుమించి వివరాలు పేర్కొనలేదు.

చిలీ అడవుల్లో కార్చిచ్చు.. 13 మంది మృతి

శాంటియాగో : చిలీ దేశంలోని క్వీలాన్ గ్రామీణ ప్రాంతాల్లోని అడవిలో కార్చిచ్చు రాజుకుంది. కార్చిచ్చులో చిక్కుకొని 13మంది మరణించిట్లు అధికారులు తెలిపారు. చిలీ రాజధాని శాంటియాగోకు 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న బయోబయో, నుబుల్ అటవీ ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితిని ప్రకటించినట్లు తెలిపారు. చిలీ అడవుల్లో కార్చిచ్చు కారణంగా 35వేల ఎకరాల్లోని చెట్లు దగ్ధమయ్యాయని, ఈ అగ్నిప్రమాదం వల్ల వేడిగాలులు వీస్తున్నాయని అధికారులు చెప్పారు. ఈ మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నంలో అగ్ని మాపక సిబ్బంది ఒకరు, ఇంకో ఘటనలో అత్యవసర సేవల బృందానికి చెందిన హెలికాప్టర్ కూలిపోవడంతో మరో ఇద్దరు మృతి చెందారు. ఈ కార్చిచ్చుతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడిందని, దగ్గర్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని అధికారులు చెప్పారు.

అత్యవసర పరిస్థితి ప్రకటించిన ప్రభుత్వం

ఇప్పటివరకు వందల ఇళ్లు కాలిపోయాయని హోంమంత్రి కరోలినా తోహా వెల్లడించారు. రానున్న రోజుల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దాంతో చిలీ ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని విధించింది. ఇంకా వేడిగాలులు తీవ్రత పెరిగే అవకాశం ఉందని నేషనల్ ఫారెస్ట్రీ కార్పొరేషన్ హెచ్చరించింది. గతంలో కంటే రెండు రెట్లు అధికంగా అటవీ ప్రాంతం దగ్ధమైనట్లు ప్రభుత్వం వెల్లడించింది.

తల్లిదండ్రులుగా మారనున్న ట్రాన్స్‌జెండర్ జంట

- దేశంలో తొలిసారి

కోజీకోడ్: దేశంలో తొలిసారి కేరళకు చెందిన జహాద్, జియా పావల్ అనే ట్రాన్స్‌జెండర్ జంట మరో నెలలో బిడ్డకు జన్మనివ్వనుంది. 'తల్లి కావాలనుకునే నా కల, తండ్రి కావాలనుకునే తన కోరిక త్వరలో తీరనునున్నాయి.' అని అమ్మాయిలా మారిన జియా పావెల్ ఇన్‌స్టాలో రాసుకొచ్చింది. అబ్బాయిగా మారే చికిత్సను జహాద్ వాయిదా వేసుకుని తల్లి అవుతున్నట్లు పేర్కొంది.

దక్షిణమధ్య రైల్వే
మమ్మల్ని @SCRailwayindia ద్వారా అనుసరించవచ్చు, ద.మ రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.

ఇ-టెండర్ నోటీసు నం.: 02-2023, తేది: 02.02.2023
PUB/0115

భారత రాష్ట్రపతి మరియు సీనియర్ డివిజనల్ ఇంజనీర్/కోర్డినేషన్/గుంతకల్లు తరపున దిగువ పేర్కొన్న పనుల కోసం తాత్కాలిక బాధ్యతలు స్వీకరించేందుకు ఇ-టెండర్‌లు ఆహ్వానించడమైనది.

క్ర.సం.: 01. టెండర్ నం.: ఇఎన్‌జిజి-జిటిఎల్-నార్త్-1340, పని యొక్క వివరణ: గుంతకల్లు డివిజన్: డిఇఎన్/నార్త్ అధికార పరిధి: చిక్కుగూరు స్టేషన్ వద్ద ట్రాక్ మిషీన్ సైడింగ్ ఏర్పాటు, ప్రకటన విలువ: రూ.1,05,25,763.53/- బయానా డిపాజిట్ మొత్తం: రూ.2,02,600.00/-

క్ర.సం.: 02 టెండర్ నం.: ఇఎన్‌జిజి-జిటిఎల్-సౌత్-1341 పని యొక్క వివరణ: (ఎస్ డబ్ల్యూ.1) రేణిగుంట-గూడూరు సెక్షన్: రైల్వే 56/21-23 కి.మీ. వద్ద లెవెల్ క్రాసింగ్ నం.25 మైలెక్-కెవెచ్‌టి స్టేషన్ల మధ్య తొలగింపు మరియు రైల్వే 55/5-7 కి.మీ. వద్ద ఎల్‌సి గేట్ నం.24 ద్వారా ట్రాఫిక్ మళ్లింపు. (ఎస్‌డబ్ల్యూ 2) ఆర్‌యు-జివై సెక్-రైల్వే 167/3-5 కి.మీ. వద్ద ఎల్‌సి నం.81 ఎస్‌ఎఫ్-కెఓయు స్టేషన్ల మధ్య తొలగింపు మరియు ఎస్ ఎఫ్ యార్డ్‌లో రైల్వే 166/7-9 కి.మీ. వద్ద ఎల్‌సి గేట్ నం.80 ద్వారా ట్రాఫిక్ మళ్లింపు. ప్రకటన విలువ: రూ.3,10,82,169.80/-, బయానా డిపాజిట్ మొత్తం: రూ.3,05,400.00/-

క్ర.సం.: 03 టెండర్ నం.: ఇఎన్‌జిజి-జిటిఎల్-(బ్రిడ్జిలు-1342 పని యొక్క వివరణ: జిటిఎల్ డివిజన్: ఎస్ డబ్ల్యూ-1: ఆర్‌యు-జివై సెక్షన్: ఆర్‌యు-జివై సెక్షన్‌లో 176/8-9 కి.మీ. వద్ద బ్రిడ్జి నం.256 యుపి తో స్పాన్ 3+12.20 మీ. యొక్క సిపిఎస్‌సి స్లాబులతో స్టీల్ గిర్డర్ బ్రిడ్జిల భర్తీని ప్రతిపాదించారు. ఎస్‌డబ్ల్యూ-2: జిడిఆర్-ఆర్‌యు సెక్షన్: జిడిఆర్-ఆర్‌యు సెక్షన్‌లో 39-9-11 కి.మీ. వద్ద 46 యుపి (2×12.20కి.మీ) మరియు 17/17-19 కి.మీ. వద్ద 3+12.20 మీ. స్పాన్‌తో బ్రిడ్జి నం.13 యుపి యొక్క పిఎస్‌సి స్లాబులతో స్టీల్ గిర్డర్ బ్రిడ్జిల భర్తీని ప్రతిపాదించారు. ప్రకటన విలువ: రూ.3,71,89,430.66/- బయానా డిపాజిట్ మొత్తం: రూ.3,36,000.00/-

క్ర.సం.: 04 టెండర్ నం. ఇఎన్‌జిజి-జిటిఎల్-(బ్రిడ్జిలు-1343 పని యొక్క వివరణ: జిటిఎల్ డివిజన్- ఆర్‌యు-జివై సెక్షన్‌లో 321/28-30 కి.మీ. వద్ద 45 డిగ్రీలు వక్రంగా ఉన్న (2×9.00(ఎస్‌క్యూ) 10.20 (ఎస్‌కె) పిఎస్‌సి స్లాబులతో యుపి మరియు డిఎన్ స్టీల్ బ్రిడ్జి నం.648 భర్తీని ప్రతిపాదించారు. ప్రకటన విలువ: రూ.1,66,80,847.98/- బయానా డిపాజిట్ మొత్తం: రూ.2,33,400.00/-

క్ర.సం.: 05 టెండర్ నం. ఇఎన్‌జిజి-జిటిఎల్-కూర్డ్-1344 పని యొక్క వివరణ: గుంతకల్లు: హనుమాన్ నగర్, నార్త్ కాలనీలో క్వార్టర్ల కోసం దెబ్బతిన్న తలుపులు మరియు కిటికీలు డ్రైనేజీ కనెక్షన్లతో పాటు పై కప్పు లీకేజీలు, ఫ్లోరింగ్, డ్రైన్ ఇన్‌స్పెక్షన్ ఛాంబర్లు, ఇడబ్ల్యూసి/ఐడబ్ల్యూసి వంటి శానిటరీ ఫిట్టింగులులను మార్చడం. ప్రకటన విలువ: రూ.79,82,528.70/- బయానా డిపాజిట్ మొత్తం: రూ.1,59,700.00/-

ముగింపు తేదీ మరియు సమయం: 28.02.2023, మ.3.00గం.

బిడ్ డాక్యుమెంట్లు మరియు ఇతర వివరాల కొరకు http://ireps.gov.in లాగిన్ అవ్వండి. సవరణ ఏదైనా ఉంటే ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది.

డివిజనల్ రైల్వే మేనేజర్, వర్క్స్, గుంతకల్లు.

ఓపెన్ ఇ-టెండర్ నోటీసు నం.: B/E.EGS/15/2022-23 Dt. 03.02.2023
PUB/0116

బి/ఇ.ఇజిఎస్/15/2022-23 తేది. 03.02.2023 భారత రాష్ట్రపతి మరియు దిగువసంతకందారులు తరపున క్రింది వివరించిన తేదీలలో 3.00గం. వరకు ఇ-టెండర్లను ఆహ్వానించడమైనది.

క్ర.సం.: 01, టెండర్ నం.: బి/ఇ.29/1/ఇజిఎస్/26/22-23 పని పేరు: 1) నూజివీడు-ఎడిఇఎన్/బిఆర్/నార్త్/బిజెడ్ఎ అధికార పరిధి కింద ఎస్ఎస్ఇ/బిఆర్/II/ఆర్‌జెవై యొక్క నూజివీడు స్టేషన్ వద్ద కొత్త ఎఫ్‌ఓబి కేటాయింపు. 2) ఎడిఇఎన్/బిఆర్/నార్త్/బిజెడ్ఎ అధికార పరిధి కింద ఎస్ఎస్ఇ/బిఆర్/I/ఆర్‌జెవై అనపర్తి స్టేషన్‌లో ఇప్పటికే ఉన్న ఎఫ్‌ఓబి స్థానంలో 3.0 మీ. వెడల్పు గల గ్యాంగ్ వే తో కొత్త ఎఫ్‌ఓబి భర్తీ. 3) ఎడిఇఎన్/బిఆర్/నార్త్/బిజెడ్ఎ అధికార పరిధి కింద ఎస్ఎస్ఇ/బిఆర్/I/ఆర్‌జెవై పిఠాపురం స్టేషన్‌లో ఇప్పటికే ఉన్న ఎఫ్‌ఓబి స్థానంలో 3.0 మీ. వెడల్పు గల గ్యాంగ్ వే తో కొత్త ఎఫ్‌ఓబి భర్తీ. 4) అన్నవరం-ఎడిఇఎన్/బిఆర్/నార్త్/బిజెడ్ఎ అధికార పరిధి కింద ఎస్ఎస్ఇ/బిఆర్/I/ఆర్‌జెవై అన్నవరం స్టేషన్ వద్ద 6.0 మీ. వెడల్పు గ్యాంగ్ వే యొక్క కొత్త ఎఫ్‌ఓబి కేటాయింపు. 5) నర్సీపట్నం రోడ్డు: ఎడిఇఎన్/నార్త్/బిజెడ్ఎ అధికార పరిధి కింద ఎస్ఎస్ఇ/బిఆర్/I/ఆర్‌జెవై యొక్క నర్సీపట్నం రోడ్డు వద్ద ఇప్పటికే ఉన్న ఎఫ్‌ఓబి స్థానంలో 3.0 మీ. వెడల్పు గ్యాంగ్ వే తో కొత్త ఎఫ్‌ఓబి భర్తీ. 6) తెనాలి జంక్షన్- ఎడిఇఎన్/బిఆర్/సౌత్/బిజెడ్ఎ అధికార పరిధి కింద ఎస్ఎస్ఇ/బిఆర్/I/బిజెడ్ఎ యొక్క తెనాలి స్టేషన్ వద్ద ఇప్పటికే ఉన్న ఎఫ్‌ఓబి కి అదనపు గ్యాంగ్ మార్గాన్ని అందించడం. 7) బాపట్ల- ఎడిఇఎన్/బిఆర్/సౌత్/బిజెడ్ఎ అధికార పరిధి కింద ఎస్ఎస్ఇ/బిఆర్/I/బిజెడ్ఎ యొక్క బాపట్ల స్టేషన్‌లో ఇప్పటికే ఉన్న ఎఫ్‌ఓబి స్థానంలో 6.0 మీ. వెడల్పు గ్యాంగ్ మార్గం కొత్త ఎఫ్‌ఓబి భర్తీ. 8) తణుకు- ఎడిఇఎన్/బిఆర్/నార్త్/బిజెడ్ఎ అధికార పరిధి కింద ఎస్ఎస్ఇ/బిఆర్/I/ఆర్‌జెవై యొక్క తణుకు స్టేషన్‌లో ఇప్పటికే ఉన్న ఎఫ్‌ఓబి స్థానంలో 3.0 మీ. వెడల్పు గ్యాంగ్ మార్గం తో కొత్త ఎఫ్‌ఓబి భర్తీ. 9) దక్షిణం వైపున పి.ఎఫ్. నం.లు. 1,2 మరియు 3ని కలుపుతూ 6.0 మీ. గ్యాంగ్ మార్గంతో కొత్త 2వ ఎఫ్‌ఓబి ఏర్పాటు- విద్యుత్ సరఫరా ఏర్పాటు. టెండర్ విలువ: రూ.30,69,121/-, ఇ.ఎమ్.డి./బిడ్ సెక్యూరిటీ (రూ): 61,400/-, పూర్తి కాలం: 12 నెలలు, టెండర్ డాక్యుమెంట్ యొక్క ఖరీదు: శూన్యం, ముగింపు తేది: 27.02.2023

క్ర.సం.: 02 టెండర్ నం.: బి/ఇ.29/I/ఇజిఎస్/28/22-23, పని పేరు: 1) ఎన్ఎస్‌పి:- నరసింగపల్లి స్టేషన్‌లో ప్లాట్‌ఫారం ఎత్తు పెరగడంతో కొత్త ఎఫ్‌ఓబి నిర్మాణం. 2) జిఎల్‌యు:- గుల్లిపాడు స్టేషన్‌లో ప్లాట్‌ఫారం ఎత్తు పెరగడంతో కొత్త ఎఫ్‌ఓబి నిర్మాణం. 3) ఆర్‌విడి:- రవికంపాడు స్టేషన్‌లో స్టేషన్‌లో ప్లాట్‌ఫారం ఎత్తు పెరగడంతో కొత్త ఎఫ్‌ఓబి నిర్మాణం.- విద్యుత్ సరఫరా ఏర్పాట్లు. టెండర్ విలువ: రూ.3,06,935/-, ఇ.ఎమ్.డి./బిడ్ సెక్యూరిటీ (రూ.): రూ. 26,100/- టెండర్ డాక్యుమెంట్ ఖరీదు: శూన్యం, ముగింపు తేది: 27.02.2023

ఏదైనా టెండర్ కోసం ఏవైనా మార్పులు/సవరణలను గమనించడానికి టెండర్ ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్ "www.ireps.gov.in" సందర్శించాలని భావి టెండరర్లను సూచించడమైనది.

A0172 — **డివిజనల్ రైల్వే మేనేజర్, (ఎలెక్ట్రికల్), విజయవాడ**

తదుపరి టెండర్ నియమాలు/వివరాలు మరియు టెండర్ డాక్యుమెంట్ల డౌన్‌లోడ్ కోసం దయచేసి వెబ్‌సైట్ https:www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in ని సందర్శించండి.

సుమధుర వాణి

'తెలి మంచు కరిగింది.. తలుపు తీయనా ప్రభూ..
ఇల గొంతు వణికింది పిలుపు నీయనా ప్రభూ..' అంటూ
వేకువజామున మేలుకొలిపే ఆ స్వరం మూగబోయింది.
తొలితరం గాయనీమణుల్లో సుశీల, జానకి వంటి హేమాహేమీల
సరసన తనకంటూ ప్రత్యేక స్థానం కల్పించుకున్న వాణీజయరాం
గాత్రం సంగీత భాండాగారం. హిందీ సినిమాలతో ఆమె కెరియర్
ప్రారంభమైనా దక్షిణాది చిత్రాలలోనే ఎక్కువ పాటలు పాడారు.
తెలుగులో తక్కువ పాటలే పాడినా అవన్నీ ఆణిముత్యాలే..

ఎన్నో పాటల మేటి

సున్నితమైన స్వరం.. గాంధర్వ గానం, హృదయస్పందననివ్వగలిగే స్వరం, గాత్రం... వాణీజయరాం. ఆమె తెలుగు చిత్రాల్లో పాడిన ఆమె పాటలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. ఎవర్‌గ్రీన్‌గా నిలిచాయి. సీతాకోక చిలుక చిత్రంలో 'మిన్నేటి సూరీడు వచ్చేనమ్మా' పాట యువత గుండెల్లో చాన్నాళ్లు మారుమోగింది. పూజలో 'ఎన్నెన్నో జన్మల బంధం', ఘర్షణలో ' కురిసే విరిజల్లులే..', 'ఒక బృందావనం, 'రోజాలో లేత వన్నెలే' పాటలు, శృతిలయలు చిత్రంలో ' ఇన్ని రాశుల ఉనికీ' వంటి పాటలు రసరమ్యంగా పాడారు. స్వాతి కిరణంలో 'తెర మంచు తీసింది, 'శృతి నీవు..గతి నీవు', 'ప్రణతి ప్రణతి..' , 'ఆనతినీయరా హరా' వంటి పాటలు ఆమె గాత్రంతో ప్రేక్షకులను రంజింపజేశారు. స్వర్ణకమంలో 'అందెల రవమిది పదములదా...' పాటలు తెలుగు రాష్ట్ర ప్రజలను ఎంతగానో గుర్తిండిపోతాయి. శంకరాభరణం సినిమాలో 'దొరకునా ఇటువంటి సేవా' అనే అద్భుతమైన కంఠంతో పాడి జాతీయ అవార్డు దక్కించుకున్నారు. ఇంకా మరెన్నో ఆమె పాడిన పాటలు తెలుగు ప్రజల హృదయాల్లో ఆణిముత్యాల్లా చిరకాలం నిలిచి ఉంటాయి.

జాతీయ గౌరవాలు

గాయని వాణి జయరాంకు భారత ప్రభుత్వం ఈ సంవత్సరం(2023) పద్మ భూషణ్ అవార్డు ప్రకటించింది. ఎన్నో చలన చిత్ర అవార్డులు అందుకున్నారు. మలయాళం, తమిళం, తెలుగులో ఉత్తమ మహిళా నేపథ్య గాయనిగా, గాన కోకిల అవార్డులు అందుకున్నారు. 60వ సౌత్ ఇండియన్ ఫిల్మ్‌ఫేర్ అవార్డు, గుజరాత్, తమిళనాడు, తెలుగు, ఒడిశా రాష్ట్రాల నుంచి బెస్ట్ ఫిమేల్ ప్లేబ్యాక్ సింగర్‌గా, పండిట్ రవిశంకర్ తీసిన 'మీరా' చిత్రంలో ఆమె పాటలకు ఫిల్మ్ వరల్డ్ అవార్డు అందుకున్నారు. తమిళ చలనచిత్ర సంగీతానికి ఆమె చేసిన కృషికి తమిళనాడు రాష్ట్రం నుంచి కలైమామణి అవార్డు వరించింది. 'సంగీత్ పీత్ సమ్మాన్' పురస్కారం పొందిన అతి పిన్న వయస్కురాలీగా గుర్తింపు పొందారు. తమిళనాడు ప్రభుత్వం నుండి లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు, 'కముకర', ' ముద్ర అవార్డ్ ఆఫ్ ఎక్సలెన్స్' ' సుబ్రహ్మణ్య భారతి' హైదరాబాద్‌లో రేడియో మిర్చి లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్నారు. 'ఆసియావిజన్ అవార్డ్స్', 'ఒలాంజలి కురువి' పాటకు ఉత్తమ నేపథ్య గాయనిగా, కన్నడసన్‌గా, లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్, ఉత్తమ యుగళగీతంగా, సుబ్బులక్ష్మి, వనిత ఫిల్మ్, ఘంటసాల జాతీయ అవార్డు, న్యూయార్క్‌లో 'నార్త్ అమెరికన్ ఫిల్మ్ అవార్డ్స్', ప్రవాసీ ఎక్స్‌ప్రెస్ అవార్డులు అందుకున్నారు.

ప్రముఖ గాయకుల నివాళి

వాణి అమ్మ ఆకస్మాత్తుగా మరణించడం షాక్‌లా అనిపించింది. మొదట నమ్మలేకపోయా. రెండు రోజుల క్రితమే ఆమెతో మాట్లాడాను. బహుభాషా గాయకురాలు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలి.

- చిత్ర, గాయని.

లెజెండరీ సింగర్ వాణి జైరామ్ అమ్మ ఇక లేరు అనే కఠినమైన వాస్తవాన్ని అంగీకరించలేను. కొద్ది రోజుల క్రితం ఆమెను కలిశా. ఆగస్టులో రాబోయే 'మలై' చిత్రంలో ఆమెచేత రికార్డు చేయించాను. ఆమె మరణ వార్త విని షాక్‌లో ఉన్నా.

-డి.ఇమ్మాన్, సంగీత దర్శకుడు.

కవితలు, కచేరీలు..

పాటలు పాడడమే కాదు.. కవితలు, కచేరీలు కూడా చేసిన వాణి పదేళ్ల నుండే రేడియోలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేవారు. పాటలు, కవితలు చదివేవారు. దాదాపు పదేళ్లపాటు రేడియో ప్రస్థానం సాగింది. కర్నాటక సంగీతంలో మంచి ప్రావీణ్యం సంపాదించిన ఆమె గాయనిగా కొనసాగుతున్నా ఎన్నో కచేరీలు, గజల్స్, భజన్స్‌లో పాల్గొన్నారు. రోజుకు 14 నుండి 15 పాటలు పాడి తీరికలేని సమయం గడిపేవారు.

'మానస సంచరరే.. బ్రహ్మణి మానస సంచరరే..'నని వీనులవిందైన శ్రావ్యసంగీతం వినిపించారు. 'దొరకునా ఇటువంటి సేవ.. నీ పద రాజీవముల చేరు.. నిర్వాణ సోపాన మధిరోహణము సేయు త్రోవ.. దొరకునా... ఇటువంటి సేవ..' అని శంకరశాస్త్రి శిష్యుని స్వరం నుండి వినిపించే గొంతు ఆమెదే..

'ఆనతి నీయరా హరా... ఆనతి నీయరా హరా...' అంటూ స్వాతికిరణం పాట ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తుంది. సంగీత ప్రాధాన్యమున్న పాటలే కాదు, ఆమె స్వరం నుంచి హుషారు గొలిపే పాటలు కూడా పాడించారు సంగీత దర్శకులు. 'ఎన్నెన్నో జన్మల బంధం నీదీ నాదీ.. ఎన్నటికీ మాయని మమత నీదీ నాదీ...' అంటూ సాగే ఆమె స్వరంలోనిదే.. శ్రావ్యమైన ఆ గొంతు నుండే 'నువ్వడిగింది ఏనాడైనా లేదన్నానా.. నువ్ రమ్మంటే ఎక్కడికైనా రానన్నానా..' అనే యుగళగీతం కూడా పాడి చూపారు. 'మిన్నేటి సూరీడు వచ్చెనమ్మ.. పల్లె కోనేటి తామర్లు విచ్చెనమ్మ..' అంటూ హుషారు గొలిపే పాట ఆమె స్వరంలోనిదే..

ఆమె పాడిన ప్రతి పాటా ఓ ఆణిముత్యం. ఆమె గొంతు పరిచయం కాని తెలుగువారే కాదు.. భారతీయులే ఉండరు. ఎందుకంటే తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, ఒడిస్సి, భోజ్‌పురి, హిందీ... మొత్తం 14 భాషల్లో దాదాపు 10 వేల పాటలు పాడిన అద్భుత గానం ఆమెది. ఆమె జీవితమంతా సంగీత సాధనలోనే గడిపారు. 'సంగీతమంటే సినిమా పాటలే కాదు.. సంగీతమంటే ఓ మహాసముద్రం. ఎంత ఈదినా ఇంకా మిగిలే వుంటుంది' అని ఎప్పుడూ అనేవారు.

తెలుగులో ఎస్‌పి కోదండపాణి ఆహ్వానం మేరకు 'అభిమానవంతులు' సినిమాలో 'ఎప్పటి వలె కాదురా.. నా స్వామి.. ఎప్పటి వలె కాదురా..' అనే పాట పాడారు జయరాం. వెంపటి చినసత్యం కొరియోగ్రఫీలో శోభానాయుడు నాట్యం తోడైన ఆ పాట ఎప్పటికీ ఎవర్‌గ్రీన్. 1970లో హిందీ ప్లేబ్లాక్ గాయనిగా ఆమె ప్రస్థానం మొదలైంది. రిషికేష్ ముఖర్జీ దర్శకత్వంలో వసంత్ దేశాయ్ సంగీతం అందించిన 'గుడ్డి' సినిమాలో 'బోలి రే... 'బోలి రే..' అంటూ సాగే పాటను తొలిసారి ఆలపించారు. జయాబచ్చన్ మొదటి సినిమా కూడా అదే.. మొదటిపాటకే ఆమె కీర్తి దశదిశలా వ్యాపించింది. జయాబచ్చన్ ఒక్కరే కాదు.. శ్రీదేవి, రేఖ, షబనాఅజ్మీ వంటి ఎంతోమంది హీరోయిన్ల తొలి చిత్రాలకు ఆమె గాత్రం అందించారు.

తెలుగు మూలాలు

1945 నవంబరు 30న తమిళనాడులోని వెల్లూరులో ఓ సంగీత కుటుంబంలో వాణీ జయరాం జన్మించారు. ఆమె అసలు పేరు కలైవాణి. తల్లి పద్మావతి, తండ్రి దొరైస్వామి. పద్మావతి కర్నూలుకు చెందిన వారు. ఆమెకు సంగీతం అంటే చాలా ఇష్టం. వివాహానంతరం భర్తతో పాటు పద్మావతి తమిళనాడుకు వెళ్లారు. అక్కడే ఆరుగురు ఆడపిల్లలు, ముగ్గురు మగపిల్లలు కలిగారు. వారిలో ఒకరే వాణీ జయరాం. పద్మావతి తండ్రి ఆంధ్రా డిఎస్‌పిగా పనిచేశారని వాణీ ఒక సందర్భంలో గుర్తుచేసుకున్నారు.

సంగీత పాఠాలు ఇలా మొదలయ్యాయి..

సంగీతంపైన తల్లికి ఉన్న మక్కువ పిల్లలందరికీ ఒంటబట్టింది. వాణీకి మరికాస్త అబ్బింది. ఆమె రెండేళ్లకే కూని రాగాలు తీసేవారంట. ఎవరు ఏ రాగంలో పాడితే ఆ రాగం చెప్పేవారంట. ఆమె ఆసక్తిని గమనించి స్థానికంగా ఉన్న సంగీతం మాస్టారు కడలూరు శ్రీనివాస్ అయ్యంగార్ దగ్గర చేర్పించారు. అలా ఐదేళ్లకే క్లిష్టమైన రాగాలు నేర్చుకోవడం మొదలుపెట్టారు వాణీ జయరాం.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగి

వెల్లూరులో పుట్టిన వాణీకి సికింద్రాబాద్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగం వచ్చింది. అక్కడ ఉద్యోగం చేస్తుండగానే జయరాంతో వివాహం నిశ్చయమైంది. జయరాం బొంబాయిలో ఉద్యోగం చేసేవారు. పెళ్లి తరువాత వాణీ కూడా అక్కడికి బదిలీ చేయించుకున్నారు.

హిందీ అరంగేట్రం..

ఉస్తాద్ ఆధ్వర్యంలో బొంబాయిలో ఎన్నో కచేరీలు చేసిన ఆమెను ఆయన స్నేహితుడు వసంత్ దేశాయ్ ఒకసారి కలిశారు. ఉస్తాద్‌తో ఉన్న పరిచయంతో ఆమెను ఇండస్ట్రీకి ఆహ్వానించారు. అలా వాణీ అరంగేట్రం బాలీవుడ్‌లో మొదలైంది.

రక్తం రంగు అందరిదీఒక్కటే!

మతసామరస్యం గురించి చెబుతూ.. 'క్రిష్టియన్‌కి నీలం రంగులో, ముస్లింలకు ఆకుపచ్చగా, హిందువులకు సింధూరం రంగులో రక్తం ఉండదు. అందరికీ ఒకేలా ఉంటుంది. కాని ఎందుకు ఘర్షణ పడతారు?. ఇవన్నీ మనుషులు సృష్టించుకున్న వ్యత్యాసాలే' అంటారు ఒక సందర్భంలో. ఎక్కువగా వివేకానంద పుస్తకాలు చదువుతానని చెప్పే వాణీజయరాంకు డ్రాయింగ్ అంటే చాలా ఇష్టం. పెయింటింగ్ కూడా వేసేవారు. కవితలు, పాటలు రాసేవారు.

సినిమా పాటలంటే చాలా ఇష్టం

స్వతహాగా వాణీజయరాం ఇంట్లో సినిమా పాటలను ఇష్టపడేవారు కాదు, కానీ వాణీకి చిన్నప్పటి నుండీ సినిమా పాటలంటే చాలా ఇష్టం. ఇంట్లో వారు వింటే తిడతారని భయపడి చాలా తక్కువ సౌండ్‌తో వినేవారంట. తమిళనాడులో పుట్టిపెరిగిన వాణీకి 'హిందీ పాటలంటే చెవి కోసుకునేదాన్న'ని చాలా సందర్భాల్లో చెప్పేవారు. హిందీ భాషపై ఆమెకు చాలా పట్టు వుండేది. అనర్గళంగా మాట్లాడేవారు. రాసేవారు. ఆ చొరవే ఆమెను హిందీ సినిమా రంగంలోనూ రాణించేలా చేసింది.



జయరాంకు కూడా సంగీతమంటే ప్రాణం. సితార వాయించేవారు. వాణీని చేసుకోవడానికి కారణం కూడా ఆమెకు సంగీతంలో గల ప్రావీణ్యమేనని ఆయన ఒక సందర్భంలో చెప్పారు. స్వతహాగా సంగీతాభిమాని అయిన జయరాం వాణీని హిందూస్తాని సంగీతం నేర్చుకోమని ప్రోత్సహించారు. అలా ఉస్తాద్ అబ్దుల్ రెహమా హాజాబ్ వద్ద హిందూస్తానీ నేర్చుకునేందుకు సిద్ధమైన ఆమె రోజుకు 18 గంటలు సంగీత సాధనలోనే గడిపేవారు. రోజూ జ్వరం కూడా వచ్చేది. అయినా సాధన ఆపలేదు. ఉస్తాద్ సూచన మేరకు పూర్తి కాలం సంగీతసాధనలో గడిపేందుకు ఉద్యోగాన్నీ వదులుకున్నారు. ఇంత కఠోర సాధన చేసిన ఆమె ఆ తరువాత కాలంలో ఎంతో ఉన్నత శిఖరాలకు ఎగబాకారు.

అతిరధ మహారథుల సంగీత సారధ్యంలో వేల పాటలు పాడారు. దేశవిదేశాల్లో ఎన్నో కచేరీలు చేశారు. కొత్తదనం కోరుకున్న ప్రతి దర్శకుడు ఆమె పాటతోనే సినిమా ఆరంభించేవారు. అంతలా మంత్రముగ్ధులను చేసిన ఆ గొంతు ఎప్పటికీ సజీవంగా వినిపిస్తూనే ఉంటుంది.

అన్నింటా మెరిసే అరుణిమను

హాయ్ ఫ్రెండ్స్! నా పేరు అరుణిమ. టోంకిన్స్ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్నా. చాలా యాక్టివిటీస్ పాల్గొని నన్ను అభివృద్ధి చేసుకుంటున్నా. చిత్రకళ, గోల్ఫ్ కౌట్స్, స్విమ్మింగ్ చేస్తా. చదువుకుంటూనే వీటిని నేర్చుకున్నా. గతంలో ఎన్నో ఆర్ట్ పోటీల్లో పాల్గొని చాలా బహుమతులు గెలిచా. ఊహ తెలియని వయసు నుంచే మా అమ్మ నా చేతికి బ్రష్ ఇచ్చింది. దాంతో బొమ్మలు గీయడం, వాటికి రంగులు దిద్దడం అలవాటైంది. వేసవి, క్రిస్మస్ సెలవుల్లో రోజంతా కూర్చొని బొమ్మలు గీస్తూ ఉంటా. దాంతో ఇల్లంతా ఆర్ట్ ఎగ్జిబిషన్‌లా మారిపోతుంది. ఇంకా బాగా గీయాలన్న ఆసక్తితో ఓ అమెరికన్ దగ్గరకు వెళ్లా. వారు గీసే శైలి నేర్చుకున్నా. మరి కొంతకాలానికి ఇండియన్ ఆర్టిస్ట్ దగ్గరకు వెళ్లా. తంజావూర్ ఆర్ట్ తెలుసుకున్నా. అందుకే నేను గీసిన బొమ్మల్లో రెండు రకాల శైలుల రంగులు మిళితంగా కనిపిస్తాయి. ఆన్‌లైన్‌లో అక్రెలిక్, ఆయిల్ పెయింటింగ్ నేర్చుకున్నా. ఈ నైపుణ్యంతో గీసిన బొమ్మలను అమ్మకు, స్నేహితులకు, పరిచయం ఉన్న వారికి బహుమతులుగా ఇస్తూ ఉంటా. అమెరికాలో జరిగే అన్ని రకాల ఆర్ట్ పోటీల్లో పాల్గొనడం అలవాటైంది. బహుమతులు కన్నా పోటీల్లో పాల్గొనడం అంటేనే నాకు ఇష్టం. బొమ్మకు రంగు అద్దేటప్పుడు సమయం చాలా వృథా అవుతుంది. అయినా ఓపిగ్గా గీస్తా. తర్వాత అది చూసి అందరూ ఇచ్చే ప్రశంసలు నాకు చాలా బలాన్ని ఇస్తాయి. అంతేకాదు..సోషల్ సర్వీస్ గర్ల్ స్కౌట్స్‌లో పాల్గొని యానిమల్ సెంటర్‌లో వాలంటీర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నా. ఇంటి దగ్గర అమ్మిన కుక్కీస్ వల్ల వచ్చిన డబ్బుతో మెంటల్ హెల్త్ వాళ్ల కోసం ఖర్చు పెడుతున్నా.

సెకండ్ గ్రేడ్‌లో ఉన్నప్పుడు గోల్ఫ్ కౌట్స్‌లో జాయిన్ అయ్యా. స్కూలు నుంచి ఆడే క్రమంలో మరింత ఏకాగ్రత పెడతా. ఉదయం ఆరుగంటల నుంచి గ్రౌండ్‌కు వచ్చి సాధన చేస్తా. నా అపోనెంట్ స్కోర్‌ను కూడా నోట్ చేయడం అలవాటు చేసుకున్నా. గత ఏడాది జరిగిన పోటీల్లో పాల్గొని మొదటి బహుమతులు సాధించా. నా ఆట తీరు, ప్రతిభను గుర్తించి స్కూల్లో గోల్ఫ్ టీంలో ఈ సంవత్సరం స్థానం దక్కింది. చాలా సంతోషంగా ఉంది. ఇక నాకు ఎంతో ఇష్టమైనది స్విమ్మింగ్. నాకు ఏడాది వయస్సు ఉన్నప్పుడే అమ్మ ఈత చేయించింది. అప్పుడు మేము సింగపూర్‌లో ఉన్నాం. ఇక్కడకు వచ్చాకా వైఎంసిఎ స్విమ్మింగ్‌లో చేర్పించింది. అన్ని లెవెల్స్ పూర్తి చేశా. తర్వాత అక్వాటిక్స్ స్విమ్‌లో జాయిన్ అయ్యా. ఇక్కడ నాలో పోటీ తత్వాన్ని పెరిగింది. ఈ సంవత్సరం స్కూలు నుంచి స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొంటున్నా. ఏమైనా మెడల్స్ సాధిస్తే తప్పకుండా మీతో షేర్ చేసుకుంటా. బై..బై..

- పార అరుణిమ
అమెరికా

నేను గీసిన బొమ్మ

నవీన దళాయి,
4వ తరగతి,
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,
బొరివంక,
కవిటి, శ్రీకాకుళం జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

---

యుఎఇ వేదికగా ఆసియాకప్

భారత్, పాక్ క్రికెట్ బోర్డుల నిర్ణయం, సెప్టెంబర్‌లో టోర్నీ

ముంబయి: ఈ ఏడాది పాకిస్తాన్‌లో జరగాల్సిన ఆసియాకప్ టోర్నీ వేదిక మారింది. టోర్నీకి ఆతిథ్యమిచ్చే పాకిస్తాన్‌కు భారత జట్టును పంపేందుకు బిసిసిఐ విముఖత చూపడమే ఇందుకు కారణం. దీంతో తటస్థ వేదికపై టోర్నీ నిర్వహించేందుకు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు నిర్ణయించింది. ఈ క్రమంలో యుఎఇ వేదికగా ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఆసియాకప్ టోర్నీ జరగనున్నట్లు ఇరుదేశాల క్రికెట్‌బోర్డులు ఓ నిర్ణయానికి వచ్చాయి.

బిసిసిఐ సెక్రటరీ జే షా మరియు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ నజమ్ శెట్టి తొలిసారి పర్యువల్‌గా సమావేశమై తటస్థవేదికపై టోర్నీ నిర్ణయానికి ఆమోదం తెలిపారు. శనివారం జరిగిన ఆసియా క్రికెట్ కౌన్సిల్(ఎసిసి) పర్యువల్ సమావేశానికి ఆసియా క్రికెట్ జట్ల అధ్యక్షులందరూ పాల్గొన్నారు.

ఈ సమావేశంలో ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ అసోసియేషన్‌కు కేటాయించిన వార్షిక బడ్జెట్‌ను ఆరు నుంచి 15శాతానికి పెంచాలని తీర్మానించాయి. ఆఫ్ఘనిస్తాన్ మహిళల జట్టుపై తాలిబాన్లు ఉక్కుపాదం నిలపడంతో ఆ సమస్యను ఓ కొలిక్కి తీసుకొచ్చేందుకు ప్రయత్నించాలని నిర్ణయించారు. టోర్నీ టి20 ఫార్మాట్‌లో జరగ్గా.. ఈసారి మాత్రం వన్డే ఫార్మాట్‌లోనే జరగనుంది. గత ఏడాది దుబాయ్ వేదికగా జరిగిన ఆసియాకప్ టైటిల్‌ను పాకిస్తాన్ జట్టు చేజిక్కించుకున్న సంగతి తెలిసిందే. ఆ జట్టు ఫైనల్లో పాకిస్తాన్‌ను ఓడించి టైటిల్‌ను ఎగరేసుకుపోయింది.

దీపా కర్మాకర్‌పై నిషేధం

డోపింగ్ టెస్ట్‌లో పాజిటివ్‌గా నిర్ధారణ



న్యూఢిల్లీ: భారత స్టార్ మహిళా జిమ్నాస్ట్ దీపా కర్మాకర్‌పై డోపింగ్ పరీక్షల్లో పాజిటివ్‌గా తేలింది. నిషేధిత ఉత్ప్రే రకం హిగనమైన్‌ను ఉపయోగించినట్లు పరీక్షల్లో నిర్ధారణ అయింది. ఇంటర్నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(నాడా) శనివారం ఈ విషయాన్ని వెల్లడించింది. 2021 అక్టోబర్ 11న సేకరించిన శాంపిల్‌ను పరీక్షించగా పాజిటివ్‌గా తేలినట్లు నాడా పేర్కొంది. దీంతో ఆమెపై జులై 10వరకు(21 నెలలు) నిషేధం విధిస్తున్నట్లు ఆ కాలంలో ఆమె పాల్గొన్న అన్ని టోర్నీల్లోని ఫలితాలను పరిగణనలోకి తీసుకోవద్దని వెల్లడించింది.

సుమిత్ గెలుపు.. బాంబ్రి ఓటమి..

భారత్-డెన్మార్క్ డేవిస్ కప్ ప్లే-ఆఫ్

న్యూఢిల్లీ: డేవిస్ కప్ ప్లే-ఆఫ్‌లో భాగంగా డెన్మార్క్‌తో జరుగుతున్న పోటీల్లో భారత్ ఒక మ్యాచ్‌లో గెలిచి, మరో మ్యాచ్‌లో ఓటమిపాలైంది. శనివారం జరిగిన పురుషుల సింగిల్స్‌లో తొలి మ్యాచ్‌లో యుకీ బాంబ్రి ప్రపంచ 9వ ర్యాంకర్ హెూల్గర్ రూనీ చేతిలో 2-6, 2-6తో ఓటమిపాలయ్యాడు. దీంతో భారత్ 0-1తో వెనుకబడింది. రెండో సింగిల్స్‌లో సుమిత్ సంచలనానికి తెరలేపాడు. రెండో సింగిల్స్‌లో సుమిత్ 4-6, 6-4, 6-4తో డెన్మార్క్ యువ ఆటగాడు అగస్ట్ హెూల్‌గ్రీన్‌ను ఓడించాడు. ఈ మ్యాచ్ 2గంటల 27నిమిషాలసేపు సాగింది. ర్యాంకింగ్స్‌లో సుమిత్ 506, హెూల్మ్‌గ్రీన్ 484వ ఉన్నారు. నేడు పురుషుల డబుల్స్, రేపు రివర్స్ సింగిల్స్ పోటీలు జరగనున్నాయి.

సెమీస్‌కు సౌరాష్ట్ర

క్వార్టర్స్‌లో పంజాబ్‌పై 71పరుగుల తేడాతో గెలుపు

రాజ్‌కోట్: రంజీట్రోఫీ సెమీఫైనల్లోకి సౌరాష్ట్ర జట్టు ప్రవేశించింది. క్వార్టర్‌ఫైనల్లో సౌరాష్ట్ర జట్టు 71పరుగుల తేడాతో పంజాబ్‌పై గెలిచింది. అరంగేట్రం బౌలర్ పార్థ్ భట్(5/89) బౌలింగ్‌లో మెరిసాడు. సౌరాష్ట్ర బౌలర్లు చెలరేగడంతో 252పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో పంజాబ్ జట్టు 180పరుగులకే కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్‌లో సౌరాష్ట్ర జట్టు 303 పరుగులు చేస్తే.. పంజాబ్ 431 పరుగులు చేసింది. అనంతరం సౌరాష్ట్ర రెండో ఇన్నింగ్స్‌లో 379పరుగులు చేసింది.

8న జరిగే సెమీస్‌ఫైనల్స్
మధ్యప్రదేశ్ × బెంగాల్
సౌరాష్ట్ర × కర్ణాటక

బిగ్‌బాష్ లీగ్ విజేత పెర్త్ స్కార్చర్స్

ఫైనల్లో బ్రిస్బేన్ హీట్‌పై ఐదు వికెట్ల తేడాతో గెలుపు

సిడ్నీ: ఆస్ట్రేలియాలో జరిగే బిగ్‌బాష్ లీగ్(బిబిఎల్) టైటిల్‌ను పెర్త్ స్కార్చర్స్ చేజిక్కించుకుంది. శనివారం జరిగిన ఫైనల్లో బ్రిస్బేన్ హీట్‌పై ఐదు వికెట్ల తేడాతో గెలుపొందింది. దాంతో, ఐదోసారి బిగ్‌బాష్ లీగ్ ట్రోఫీ నెగ్గిన పెర్త్ స్కార్చర్స్ రికార్డు నెలకొల్పింది. జిమ్మీ పియెర్సన్ సారథ్యంలోని బ్రిస్బేన్ హీట్ ఫైనల్లో తొలుత బ్యాటింగ్‌కు దిగిన 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. నాథన్ మెక్‌స్వీన్ (41) టాప్ స్కోరర్. ఛేధనలో పెర్త్ స్కార్చర్స్ ఆటగాడు ఆష్టన్ టర్నర్(51)తో రాణించాడు. చివర్లో కూపర్ 11 బంతుల్లో 25 పరుగులుచేయడంతో ఆ జట్టు 19.2 ఓవర్‌లోనే లక్ష్యాన్ని ఛేధించింది. గతంలో పెర్త్ స్కార్చర్స్ జట్టు 2014, 2015, 2017, 2022లో విజేతగా నిలిచింది.

300 వికెట్ల క్లబ్‌లో ఆండ్రూ టై

ఈ మ్యాచ్‌లో పెర్త్ స్కార్చర్స్ బౌలర్ ఆండ్రూ టై ప్రపంచ రికార్డు బద్దలు కొట్టాడు. ఈ ఫార్మాట్‌లో వేగంగా 300 వికెట్లు తీసిన బౌలర్‌గా నయా చరిత్ర నెలకొల్పాడు. జేమ్స్ బజిలేను ఔట్ చేసి ఈ ఫార్మాట్‌లో 300 వికెట్ సాధించాడు. ఈ ఆస్ట్రేలియా పేసర్ 211మ్యాచుల్లోనే 300 వికెట్లు తీసాడు. ఈ క్రమంలో రషీద్ ఖాన్ రికార్డు 213మ్యాచుల్లో 300 వికెట్లు బ్రేక్ చేశాడు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68